
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
శ్రీ పొట్టి శ్రీరాములు
నెల్లూరు
శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16



జగన్ వ్యాఖ్యలపై

టీడీపీ నిరసన

వేషధారిపై టమోటాలతో దాడి

ఆయన్ను ఎన్నికల నుంచి బహిష్కరించాలని డిమాండ్

8వ పేజీలో

'బెల్టు' తీయిస్తున్నారు!

- మద్యం గొలుసు దుకాణాలపై దాడులు
- నెలలో 200కు పైగా కేసులు
- 80కి పైగా మద్యం షాపులపైనే..
- తగ్గిన బెల్టు షాపులు
- తగ్గని ఆబ్కారీ ఆదాయం

8వ పేజీలో



మరింత బిగుతుగా ఉచ్చు

- నేడు పోలీస్ కస్టడీకి ఆ 9 మంది బుకీలు
- కోర్టులో మొదలైన వాదనలు.. నేడు నిర్ణయం
- విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి..
- వైసీపీ ఎమ్మెల్యేలే లక్ష్యమా!?
- ఎస్పీ వద్ద మామూళ్ల చిట్టా
- శ్రీకాంత్ రెడ్డి నుంచి నగదు, బంగారం స్వాధీనం
- పరారీలో ఉన్న వారి కోసమూ ఆరా

7లో..

జిల్లాలోని జాతీయ క్రికెట్ బుకీలు తొమ్మిది మందిని పోలీసు కస్టడీకి తీసుకునేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 3న అరెస్టయిన వీరు ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. వీరిని అదుపులోకి తీసుకుని మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడంతో గురువారం వాదనలు జరిగాయి. శుక్రవారం కోర్టు పోలీసు కస్టడీకి వారిని అప్పగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. క్రికెట్ బుకీలు, బెట్టింగ్ వ్యవహారాల్లో వైసీపీ ఎమ్మెల్యేల అనుచరులే కీలకంగా వ్యవహరిస్తుండటం, ఆ దిశగా ఆ ఎమ్మెల్యేలను కూడా లక్ష్యంగా చేసుకుని విచారించాలన్న ఆలోచనలో పోలీసు వర్గాలు నడుస్తున్నాయి. రెండు రోజుల క్రితం అరెస్టు చేసిన బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి నుంచి రూ.2 లక్షలు, 8 సవర్ల బంగారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇచ్చిన సమాచారంపై కూడా పోలీసులు ఆరా తీస్తుండటంతో మరి కొందరి పేర్లు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసులు, రాజకీయ నాయకులకు ఎవరెవరికి నెల మామూళ్లు అందించిన చిట్టా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ వద్ద ఉన్నట్లు సమాచారం. నెల రోజుల నుంచి ఈ వ్యవహారం ఎన్నో మలుపులు తిరుగుతూ రోజుకొక కొత్త కోణం వెలుగులోకి వస్తోంది.

చుక్కల భూమి

ఇక పక్కాగా..



- 3.7 లక్షల ఎకరాలు గుర్తింపు
- 12 ఏళ్లు స్వాధీనంలో ఉన్న లబ్ధిదారు క్రమబద్ధీకరణ
- మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి
- కమిటీ సారథ్యంలో దరఖాస్తుల పరిశీలన
- ఈ ఏడాదిలోగా భూ రికార్డుల ప్యూరిఫికేషన్
- 'పసుపు' వ్యవహారంలో చర్యలు తప్పవు
- కలెక్టర్ రేవు ముత్యాలరాజు వెల్లడి

14

- కేంద్రం ఏర్పాటుకు స్థల సమస్య
- 2007లోనే పునాది
- రూ.4.80 కోట్లు విడుదల
- దీవిసత్రంలో స్థలమున్నా చొరవ చూపని ప్రభుత్వం
- రోడ్డు ప్రమాదాలలో ఎందరో మృత్యువాత.. మరెందరో క్షతగాత్రులు
- అత్యవసర వైద్యం కోసం నగరాలకు పరుగు
- జిల్లా మంత్రులైనా స్పందించాలి

9

దీవిసత్రంలో హైవే పక్కనే ఆసుపత్రి కోసం కేటాయించిన స్థలం



ట్రామాకేర్.. తీసుకోరా!?

ఫలిస్తున్న పోలీసు, రవాణా శాఖల వ్యూహం

40 శాతం తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- వివరాలు 6లో

ఆన్‌లైన్ బ్యాంకింగా

జాగ్రత్త సుమా!



- జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలు
- ఖాతాల్లో మాయమవుతున్న నగదు
- సంబంధం లేదంటున్న బ్యాంకు అధికారులు
- పట్టించుకోని సివిల్ పోలీసులు

6



ఫైనల్స్‌కు

ఆంధ్రా జట్లు

సాఫ్ట్‌బాల్ పోటీల ముగింపు నేడు

- వివరాలు 16లో



మెడల్ అందుకున్న సందర్భంగా స్నేహలతా రెడ్డి

బాల్యం నుంచి పేదలకు సేవ చేయాలనే తలంపు ఉండేది. ఇందుకు తన తండ్రి దాతృత్వమే ప్రధాన కారణం. పాఠశాల స్థాయి నుంచే నలుగుర్ని ఆదుకోవాలన్న సదుద్దేశం మొదలయింది. ఈ క్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్‌లో సభ్యురాలిగా చేరిన ఆమె అంచెలంచెలుగా ఎదిగి, క్లబ్ కార్యదర్శిగా రెండుసార్లు, అధ్యక్షురాలిగా మూడు పర్యాయాలు పదవులను అధిరోహించారు. దీంతో అవిరామంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.. ఏడెం స్నేహలతారెడ్డి. - గూడూరు

పేదలకు స్నేహ హస్తం

- తండ్రి నుంచి సేవా స్ఫూర్తి
- విద్య ద్వారానే ఉన్నతస్థాయి
- 3సార్లు ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలిగా స్నేహలతారెడ్డి



బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తూ..

గూడూరు సొసైటీ కాలనీకి చెందిన అల్లూరు శ్రీనివాసులురెడ్డి (రైతుడిపో), లీలావతమ్మల కుమార్తె స్నేహలతా రెడ్డి. బీఎస్సీ వరకు చదివిన ఈమెకు సివిల్ ఇంజనీర్ హరికృష్ణారెడ్డితో వివాహం జరిగింది. వీరికి ఓ కుమారుడు (ఆశీష్‌రెడ్డి) ఉన్నారు. తన తండ్రి అల్లూరు శ్రీనివాసులురెడ్డి పిడూరు, నాయుడుపేట దగ్గరల్లోని రాజుపాళెం, గూడూరు ప్రాంతాల్లో పేదలకు తన వంతు సేవగా ఆర్థిక తోడ్పాటును అందించేవారు. మనసులోని భావాలకు అనుగుణంగా తోచిన సాయం చేస్తే మంచిదని అప్పుడప్పుడు చెబుతుండేవారు. ఆ మాటలు నాపై బలమైన ముద్ర వేశాయి. దీంతో ప్రజలకు సేవ చేయాలన్న తలంపు కోసం వేదిక కావాలని నిర్ణయించుకుని ఇన్నర్‌వీల్ క్లబ్, ఆంధ్రమహిళా మండలిలో సభ్యురాలిగా 2001లో చేరాను. అక్కడ నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆలవాటుగా చేసుకున్నాను. ఆ క్లబ్‌లో పనిచేయడం ద్వారా డాక్టర్ రోహిణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవసేనలతోపాటు పలువురు సీనియర్ సభ్యుల సహాయ˘సహకారాలు మరవలేనివిగా వెల్లడించారు.

సాధించిన అవార్డులు

హ్యాపీ స్కూల్స్ ప్రాజెక్టు, రోటరీ ఆధ్వర్యంలో డివిజన్‌లోని 200 మంది ఉపాధ్యాయులకు కెమిస్ట్రీ టీచర్స్ శిక్షణ తరగతులు వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు విజయవంతంగా పూర్తి చేశాం. దీంతో గతేడాది తాను ఇన్నర్‌వీల్ అధ్యక్షురాలిగా ఉన్న సమయంలో గోల్డ్‌స్టార్ అవార్డు, సుప్రీం సూపర్‌స్టార్ అవార్డు, ఎక్స్‌ప్షనల్ అవార్డు, స్టార్ ప్రెసిడెంట్ అవార్డు అందుకోవడం మరచిపోలేని అనుభూతినిచ్చిందన్నారు.

● క్లబ్ ద్వారానే సేవలు....

ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలిగా మూడు పర్యాయాలు, కార్యదర్శిగా రెండుసార్లు కొనసాగాను. అందుకు సభ్యులు ఇచ్చిన స్ఫూర్తిని మరవలేను. క్లబ్ ద్వారా రూ.90 వేలతో పలు ప్రభుత్వ పాఠశాలలకు బెంచీలు వితరణగా అందజేశాం. అలాగే మహిళలకు కుట్టుమిషన్లు, సైకిళ్ల పంపిణీ చేశాం. రెడ్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి రూ.1.50 లక్షలు ఆర్థిక సాయం



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తూ..



వృద్ధులకు దుప్పట్లు ఇస్తున్న స్నేహలతా రెడ్డి

అందజేశామన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం కుట్టుశిక్షణ తరగతులు, బుట్టల అల్లికలు, డ్రస్ డిజైన్లు, తదితర కోర్సుల్లో మూడు నెలల శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. ప్రధానంగా రూ.2.50 లక్షలు వెచ్చించి మొక్కల పెంపకం చేపట్టామన్నారు. ఒక నాణ్యమైన మొక్కకు రూ.550లు వెచ్చించి, వాటికి ట్రీగార్డు ఏర్పాటు చేసి, నాటడం జరిగిందన్నారు అలాగే ప్రభుత్వ పాఠశాలలో చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాం.



వైద్యశిబిరాల ఏర్పాటు

ప్రధానంగా గూడూరు పట్టణంలోనే కాకుండా మేగనూరు, ఓజిలి, సాయిబాబా మందిరం, చిల్లకూరు డేనియల్ చిల్డ్రన్స్ హోంలో ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించడం జరిగింది. పలు సందర్భాలలో దుస్తులు కూడా పంపిణీ చేశామన్నారు. అంతేకాకుండా ప్రధాన మంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో తమ వంతుగా గర్భిణీలు, బాలింతలకు 500 మందికి పౌష్టికాహారం అందించాం. సరస్వతి శిశు మందిరంలో పౌష్టికాహారం పంపిణీ చేశామన్నారు. పల్స్ పోలియో వంటి సామాజిక సేవ కార్యక్రమాలలో సేవాభావంతో ముందడుగు వేస్తున్నామన్నారు.

సొంత నిధులతో..

పేద మహిళలను ఆదుకోవాలనే ఆలోచనతో సొంత నిధులు వెచ్చించి నాలుగు కుట్టుమిషన్లు అందజేశానన్నారు. గిరిజన బాలలు పాఠశాలలకు వెళ్లేందుకు సైకిళ్ల పంపిణీ చేశానన్నారు. జీఎస్ఆర్ మున్సిపల్ పాఠశాల నేమ్ బోర్డు దుస్థితిలో ఉంటే రూ.15 వేలు వెచ్చించి కొత్తబోర్డును తయారు చేయించానన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ప్రతిభ కనపరిచిన వారికి తన వంతుగా రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించి ప్రోత్సాహించాను.

విద్య ద్వారానే లక్ష్యాలకు చేరువ

విద్య ద్వారానే లక్ష్యాలకు చేరువవుతారని విశ్వసిస్తూ ఆ రంగంలో నా వంతు సేవ చేస్తున్నా. పాఠశాలల్లో వసతులు, విద్యాసామగ్రి అందివ్వడం ద్వారా సత్ఫలితాలను రాబట్టవచ్చు. భవిష్యత్తులో విద్యాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు నా వంతు సహాయసహకారాలు అందజేస్తా. **- స్నేహలతారెడ్డి**



మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనకా దేవ సేన నుంచి సన్మానం అందుకుంటూ..

17న ఉద్యోగుల గ్రీవెన్స్
నేడు చెన్నైకి కలెక్టర్

నెల్లూరు(కల్టెరేట్): ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం ఈనెల 17వ తేదీ సాయంత్రం 5 గంటలకు కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందని డీఆర్వో వెంకటసుబ్బయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వాస్తవానికి ఈ గ్రీవెన్స్ శుక్రవారం జరగాల్సి ఉందని, కలెక్టర్ ముత్యాలరాజు ఎన్నికలకు సంబంధించిన కార్యక్రమలో పాల్గొనడానికి చెన్నైకి వెళుతున్నందున గ్రీవెన్స్ 17వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్యూరిఫికేషన్‌కు ప్రశంసలు

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లా యంత్రాంగం రెవెన్యూ రికార్డులలో ఉన్న తప్పులను స్వచ్ఛందంగా శుభ్ర పరచడానికి అమలు చేస్తున్న ప్యూరిఫికేషన్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రశంసలు అందాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతటా అమలు చేయాలని సర్కారు నిర్ణయించింది.



'శతవర్ష' డిపాజిట్లు ఆరు కోట్లు

● జిల్లా సహకార బ్యాంకు సీఈవో సరిత

? : శతవర్ష డిపాజిట్లకు స్పందన ఎలా ఉంది.

! : జిల్లా కేంద్ర సహకార బ్యాంకు శతాబ్ది ఉత్సవాల సందర్భంగా శతవర్ష డిపాజిట్ పథకం ప్రారంభించాం. ఇందులో డిపాజిట్ చేసిన వారికి 8 శాతం, వృద్ధులకు 8.50శాతం వడ్డీ ఇస్తున్నాం. ఈ పథకం ప్రారంభించిన తర్వాత అనూహ్య స్పందన లభించింది. ఇప్పటికే రూ.6 కోట్లు డిపాజిట్లుగా వచ్చాయి. ఈ పథకాన్ని సెప్టెంబర్ వరకు పొడిగించాం. ప్రజలు, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

? : బ్యాంకుకు ఏటీఎంలు ఉన్నాయా, ఉంటే ఎక్కడెక్కడ.....

! : డీసీసీబీ ఆధ్వర్యంలో ఐదు ఏటీఎంలు ఉన్నాయి. నెల్లూరు ప్రధాన కార్యాలయం ముందు, సూళ్లూరుపేట, నాయుడుపేట, కావలి, పొదలకూరులో అవి ఉన్నాయి. రైతులందరికీ కేవలం రూ.28 + సర్వీసు చార్జీకే కిసాన్ క్రెడిట్ కార్డులు (ఏటీఎం) ఇస్తున్నాం. రైతులు ఈ కార్డుల ద్వారా నగదు రహితంగా విత్తనాలు, పురుగు మందులు, షాపింగ్, వంటివి చేసుకోవచ్చు.

ఇంటర్వ్యూ...

? : కొత్త పథకాలు ప్రారంభిస్తున్నారా..

! : అవును. ఇంతవరకు రైతులకు దీర్ఘకాలిక పంట రుణాలు ఇస్తున్నాం. వాణిజ్య బ్యాంకుల వలే రైతులకు, ప్రజలకు వ్యవసాయేతర రుణాలు ఇవ్వాలని పథకాలు రూపొందించాం. హౌసింగ్, కార్లు, స్కూటర్లు, ట్రాక్టర్లు తదితర అన్ని రకాల రుణాలు ఇవ్వనున్నాం. బోర్డు సమావేశంలో పథకాలు ప్రవేశ పెడుతున్నాము.

? : శతాబ్ది వేడుకల ఏర్పాట్లు ఎలా ఉన్నాయి.

? : శతాబ్ది వేడుకలు జిల్లా సహకార చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. ఇందుకోసం ఇద్దరు డైరెక్టర్లు చొప్పున కమిటీలను ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని సహకార బ్యాంకుల ఛైర్మన్‌లతోపాటు సహకార సొసైటీల ఛైర్మన్‌లు, సీఈవోలను ఆహ్వానిస్తున్నాం. అలాగే మంత్రులు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నాం.

- నెల్లూరు (సాంస్కృతికం)

మహిమాన్వితుడు మల్లాం సుబ్రహ్మణ్యేశ్వరుడు
ప్రధాన అర్చకుడు మూలంరాజు భానుప్రకాష్‌శర్మ



మల్లాం దేవుడు స్వయంభు సుబ్రహ్మణ్యేశ్వరుడు మహిమాన్వితుడు. ఈ ఆలయానికి 600 ఏళ్ల చరిత్ర వుంది. కుళోత్తుంగ చోళులు ఈ ఆలయ అభివృద్ధికి పాటుపడ్డారు. దర్శనమాత్రాన సకల పాపాలు తొలగించి, సంతానప్రాప్తి, అష్టైశ్వార్యాలు ఇచ్చే దేవుడుగా ప్రసిద్ధి చెందాడు. ప్రతి ఏడాది భాద్రపదమాసంలో 11 రోజులపాటు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. కుజదోష నివారణ, సంతానప్రాప్తికి బ్రహ్మోత్సవంలో ధ్వజారోహణనాడు కోడిముద్దలు స్వీకరించడం, మంగళ, శుక్రవారాలలో క్షీరాభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తాం.

- చిట్టమూరు



విద్యా సంస్థల బంద్ ఉద్రిక్తం

- విద్యార్థి నాయకుల అరెస్టు
- ముందే సెలవు ప్రకటించిన ప్రైవేటు సంస్థలు


విద్యార్థులను అరెస్టు చేస్తున్న పోలీసులు

నెల్లూరు (క్యాంపస్) : ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో ఆధ్వర్యంలో గురువారం జిల్లాలో జరిగిన విద్యా సంస్థల బంద్ ఉద్రిక్త వాతావరణంలో సాగింది. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బంద్ నిర్వహిస్తున్నామని ముందుగానే విద్యార్థి సంఘాలు ప్రకటించడంతో ప్రైవేటు విద్యా సంస్థలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించాయి. విద్యార్థి సంఘాల నాయకులు ఉదయం నెల్లూరులోని వీఆర్సీ మైదానం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. మార్గ మధ్యలో తెరచి ఉన్న విద్యా సంస్థలను మూయిస్తూ ఆత్మకూరు బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. అక్కడ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో తరగతులు నిర్వహించడాన్ని నిరసించారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు, రెండవ నగర పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన విరమించాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులు, విద్యార్థి నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. చివరకు విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకుడు మధు మాట్లాడుతూ విద్యార్థుల వ్యతిరేక ప్రభుత్వమని ఆరోపించారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యా సంస్థలకు ఉపయోగపడేలా ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను మూసివేస్తున్నారని విమర్శించారు. వెంటనే ఈ విధానాలను విడనాడి, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందా కిరణ్, రమణ, పీడీఎస్‌యూ నాయకుడు సునీల్, పీడీఎస్‌వో నాయకుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిరాధార ఆరోపణలు చేయొద్దు



విలేఖర్లతో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

నెల్లూరు (సాంస్కృతికం) : జిల్లాలో పనిచేస్తున్న ఎక్సైజ్ అధికారులు, సిబ్బందిపై నిరాధార ఆరోపణలు చేయవద్దని జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్స్ అండ్ కానిస్టేబుల్స్, మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ల జాయింట్ యాక్షన్ కమిటీ కోరింది. ఆ కమిటీ అధ్యక్షుడు ఎస్కే అహ్మద్ బాషా గురువారం ప్రెస్‌క్లబ్‌లో విలేఖర్లతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు, ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాలమేరకు జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనిచేస్తోందని, మద్యం బెల్టుషాపులు మూసి వేయడం, మద్యం అక్రమ వ్యాపారాన్ని నిరోధించడం, సారా అమ్మకాలు జరగకుండా చూడడం వంటి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. తాము విధి నిర్వహణలో కఠినంగా వ్యవహరించడంతో కొంతమంది మద్యం వ్యాపారుల అక్రమ సంపాదనకు గండిపడుతోందన్నారు. అలాంటి వారు తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలాంటివి మానుకోకుంటే తమ చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్ నళినీమోహన్, ఏ శీనయ్య, ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెయింటర్స్‌కి వృత్తి నైపుణ్య శిక్షణ

నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరు నాక్ కేంద్రంలో జిల్లాలోని పెయింటర్స్‌కి 15రోజులు వృత్తి నైపుణ్య శిక్షణ ఇస్తామని నాక్ సహాయ డైరెక్టర్ ఎస్ ప్రశాంతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తులు పంపాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9177327797, 9866267196 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

అమెరికా గురజాడ ఫౌండేషన్
అధ్యక్షుడిగా రాపూరు వాసి


ప్రసాద్, తెలుగుపండిట్

రాపూరు: అమెరికా గురజాడ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల తెలుగుపండిట్ ఎం ప్రసాద్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని గురజాడ వారసులు రవీంద్రుడు గురజాడ, అరుణ గురుజాడలు గురువారం ప్రకటించారు. మహాకవి గురజాడ అప్పారావు ఆశయాలను, సాహిత్యాన్ని నేటి తరానికి అర్థమయ్యేలా స్ఫూర్తిదాయకంగా ముందుకు తీసుకెళ్లడంలో తనవంతు కృషి చేస్తానని రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రసాద్ తెలిపారు. ఈ పదవికి తనను ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. తెలుగుపండిట్‌గా విధులు నిర్వహిస్తూ 2016లో జాతీయ పురస్కారాన్ని అందుకున్న ఏడాదికే మహాకవి గురజాడ అప్పారావు సాహిత్యాన్ని తెలుగువారికి తెలియజేసే అరుదైన గౌరవం దక్కడం తన అదృష్టమన్నారు. ఈ సందర్భంగా ప్రసాద్‌ను ఉపాధ్యాయులు, మండల ప్రజలు అభినందించారు.

రేపటి నుంచి నవ్యాంధ్ర నాటకోత్సవాలు

కావలి: కావలి రైల్వేరోడ్డులోని కారోనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో ఈ నెల 12, 13 తేదీలో నవ్యాంధ్ర నాటకోత్సవాలు ప్రదర్శిస్తున్నారని బామా వ్యవస్థాపక కార్యదర్శి లేబాకుల సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బామా ఆధ్వర్యంలో ఏటా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఏటా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న నంది నాటకోత్సవాల్లో బహుమతులు అందుకున్న నాటకాలను అన్ని జిల్లాలో ప్రదర్శించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. ఈ ప్రదర్శనను సింహపురి సీమలో పేరొందిన రంగస్థల నటుడు పొన్నాల రామచంద్రారెడ్డి, సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు ప్రారంభిస్తారన్నారు.

● ఇంటర్వ్యూ



అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

ఎస్ఐ గాజుల పుల్లారావు

? : గ్రామాల్లో బెల్టు దుకాణాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు

! : ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నాం. ప్రజల్లో బెల్టు దుకాణాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నాం.

? : రోడ్డు ప్రమాదాలను ఎలా అరికడుతున్నారు.

! : ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతలో భాగంగా వాహనాల తనిఖీ చేపడుతున్నాం. లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి శిక్ష, లేదా అపరాదం పడేలా చేస్తున్నాం.

? : జూదాలను ఎలా నియంత్రిస్తున్నారు.

! : గ్రామాల్లో పేకాట, కోడిపందేల నియంత్రణపై స్థానికుల నుంచి సమాచారాన్ని సేకరించి దాడులు నిర్వహిస్తున్నాం.

? : జాతీయ రహదారి పక్కన, హోటళ్లవద్ద వాహనాలు నిలపకుండా చూస్తున్నారా.

! : హోటళ్ళ యజమానులకు నోటీసులు ఇచ్చి, పార్కింగ్‌లో ఉంచేలా అవగాహన కల్పిస్తున్నాం. హైవేపై రోడ్డు సేఫ్టీ వాహనాలను ఏర్పాటుచేసి రాంగ్ పార్కింగ్‌లో వాహనాలు ఉంచితే కేసు నమోదు చేస్తున్నాం

? : గ్రామాల్లో రాత్రి గస్తీ నిర్వహిస్తున్నారా.

! : గ్రామాల్లో గస్తీ నిర్వహిస్తున్నాం. అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నా, అసాంఘిక కార్యక్రమాలపై పోలీసు 100, సెల్ 9440796337 నెంబర్ల సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పిస్తున్నాం.

- కావలిరూరల్

సినిమాగైడ్

కావలి

మానస :	నక్షత్రం
లత ఏ/సీ :	వార్‌ఫర్‌ది ప్లానెట్ ఆఫ్‌ది ఏప్స్
స్రవంతి:	దర్శకుడు
ఎస్పీ వెంకటేశ్వర	ఫిదా

అనుమతి పత్రాలులేని ట్రాక్టర్ స్వాధీనం

కొండాపురం: ఎటువంటి పత్రాలులేకుండా రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టరును గురువారం కొండాపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుడవళ్లూరులో ఎస్ఐ రమేష్‌బాబు సిబ్బందితో తనిఖీచేస్తున్న సమయంలో చిమ్మిలి మహేష్ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, నిర్లక్ష్యంగా రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టరును స్వాధీనం చేసుకున్నామని, డ్రైవర్‌పై కేసు నమోదుచేసి కోర్టుకు హాజరుపరుస్తామని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

డీఆర్ఎం దృష్టికి రైల్వే స్టేషన్ సమస్యలు

కొత్త ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ఆమోదం

కావలి: కావలి రైల్వే పరమైన సమస్యలను డీఆర్‌యూసీసీ సభ్యులు కందుర్తి కామయ్య విజయవాడ రైల్వే డివిజినల్ మేనేజర్ ఆర్ ధనుంజయ దృష్టికి తీసుకెళ్లారు. విజయవాడలోని రైల్వే డీఆర్ఎం సమావేశ మందిరంలో గురువారం 124వ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశమైంది. డీఆర్‌యూసీసీ సభ్యుడు కామయ్య కావలి రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు ఇబ్బందిగా ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జిని పూర్తిగా తొలగించి జనతాపేట వైపు వరకు వెడల్పుగా ఉండే కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు. స్పందించిన డీఆర్ఎం బ్రిడ్జి నిర్మాణానికి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అంచనాలు తయారుచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జనతాపేట వైపు రెండో బుకింగ్ కౌంటర్ ఆవశ్యకత ఉందని, నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి తన నిధులనుంచి రూ.20లక్షలు మంజూరుకు సుముఖంగా ఉన్న విషయాన్ని కామయ్య అధికారుల దృష్టికి తెచ్చారు. స్పందించిన డీఆర్ఎం తానుఎంపీ మేకపాటితో చర్చించి బుకింగ్ కౌంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. కావలిలో శబరి, యశ్వంతపూర్ రైళ్లను నిలిపే విషయంపై ఎంపీ రాజమోహన్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పలు పర్యాయాలు రైల్వే అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారని గుర్తు చేశారు. స్పందించిన డీఆర్ఎం ఒక్క శబరి ఎక్స్‌ప్రెస్ రైలు స్టాపింగ్ విషయమై చర్యలు తీసుకుంటున్నామన్నారు. కావలి రైల్వేస్టేషన్ ముందుభాగంలో ప్రీమియం పార్కింగ్ స్టాండ్ పేరుతో షెడ్డువేసి ద్విచక్ర వాహనదారుల నుంచ్ది అధిక రుసుము వసూలు చేయడంపై స్టేషన్‌కు చిన్న, చిన్న పనులకొరకు వచ్చేవారిలో అసంతృప్తి నెలకుంటోందని, దానిని అక్కడ నుంచి తొలగించాలని కోరామని కామయ్య తెలిపారు. దీనికి డీఆర్ఎం షెడ్‌ను అక్కడ నుంచి తొలగించి వేరొకచోట ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైల్వే స్టేషన్ బుకింగ్ కౌంటర్ వద్దనున్న పాత ఎంక్వైరీ గదికి మార్పులు చేపట్టి దానిని ప్రయాణికుల నిరీక్షణ భవనంగా మార్చాలని కోరామని కామయ్య తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌యూసీసీ సభ్యుడు కామయ్య

టీడీపీ శిక్షణ శిబిరానికి మండల నేతలు

కావలిరూరల్: ప్రకాశం జిల్లా కందుకూరులో జరుగుతున్న టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరానికి గురువారం మండలంలోని చెన్నాయపాలెం, పెదపట్టపుపాలెం, తుమ్మలపెంట, అన్నగారిపాలెం, మన్నంగిదిన్నె పంచాయతీ నాయకులు తరలివెళ్లారు. ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న శిబిరంలో ఎన్టీఆర్ జీవితచరిత్ర, సీఎం ప్రవేశపెట్టిన అభివృద్ధి పనులను దాసరి రాజ మాస్టర్ వివరించారని తెలిసింది. ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా తీశారని, ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సూచించారని నేతలు తెలిపారు. కావలి మండల ప్రధాన కార్యదర్శి ప్రళయకావేరి భాస్కర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బాటలోనే చంద్రబాబు నడుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎల్లంగారి పార్వతయ్య, అన్నగారిపాలెం కమిటీ అధ్యక్షుడు చెంచంగారి శ్రీను, మన్నంగిదిన్నె కమిటీ అధ్యక్షుడు మాచేపల్లి వెంకటరావు, చెన్నాయపాలెం, తుమ్మలపెంట జనరల్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

కావలిటౌన్: విద్యాసంస్థల బంద్ గురువారం పట్టణంలో ప్రశాంతంగా జరిగింది. పీడీఎస్‌వో ఆధ్వర్యంలో పట్టణంలోని పలు విద్యాసంస్థలను స్వచ్ఛందంగా మూసివేయగా కొన్ని విద్యాసంస్థలను పీడీఎస్‌వో నాయకులు మూసివేయించారు. అనంతరం తహసీల్దార్ కృష్ణారావుకు వినతిపత్రం ఇచ్చారు. పీడీఎస్‌వో పట్టణ కన్వీనర్ భానుశ్రీ మాట్లాడుతూ పాఠశాలల హేతుబద్ధీకరణ పేరుతో ప్రభుత్వం 2015లో 2,825, ఈ విద్యా సంవత్సరంలో 3,376 పాఠశాలలను మూసివేసిందన్నారు. సంక్షేమ హస్టళ్ల పరిస్థితి దారుణంగా ఉందని పిల్లలు లేరనే కారణంతో గురుకుల పాఠశాలలుగా మారుస్తున్నారన్నారు. కనీస వసతులు కల్పించకుండా ఉన్నందుకే హస్టళ్ళల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిందన్నారు. జడ్పీ, మున్సిపల్, గురుకుల పాఠశాలలో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలని తెలుగు మాధ్యమంలోనే బోధించాలని డిమాండ్ చేశారు. ప్రతి పాఠశాలలో బోధనేతర సిబ్బందిని నియమించాలని తగినన్ని తరగతి గదులు నిర్మించాలని కోరారు. సూక్ష్మ ప్రణాళిక పేరుతో నిర్వహిస్తున్న వారాంతపు పరీక్షలను ప్రభుత్వ సిలబస్‌కు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నేతలు పాల్గొన్నారు.



తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న పీడీఎస్‌వో నాయకులు

బాబుతోనే దళితుల అభ్యున్నతి : లిడ్‌క్యాప్ చైర్మన్

కావలిటౌన్: దళితుల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర లిడ్‌క్యాప్ చైర్మన్ ఎరిక్‌సన్ బాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరి అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దళిత సామాజిక వర్గాల వారికి అత్యున్నత పదవులిచ్చి గౌరవించే సంస్కృతి టీడీపీకే ఉందన్నారు. తాను సాధారణ కార్యకర్తగా క్రమశిక్షణతో పార్టీ లో వివిధ పదవులు అలంకరించానని సీఎం తన సేవలు గుర్తించి రాష్ట్ర లిడ్‌క్యాప్ చైర్మన్ పదవి అందించారన్నారు. మాదిగ వర్గాలకు చెందిన అనేక మంది కులవృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలని సీఎం స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా కృషి చేస్తున్నారన్నారు. లిడ్‌క్యాప్‌కు పూర్వ వైభవం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు ఆధ్వర్యంలో ఎరిక్‌సన్ బాబును శాలువాలు, పూలమాలలతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. సత్కరించిన వారిలో చైర్‌పర్సన్ పి. అలేఖ్య, వేగూరి చంద్రశేఖర్, దావులూరి దేవకుమార్, కిరణ్, మొగలి కల్లయ్య, సూరి, బొమ్మా శీను తదితరులు పాల్గొన్నారు.



ఎరిక్‌సన్‌ను సత్కరిస్తున్న టీడీపీ నేతలు

మాటల్లోనే దోమలపై దండయాత్ర : ఎమ్మెల్యే

కావలిరూరల్: రా ష్ట ప్రభుత్వం ప్రవేశపెట్టిన దోమలపై దండయాత్ర కార్యక్రమం ఆచరణకునోచక కేవలం మాటలకే పరిమితమైందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ మోర్లవారిపాలెంను గురువారం ఆయన సందర్శించి జ్వరపీడితుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో జ్వరాలు ప్రబలి ఇబ్బందులు పడుతున్నా వైద్యాధికారులు స్పందించడం లేదని మండిపడ్డారు. గ్రామాల్లో పారిశుధ్యం, వ్యాధులపై వైద్యశాఖ అధికారుల అవగాహన కల్పించక పోవడంతోనే జ్వరపీడితులు పెరిగిపోతున్నారున్నారు. బాధితులు తనకు సమాచారం ఇవ్వడంతో గ్రామాన్ని సందర్శించానన్నారు. గ్రామంలోని 200 కుటుంబాలలో సుమారు 100 పడకేశాయని జిల్లా వైద్యాధికారి వరసుందరానికి చరవాణి ద్వారా ఆయన తెలిపారు. స్పందించిన డీఎంహెచ్‌వో వైద్యశిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి మాతయ్య, పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకుమార్, స్థానిక నాయకులు మోర్ల నాగేశ్వరరావు, జంపాని ప్రసాద్ పాలడుగు వెంకటేశ్వర్లు, చినుకుల వెంకటేశ్వర్లు, చిలకా శ్రీనివాసులు తదితరులుపాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు గుండెమడుగుల దేవదానం

మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు

కావలిటౌన్: గుండెమడుగుల దేవదానం ఆదర్శప్రాయుడని మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ప్రభాకర్‌నాయుడు పేర్కొన్నారు. గురువారం దేవదానం వర్ధంతి సందర్భంగా దేవదానం మెమోరియల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ దేవదానం పేదలకు అందించిన విద్య, వైద్య సేవలుమరువలేమన్నారు. ఆయన తనయుడు జీడీడీ దివాకర్ తండ్రి ఆశయసాధన కోసం శ్రమించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ డేవిడ్‌సన్, హేబేలు, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ప్రభాకర్‌నాయుడు

సొంత నిధులతో చంద్రన్న బీమా

దగదర్తి: మండలంలో ఉలవపాళ్ల గ్రామంలో నిరుపేదలయిన 350 మంది గ్రామస్థులకు చంద్రన్న భీమాను స్థానిక టీడీపీ నాయకులు పోలిశెట్టి శ్రీనివాసులు చేయించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఒక్కోక్క వ్యక్తికి రూ.15లు ప్రిమియంతో చంద్రన్న బీమా రాష్ట్ర ప్రభుత్వం వర్తింపజేస్తోందని ఈ రూ. 15లు చెల్లించుకోలేని 350 మంది పేద గ్రామస్థులకు ఈ చంద్రన్న బీమాను చేయించినట్లు ఆయన తెలిపారు. పేదల కోసం సీఎం చంద్రబాబు ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెడుతోందని, వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకున్న పుడే ప్రభుత్వ ఆశయం సిద్ధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ, మంజుల, ప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతాప్రమాణాలతోనే నిర్మాణ పనులు

బిట్రగుంట: నాణ్యతాప్రమాణాలు పాటించేలా నిర్మాణ పనులు చేపడుతామని ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్లు అన్నారు. బోగోలు చెరువు తూము బెడ్ కొలతల్లో నాణ్యత లోపించిదన్న విషయంపై గురువారం ఆయన పరిశీలించారు. నిర్మాణ పనులలో ఎటువంటి లోపం లేదని అంచనాలకు తగట్టు ఉన్నాయన్నారు. వాటిలో ఏబీ కండ్రికలో రూ. 7.5 లక్షలతో ఎర్రచెరువు అలుగు పనులు ఆయన పరిశీలించారు. జేఈ హరికృష్ణ, ఏఈ చంద్రమౌళి, బోగోలు చెరువు చెరువు నీటి సంఘ అధ్యక్షుడు తొండపు రవీంద్రబాబు, మదన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామ సభలు

కొండాపురం: పక్కా ఇళ్ళ మంజూరుకై మండలంలో జరుగుతున్న గ్రామ సభలు గురువారంతో ముగిశాయి. గుడవళ్లూరు పంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో జడ్పీటీసీ దామా మహేశ్వరరావు అర్హులందరికీ ప్రభుత్వం పక్కా ఇల్లు మంజూరు చేస్తుందన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశ పెడతోందన్నారు. ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు మండల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయిస్తున్నారని ఆయన అన్నారు. గ్రామంలో ఇళ్ళు అవసరమైన వారు 230 కుటుంబాలు ఉండగా వారిలో 30 కుటుంబాలు పక్కా ఇళ్ళ కోసం అర్హులుగా గుర్తించామని తహసీల్దార్ ప్రమీల అన్నారు. భీమవరప్పాడు గ్రామంలో 102 కుటుంబాలు ఇళ్ళు లేనట్లుగా గుర్తించగా 55 కుటుంబాల వారిని అర్హులుగా ఎంపిక చేశామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి చినమాల కొండయ్య, సర్పంచు తిరుపతి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చంద్రబాబునాయుడు, తెలుగు రైతు అధ్యక్షుడు రమేష్, ఈవోపీఆర్‌డీ చెంచుకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీడీలు కట్టని లబ్ధిదారుల తొలగింపు

కావలి: కావలి పురపాలక సంఘంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-అందరికి ఇళ్ళు పథకం కింద ఎంపికైన 3510 మంది లబ్ధిదారులు ఈ నెల 11వ తేదీ లోపు తమ వాటా డీడీ రూపంలో చెల్లించాలని కావలి మున్సిపల్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారుల వాటాకు డీడీలు కట్టని వారి పేర్లను జాబితా నుంచి తొలగిస్తామని, డీడీలు కట్టని వారు శుక్రవారం డీడీలు తీసుకుని మున్సిపల్ కార్యాలయంలో అందజేయాన్నారు.

పాఠశాలకు టీవీ వితరణ

కావలి: ప్రభుత్వ గురుకుల సంక్షేమ బాలికల పాఠశాలకు ఆర్యవైశ్య కావలి అధ్యక్షుడు నేరెళ్ల గురుప్రసాద్ 15 వేల విలువ చేసే ఎల్‌ఈడీ టీవీని కావలి ఆర్డీవో ఐ. భక్తవత్సలరెడ్డి ద్వారా గురువారం అందజేశారు. ఆర్డీవో మాట్లాడుతూ గిరిజన బాలికల విద్య కోసం దాత గురుప్రసాద్ ప్రోత్సాహం అభినందనీయమన్నారు. అనంతరం ఆర్డీవో పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతి, వార్డెన్ ఎం. మహేష్, రోటరీ క్లబ్ కార్యదర్శి కొండారెడ్డి, మహిళా నాయకులు అరుణ, భారతీదేవి తదితరులు పాల్గొన్నారు.

నాంచారమ్మ తిరునాళ్ల

కొండాపురం: మండలంలోని మర్రిగుంట గ్రామంలో గురువారం నాంచారమ్మ తిరునాళ్ళ జరిగింది. మూడేళ్లకోసారి గ్రామంలో నాంచారమ్మ తిరునాళ్ళ నిర్వహిస్తారు. అలంకరించిన రథంపై అమ్మవారికి గ్రామోత్సవం జరిపించారు. మహిళలు పొంగళ్లు పెట్టి మొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారికి తిరునాళ్లచేస్తే వర్షాలు పడుతాయని గ్రామస్థులు నమ్ముతారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

కలిగిరి: ఆపదలో ఉన్నవారికి ఇచ్చే రక్తం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని కస్తూర్బావిద్యాలయం విద్యార్థినులకు కావలి రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి రవిప్రకాష్ తెలిపారు. గురువారం విద్యాలయంలోని విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. రక్తంలోని గ్రూపుల గురించి వివరించారు. ప్రమాదాలు సంభవించినపుడు వైద్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స పద్దతులను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బావిద్యాలయం ప్రత్యేకాధికారిణి బీ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు, రెడ్‌క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీలకు వరం

చెత్త నుంచి సంపద

- నిరుద్యోగులకు ఉపాధి
- రైతుకు ఆర్థిక వెసులుబాటు
- కాలుష్య నివారణ
- పెట్టుబడి తక్కువ.. ఆదాయం అధికం



రైతులకు కంపోస్టు ఎరువు అందజేస్తున్న అధికారిణి సరళ

ప్రస్తుత సమాజం పోకడలు జీవకోటి మనుగడను ప్రశ్నిస్తున్నాయి. విలాస జీవం విలాపానికి దారిచూపుతోంది. నిరక్షరాస్యతతో గ్రామీణ వాతావరణం కాలుష్యమవుతుంటే, పట్టణ ప్రాంతాల్లో అక్షరాస్యులు కూడా ఏళ్లు గడిచినా మట్టిలో కలిసిపోని పాలిథీన్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులు తదితరాలు వాడి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నారు. దీంతో రోగకారకమైన దోమలు వృద్ధి చెంది, మానవుని దోమతెరలో బంధిస్తున్నాయి. పరిసరాల పరిశుభ్రత, వాతావరణ కాలుష్య నివారణ నుంచి పుట్టిందే చెత్తనుంచి సంపద ఆలోచన. తడి, పొడి చెత్తను వేరుచేసి వినియోగించి ఆరోగ్యకరమైన వాతావరణ సృష్టికి ఈ నూతన ప్రక్రియ శ్రీకారం చుట్టింది.

- బిట్రగుంట



కంపోస్టు ఎరువు తయారు చేస్తున్న సిబ్బంది

కేంద్ర ప్రభుత్వం పారిశుద్ధ్య పరిరక్షణ, వాతావరణ కాలుష్యం నివారణకు చెత్తనుంచి సంపద పథకాన్ని ప్రవేశపెట్టింది. పొడి చెత్తను రీసైక్లింగ్ చేసి ఉపకరణాల తయారు చేసేందుకు శ్రీకారం చుట్టింది. ఈ పొడి చెత్తలో ప్లాస్టిక్ అల్యూమినియం, చిత్తు కాగితాలు, పాలిథీన్ కవర్లు, నీళ్ల సీసాలు, ఇనుము, గాజు తదితర వ్యర్థాలుంటాయి. వీటిని తిరిగి వినియోగించి నూతన వస్తువులు తయారు చేయ వచ్చు. గ్రామాల్లో ఎక్కువగా పశువుల పేడ, కుళ్లిన కూరలు, పదార్థాలు రోడ్లపై ఎక్కడబడితే అక్కడ కనిపిస్తాయి. దీన్ని తడిచెత్త అంటారు. దీంతో నాణ్యమైన సేంద్రియ ఎరువు తయారు చేసి పొలాలకు అందిస్తే ఆరోగ్యకరమైన ఉత్పత్తులు సాధించవచ్చని భావించారు. ఈ ప్రక్రియతో చెత్త చెదారం నుంచి ఆయా పంచాయతీలు ఆదాయం పొందటమే కాకుండా పారిశుద్ధ్య పరిరక్షణ జరుగుతుంది.

జిల్లాలో 46 మండలాలున్నాయి. తొలి విడతగా 29 గ్రామాలను 'చెత్తనుంచి సంపద'కు ఎంపిక చేశారు. ప్రజలకు ఈ ప్రక్రియపై అవగాహన కలిగించే చర్యలు చేపట్టారు. ఈ 29 మండలాల్లో షెడ్లు, ప్లాట్‌ఫాంల నిర్మాణానికి రూ.76.18 లక్షలు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆయా ప్రాంతాల జనసాంద్రతను బట్టి రూ. మూడు నుంచి తొమ్మిది లక్షల వరకు షెడ్లు, ప్లాట్‌ఫాంలు నిర్మిస్తారు. మిగిలిన వసతులు పంచాయతీల 14వ ఆర్థిక సంఘ నిధుల నుంచి సమకూర్చుకోవాలి.



గ్రామంలో అవగాహన కల్పించి చెత్త సేకరిస్తున్న అధికారులు


ఈ మండలాల్లో ఒకటైన బోగోలు విశ్వనాథరావుపేటలో ఈ ప్రక్రియి దిగ్విజయంగా సాగుతోంది. తడి చెత్త నుంచి సేంద్రియ ఎరువు తయారీ విధానాన్ని రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుం దన్న విషయంపై వ్యర్థ నిర్వహణ పథకం జిల్లా సమన్వయ కర్త సరళ ఐదు రోజులు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు.

సేంద్రియ ఎరువు తయారీ

సేకరించిన తడి వ్యర్థాలు షెడ్లలో నిర్మించిన తొట్లెలలో నిల్వ చేసి వాటిలో వానపాములు వదులుతారు. నెల రోజుల అనంతరం వ్యర్థాలు కుళ్లి సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఈ సేంద్రిక ఎరువుతో మొక్కలు ఏపుగా ఎదుగుతాయి. ఎరువు తయారీ ప్రక్రియ నిర్వహణకు 12 మంది సిబ్బందిని ఎంపిక చేసుకున్నారు. పంచాయతీ ఎంపిక చేసుకున్న ఆరుగురు ఉపాధి కూలీలను గ్రీన్ అంబాసిడర్లుగా గ్రామాల్లో తడి చెత్త సేకరణకు వినియోగిస్తారు. పంచాయతీల్లో పనిచేస్తున్న ఆరుగురు స్వీపర్లు తడి, పొడి చెత్తను వేరు చేయడం, దాన్ని సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియలో పనిచేస్తారు.

పేడ సేకరణ ఇలా..

రైతుల నుంచి ట్రక్కు పేడ సేకరిస్తే 800 కిలోల సేంద్రియ ఎరువు తయారవుతుంది. సేంద్రియ ఎరువును రైతుకు 400 కిలోలు ఇస్తారు. మిగిలిన 400 కిలోలు పంచాయతీ ఆదాయవనరుగా కిలో రూ. 12 నుంచి 14ల వరకు విక్రయిస్తారు. ఈ ఆదాయంతో పంచాయతీ అభివృద్ధికి వినియోగిస్తారు. సేంద్రియ ఎరువు వాడకంతో భూసారం పెరుగుతుంది. తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడి నుంచి ఆరోగ్య కరమైన ఆహారాన్ని పొందవచ్చు.



పేడ దిబ్బలుండవు

చెత్త నుంచి సంపదతో పేడ దిబ్బలు రోడ్లపై కనిపించవు. దీంతో గ్రామీణ రహదారులు శుభ్రపడతాయి. అంతే కాకుండా పొలాలకు తక్కువ ఖర్చుతో సేంద్రియ ఎరువు అందించవచ్చు. ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పొందవచ్చు.

- భాస్కర్



అవగాహన కల్పించాలి

సేంద్రియ ఎరువును వినియోగంపై రైతుకు అవగాహన కల్పించాలి. గ్రామాల్లో అక్కడక్కడా చెత్త వేసేందుకు గుంతలు తవ్వించాలి. అందులోనే పేడ తదితర తడి వ్యర్థాలు వేసేలా చూడాలి.

- కోట వరదారెడ్డి

మద్యం దుకాణం తెరిస్తే సామూహిక ఆత్మహత్యలే..

పరికోట, రామస్వామిపాలెం గ్రామాల మహిళలు

కలిగిరి: మండలపరిధిలోని పరికోట గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే మహిళలందరం సామూహిక ఆత్మహత్యలకు పాల్పడవలసి వస్తుందంటూ పరికోట, రామస్వామిపాలెం గ్రామ మహిళలు గురువారం ప్రధాన రహదారిపై ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేస్తే తమ కుటుంబాలు అథోగతిపాలవుతాయన్నారు. గ్రామంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దని కలెక్టరు, ఎక్సైజ్ అధికారులు, పోలీసులతో పాటు మద్యం దుకాణ యజమానులకు కూడా వినతి పత్రాలు ఇచ్చామన్నారు. అయితే తమ వినతులను లెక్క చేయకుండా దుకాణం ఏర్పాటుకు సన్నాహాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని మద్య దుకాణ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. సుమారు గంటకుపైగా రహదారిపై ఆందోళన కార్యక్రమం చేపట్టడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి

కావలిటౌన్: ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి ఎస్సీల అభ్యున్నతిని గాలికి వదిలేశారని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మల్లి రాజేష్ ఆరోపించారు. గురువారం కావలి వైకుంఠపురంలో మాలమహానాడు సమావేశం నిర్వహించి విలేకర్లతో మాట్లాడారు. నంద్యాల ఉప ఎన్నికల్లో కోట్లాది రూపాయలు కుమ్మరిస్తున్నారని అభివృద్ధి పేరుతో నిధులు దారి మళ్లిస్తున్నారన్నారు. నంద్యాలపై ఉన్నపళంగా ప్రభుత్వానికి ఇంత ప్రేమ ఎందుకు పుట్టిందో అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో శ్రీకాకులం, విజయనగరం, అనంతపురం జిల్లాలో ఎస్సీ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. నంద్యాలకు విడుదల చేసినట్లు నిధులను ఎస్సీ ప్రాంతాలకు విడుదల చేసి ముఖ్యమంత్రి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. ముఖ్యమంత్రి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఎన్నికల ప్రచారానికి సొంత ఆస్తులు ఖర్చు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉలవపాటి శీనయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ చీదర్ల వెంకటేష్, రాష్ట్ర నాయకుడు కొల్లపు వేణు, జీ నగేష్, సుందరం తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

కావలి(క్రైం): 108 వాహనంలో మహిళప్రసవించిన ఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. జలదంకి మండలం క్రిష్ణాపాడుకు చెందిన గోచిపాతల ప్రశాంతికి కాన్పు కష్టం కావడంతో 108కు సమాచారం ఇచ్చారు. ప్రశాంతిని కావలి ఏరియా వైద్యశాలకు తరలిస్తుండగా నొప్పులు ఎక్కువయ్యాయి. 108 సిబ్బంది ఈఎంటీ వెంకటేశ్వర్లు ఆమెకు కాన్పుచేశారు, తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో ఈఎంటీ వెంకటేశ్వర్లు, పైలెట్ శక్రావలిని వారు అభినందించారు.

ప్రమాదాలకు ఫుల్‌స్టాప్!

- ఫలిస్తున్న పోలీసు, రవాణా శాఖల వ్యూహం
- గత నెలలో 40 శాతం తగ్గుదల
- లైసెన్సుల కోసం రవాణా కార్యాలయానికి పరుగులు



జాతీయ రహదారిపై కేసులు రాస్తున్న పోలీసులు (ఫైల్)

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏటా 1,500కుపైగా రహదారి ప్రమాదాలు.. 700 కు పైగా మరణాలు.. 2 వేల మందికి పైగా క్షతగాత్రులు.. ఇదీ నెల క్రితం వరకు రోడ్డు ప్రమాదాల తీవ్రత. గతంలో అధికారులు చర్యలు చేపట్టినా వాటి ఫలితాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయి. అయితే నెల సమయంలో రోడ్డు ప్రమాదాల శాతం పడిపోయింది. అప్పటి వరకూ రోజుకు సగటున నాలుగు ప్రమాదాలు జరుగుతుండగా, అవి సగానికి పడిపోయాయి. అంతకుముందు నెలలో జిల్లాలో రోడ్డు ప్రమాదాల్లో 51 మృతి చెందగా 138 మంది గాయపడ్డారు. అదే గత నెలకు వచ్చే సరికి మృతుల సంఖ్య 27కి తగ్గిపోగా క్షతగాత్రుల సంఖ్య వందకు చేరుకుంది. అంటే సుమారు 40 శాతం మేర మరణాలు తగ్గాయి. గత నెలలో సుమారు 13 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. దీనంతటికి కారణం అటు పోలీసులు, ఇటు రవాణా శాఖ అధికారులు చేపడుతున్న ప్రత్యేక చర్యలే.

తగ్గనున్న ప్రమాదాలు : ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్‌లో రోడ్డు ప్రమాదాలను భారీగా తగ్గించవచ్చు. ఎస్పీగా రామకృష్ణ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలుతగా రోడ్డు ప్రమాదాలను నివారణపైదృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ఒకవైపు పోలీసు సిబ్బంది, మరోవైపు రవాణా అధికారులతో సమావేశమై ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఇందులో భాగంగా రోడ్లపై ఎక్కడికక్కడ తనిఖీలు చేపట్టడం, లైసెన్స్ లేని వారికి జరిమానాలు కాకుండా నేరుగా ఎఫ్‌ఐఆర్ కట్టి కోర్టుకు తీసుకెళ్లడం, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం మోపడం, ఓవర్ లోడ్‌లను ఎక్కడికక్కడ అడ్డుకోవడం చేస్తున్నారు. ఇదే సమయంలో రవాణా శాఖ అధికారులు కూడా ప్రత్యేక తనిఖీల పేరుతో నిరంతరం తిరుగుతుండడంతో ప్రమాదాల శాతం భారీగా తగ్గింది.

అంతా కోర్టులోనే..: సాధారణంగా ఇప్పటి వరకూ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికినా అటు పోలీసులు గానీ ఇటు రవాణా సిబ్బంది గానీ జరిమానాలు విధించేవారు. నిబంధన ఉల్లంఘన బట్టి జరిమానాలు వేసేవారు. అయితే ఇదే సమయంలో అధికారిక జరిమానాల కన్నా అనధికార జరిమానాలు ఎక్కువగా జరుగుతుండేవి. అయితే ఇప్పుడు జరిమానా కాదు.. అంతా కోర్టులోనే అన్న ఫార్ములాను పోలీసులు, రవాణా అధికారులు అనుసరిస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేసి కోర్టుకు సమర్పిస్తున్నారు. దీంతో ఎప్పుడూ వెళ్లని వారు కూడా కోర్టుకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. నెల రోజుల్లో సుమారు 1600 వాహనాలను సీజ్ చేసి పోలీసులు కోర్టుకు అప్పగించారు. ఇదే స్థాయిలో రవాణా శాఖ అధికారులు కూడా వాహనాలను సీజ్ చేశారు. నెల రోజుల వ్యవధిలో పోలీసులు, రవాణా అధికారులు కలిసి సుమారు రూ.1.5 కోట్లు జరిమానా విధించారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

లైసెన్స్‌ల కోసం క్యూ : మునుపెన్నడూ లేనంతగా పోలీసు, రవాణా శాఖ అధికారులు ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతుండడంతో వాహనదారుల్లో మార్పులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జిల్లాలో ఉన్న వాహనాలకు, లైసెన్స్ కలిగిన వారికి మధ్య రెండు లక్షల వరకూ తేడా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అంటే సుమారు రెండు లక్షల మంది వరకూ లైసెన్స్‌లు లేకుండానే వాహనాలు నడుపుతున్నట్లు స్పష్టమవుతోంది. అయితే ప్రస్తుతం నెల వ్యవధిలో సుమారు 25 వేల మందికి పైగా కొత్తగా లైసెన్స్‌కు దరఖాస్తులు చేసుకున్నారంటే అతిశయోక్తికాదు. నిత్యం లైసెన్స్ కోసం వచ్చే వారితో రవాణా కార్యాలయాలు కిటకిటలాడుతున్నాయి.

ఇక నిరంతరం తనిఖీలు

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసుకున్నాం. ఇందులో భాగంగానే ప్రత్యేక బృందాలతో ఎక్కడికక్కడ తనిఖీలు చేస్తున్నాం. కొన్ని కేసులకు జరిమానాలు విధిస్తూ, మరికొన్నింటిని కోర్టుకు తీసుకెళుతున్నాం. ఇక భవిష్యత్‌లో కూడా ఇదే ప్రణాళికలు అమలు చేస్తాం.

- పీహెచ్‌డీ రామకృష్ణ, ఎస్పీ

నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలను పాటించాలి. లైసెన్స్‌లు కలిగి ఉండడంతో పాటు అన్ని పత్రాలను తీసుకోవాలి. అలా లేకపోతే జరిమానాలతో పాటు కేసులు కూడా నమోదు చేస్తాం. ఈ క్రమంలో ఇప్పటికే సగానికిపైగా రోడ్డు ప్రమాదాలు తగ్గించగలిగాం. ప్రజలు కూడా అధికారులకు సహకరించాలి.

- ఎన్ శివరామ్‌ప్రసాద్, డీటీసీ

ఆన్‌లైన్ బ్యాంకింగా జాగ్రత్త సుమా!

- జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలు
- ఖాతాల్లో మాయమవుతున్న నగదు
- సంబంధం లేదంటున్న బ్యాంకు అధికారులు
- పట్టించుకోని సివిల్ పోలీసులు
- సైబర్ క్రైంకు ఫిర్యాదు చేయాలంటూ సలహా
- పదుల సంఖ్యలో కేసుల నమోదు
- పోయిన సొమ్ము తిరిగి రాక ఇక్కట్లు



దగదర్తి: నగదు రహిత లావాదేవీలు, క్యాష్‌లెస్ పరిపాలన అంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్భాటకంగా ప్రచారం చేస్తున్నా, క్షేత్ర స్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఆన్‌లైన్ బ్యాంకింగ్ అంటేనే జనం వణికిపోతున్నారు. కష్టపడి సంపాదించిన సొమ్మును నిముషాల్లో సైబర్ నేరగాళ్ళు హాంఫట్ చేసేస్తున్నారు.దీంతో బాధితులు లబోదిబోమంటున్నారు.

● పెరుగుతున్న సైబర్ నేరాలు

గత రెండేళ్లలో జిల్లాలో సైబర్ నేరాలు గణనీయంగా పెరిగాయి. ఇటీవల దగదర్తి మండలం తడకలూరు సర్పంచు శ్రీహరినాయుడు ఖాతా నుంచి రూ. 10 వేల నగదు, దగదర్తి మండలం మొబ్బు గుంటపాలెంకు చెందిన మల్లికార్జున ఖాతా నుంచి రూ. 5 వేలు, ఉలవపాళ్లకు చెందిన శ్రావణి అనే అధ్యాపకురాలి ఖాతా నుంచి రూ. 16 వేలు మాయం అయిపోయాయి. ఆన్‌లైన్ బ్యాంకింగ్ పేరుతో క్రెడిట్, డెబిట్ కార్డులు, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, ఎస్‌ఎంఎస్ బ్యాంకింగ్‌తో బ్యాంకు సేవలు అందుబా టులోకి వచ్చాయి. ఈ సేవల వల్ల ఖాతాదారులు బ్యాంకుకు వెళ్లకుండానే లావాదేవీలన్ని నిర్వహించుకోవచ్చు. అంతే కాకుండా ఆన్‌లైన్ బిజినెస్ పేరుతో పెద్ద ఎత్తున వ్యాపారం జరుగుతుంది. మనకు కావాల్సిన వస్తువును ఆన్‌లైన్ కొనుగోలు చేసి బ్యాంకు ఖాతా ద్వారా లావాదేవీలు జరిపితే వస్తువు నేరుగా ఇంటికే వస్తుంది. ఈ లావాదేవీలనే అదునుగా చేసుకొని నేరగాళ్లు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారు. డెబిట్, క్రెడిడ్‌కార్డు నెంబర్‌లతోపాటు నెట్‌బ్యాంకింగ్‌కు సంబంధించిన పాస్‌వర్డ్‌ను ట్రాకింగ్ ద్వారాను ఇతర మార్గాల ద్వారాను తెలుసుకుని ప్రజల ఖాతాల్లోని సొమ్మును అంతా కాజేస్తున్నారు.

● లక్షల్లో నగదు మాయం

ఈ రెండేళ్లలో పదుల సంఖ్యలో కేసులు నమోదు అయ్యాయేకానీ.. ఖాతాల్లో మాయమైన లక్షల రూపాయల నగదు మాత్రం తిరిగి రాలేదు. ఈ సమస్యకు పోలీసుశాఖ నుంచి కూడ స్పష్టమైన పరిష్కారం లభించడం లేదు. పోలీసు శాఖ కూడ తమ పరిధి కాదంటూ ఇందు కోసం సైబర్ క్రైం ఏర్పాటు చేశామని అంటున్నారు. సైబర్ నేరాలను ఛేధించడం పోలీసులకు గగనంగా మారింది. ఈ తరహా నేరాలకు పాల్పడేవారంతా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కావడం, మన రాష్ట్ర పోలీసులు పక్కరాష్ట్రాలకు వెళ్లి కేసు ఛేదించడమనేది ఇబ్బందికరంగా మారింది.

● ఆన్‌లైన్ మోసాలు ఎలాగంటే..

హలో.. మేము మీ బ్యాంకు హెడ్ ఆఫీసు సర్వీసు సెంటర్ నుంచి మాట్లాడుతున్నామంటూ వివిధ భాషల్లో ఫోన్ చేస్తారు. మీ బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కాలేదు. ఆధార్ అనుసంధానం చేస్తాం. లేకుంటే మీ ఖాతా రద్దు అయిపోతుంది.. అని భయపెడతా రు.మీ బ్యాంకు ఖాతాకు, మీ ఫోన్ నెంబర్‌ను అనుసంధానం చేస్తున్నాం. మీ ఖాతా వివరాలు, మీ ఏటీఎం కార్డు నెంబర్ చెప్పండి.. అంటూ చెప్తారు. ఇక నుంచి ప్రతి లావాదేవీలు మెసేజ్‌లు వస్తాయని నమ్మబలుకుతారు.

● నమ్మారంటే ఇక అంతే..

బ్యాంకు అధికారులమని ఎవరూ ఫోన్ చేసినా ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా వివరాలతోపాటు డెబిట్, క్రెడిట్‌కార్డు నెంబర్‌లు, పిన్ వివరాలు చెప్పకూడ దు. డెబిట్, క్రెడిట్ కార్డులను బయట వ్యక్తులకు ఇవ్వకూడదు. శని, ఆది వారాల్లో బ్యాంకు సెలవులు కనుక ఈ ఖాతాల్లో నగదు చెక్ చేసేందుకు వివరాలు చెప్పండి అంటూఫోన్ చేసేవారికి వివరాలు చెప్పకూడదు. ఇటువంటి ఫోన్‌కాల్స్ వచ్చినప్పుడు వాటి వివరాలు నమోదు చేసుకుని పోలీసులకు, బ్యాంకు అధికారులకు తెలియజేయాలి.


అర గంటలో రూ.10 వేలు మాయం



దగదర్తి సిండికేట్ బ్యాంకులో ఖాతా ఉంది. ఇటీవల నా ఖాతా నుంచి మూడు విడతలుగా రూ.10 వేలు కట్ అయినట్లు సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. కంగారు పడి బ్యాంకుకు వెళ్తే మీ ఖాతాలో రూ.10 వేలు చోరీకి గురైంది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయండని బ్యాంకు అధికారులు చెప్పారు. పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తే ఇది తమ పరిధి కాదని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయాలని చెప్పారు.

- జలదంకి శ్రీహరినాయుడు, తడకలూరు సర్పంచు

ఖాతా నుంచి డబ్బు మాయం



సిండికేట్ బ్యాంకులో ఖాతా ఉంది. ఆ ఖాతాలో నగదు ఒక్కసారిగా మాయం అయింది. ఎవరు తీశారో తెలియదు. బ్యాంకుకు వెళ్లి అడిగితే మీ ఖాతాలో డబ్బులు చోరీ అయ్యాయి. దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు. సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయండని సలహా ఇచ్చారు.

- మల్లికార్జున, విద్యార్థి మబ్బుగుంటపాలెం, దగదర్తి మండలం

ఖాతా సమాచారం భద్రంగా దాచుకోవాలి



బ్యాంకు ఖాతా వివరాలు ఫోన్‌చేస్తే ఎవరికీ చెప్పకూడదు. క్రెడిట్, డెబిట్‌కార్డులు కూడా ఎవరికంటే వరికి ఇవ్వకూడదు. ఖాతాకు సంబంధించిన పాస్‌వర్డ్‌ను, పిన్ నెంబర్‌ను ఎవ్వరికి చెప్పకూడదు. తరచూ మార్చుకుంటూ ఉండాలి. ఆన్‌లైన్ బ్యాంకింగ్‌కు సంబంధించిన సందేహాలు ఉంటే బ్యాంకు అధికారులను సంప్రదించాలి.

- బాలాజీ, అసిస్టెంట్ మేనేజర్ సిండికేట్ బ్యాంకు దగదర్తి

ధాన్యం కొనుగోలు కేంద్రంపై విచారణ

కలువాయి: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ) ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంపై గురువారం విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంటు డీఎస్పీ పీవీ. సుబ్బారెడ్డి, ఏవో ధనుంజయరెడ్డి సొసైటీ కార్యాయలంలోని ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులు పరిశీలించారు. ఈ కేంద్రం ఆధ్వర్యంలో 2015-16 సంవత్సరంలో రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి పలు అక్రమాలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులకు ఇటీవల అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులతో పాటు సొసైటీ అధ్వర్యంలో అమ్మకాలు జరిపిన ఎరువులు, విత్తనాలు, స్టాక్ రిజిష్టర్లు కూడా వారు పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఇంకా అవసరమైన రికార్డులు తమ కార్యాలయంలో సమర్పించాలని సొసైటీ అధికారులను విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. ఈ రికార్డులు పరిశీలన అనంతరం రైతులను కూడా విజిలెన్స్ అధికారులు విచారించనున్నట్లు సమాచారం. ఏవో వాసు ఉన్నారు.

రుణాలు చెల్లించలేదని రెండు రైస్‌మిల్లుల సీజ్

కొడవలూరు: బొడ్డువారిపాళెంలోని రెండు రైస్ మిల్లులను అధికారులు సీజ్ చేశారు. యునైటెడ్ బ్యాంకులో రుణాలు తీసుకుని చెల్లించకపోవడంతో ఆ బ్యాంకు సిబ్బంది తహసీల్దార్ బషీర్ సమక్షంలో గురువారం సీజ్ చేశారు. యునైటెడ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిల్లా మేనేజరు శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ వెంకటబాలు రైస్‌మిల్లు, అంజనీ రైస్‌మిల్లులు 2011లో రూ. 13 కోట్లు రుణాలు తీసుకున్నారని చెప్పారు. ఆ రుణాలు తిరిగి చెల్లించనందున రైస్ మిల్లులను సీజ్‌చేశామని ఆయన అన్నారు. ఆయన వెంట తహసీల్దార్ బషీర్, ఎస్ఐ అంజిరెడ్డి, బ్యాంక్ రికవరీ ఆఫీసర్ ఎంఎస్ రావు పాల్గొన్నారు.

చెల్లని చెక్కు కేసులో ఒకరికి ఏడాది జైలు

కోవూరు: బ్యాంకు ఖాతాలో నగదు లేకుండా చెక్కును జారీ చేసిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ పెదఖాసీం గురువారం తీర్పు చెప్పారు. బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి చెందిన నవాజ్‌షరీఫ్ దామరమడుగు గ్రామానికి చెందిన యామాల మధుకు రూ.8 లక్షల చెక్కును ఇచ్చాడు. బ్యాంకులో చెక్కును జమ చేయగా ఖాతాలో నగదు లేనట్లు బ్యాంకు సిబ్బంది తెలిపారు. దీంతో ఖాతాలో నగదు లేకుండా చెక్కును జారీ చేసిన నేరానికి నిందితుడు నవాజ్‌షరీఫ్‌కు ఏడాది జైలు శిక్ష, రూ.5 వేలు జరిమానా విధిస్తూ తీర్పుచెప్పారు. సెప్టెంబరు 20 తేదీలోగా మధుకు రూ.8 లక్షలు చెల్లించాల్సిందిగా ఆదేశించారు.

పసుపు దందాలో ఇద్దరి అరెస్టు

ఉదయగిరి: పసుప దందాలో ప్రమేయం ఉన్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు గురువారం అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. ఉదయగిరి సీఐ ఏవీ రమణ తెలిపిన వివరాల మేరకు.. ఉదయగిరి వ్యవసాయ మార్కెట్ యార్డులో పసుపు కొనుగోళ్లల్లో అవినీతికి పాల్పడిన 17 మంది నేతలపై గతనెల 30వ తేదీన క్రిమినల్ కేసుల నమోదయ్యాయి. అప్పటి నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిన నిందితుల కోసం నిఘా ఏర్పాటు చేసి, కడప జిల్లాకు చెందిన కల్లూరి వెంకటసుబ్బారెడ్డి అలియాస్ వెంకటరెడ్డి, దుత్తలూరు మండలం కొత్తపేటకు చెందిన నాగోతు శ్రీనివాసులు అలియాస్ చిన్నాను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా ఈనెల 23వ తేదీ వరకు రిమాండ్ విధించినట్లు వివరించారు. మిగిలిన వారిని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు.

మరింత బిగుతుగా ఉచ్చు

● నేడు పోలీస్ కస్టడీకి 9 మంది బుకీలు
● విచారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి..

నెల్లూరు(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌లపై ఎస్పీ రామకృష్ణ ప్రత్యేక దృష్టి పెట్టి ప్రధాన బుకీ కృష్ణసింగ్‌ను అదుపులోకి తీసుకోవడంతో ఆయన ఇచ్చిన సమాచారం మేరకు ఈ నెల 3న 115 మందిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచారు. వీరిలో జాతీయ క్రికెట్ బుకీలుగా కృష్ణసింగ్‌తోపాటు మరో 8 మందిని గుర్తించి వారిపై మాదక ద్రవ్యాల నిరోధక చట్టం (ఎన్‌డీపీఎస్), విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దౌర్జన్యం చేయడం వంటి సంఘటనలు ప్రస్తావిస్తూ కేసులు నమోదు చేశారు. దీంతో ఈ తొమ్మిది మందికి ఇప్పట్లో బెయిల్ వచ్చే పరిస్థితి లేదని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. మరో 21 మంది బుకీలపై సాధారణ కేసులు పెట్టారు. మిగిలిన 85 మంది పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లపై సాదాసీదా కేసులు పెట్టడంతో అరెస్టయిన రోజే బెయిల్ వచ్చేసింది. ఎస్పీ రామకృష్ణ దృష్టి అంతా జాతీయ బుకీలు తొమ్మిది మందిపైనే ఉంది. జిల్లాలో జరిగిన రూ.కోట్ల బెట్టింగ్‌లు వీరి సారథ్యంలోనే జరిగినట్టు పోలీసు విచారణలో వెల్లడైంది. ఇందుకు పూర్తి సమాచారం అందడంతో ఆ మేరకు సాక్షాలు సేకరించారు. మరింతగా విచారించాలంటే జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న 9 మందిని (నవరత్నాలు) పోలీసు కస్టడీకి తీసుకోవాలని ఎస్పీ భావించారు. గురువారం మొదటి తరగతి 5వ అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పోలీసులు పిటిషన్ వేసి, వారిని కస్టడీకి అనుమతించాలని కోరారు. దీనిపై విచారించిన కోర్టు శుక్రవారం తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు సమాచారం.

● వైసీపీ ఎమ్మెల్యేలే లక్ష్యమా!?

క్రికెట్ బెట్టింగ్‌లలో సూత్ర, పాత్రదారులను పోలీసులు అరెస్టు చేసి, వారిచ్చిన సమాచారం మేరకు ఈ వ్యవహారాలకు మొదటి నుంచి వైసీపీ నేతలే వెనుక ఉన్నట్లు వెల్లడైంది. నెల్లూరుకు చెందిన దేవళం కృష్ణసింగ్, షేక్ షంషేర్, ఉట్టుకూరు వెంకటరమేష్ అలియాస్ డీటీఎస్ వైసీపీ నేతలతోనే చెట్టాపట్టాలు వేసుకుని తిరిగేవారు. అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి నగరంలోని వైసీపీ నేతలతో పాటు సూళ్లూరుపేట ఎమ్మెల్యేతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తున్నారు. బుచ్చికి చెందిన సందలూరు అరుణ్ కుమార్, పొదలకూరుకు చెందిన మన్నెం శ్యాంప్రసాద్, మరో ముగ్గురు వైసీపీ నేతలకు దగ్గరగా ఉంటున్నారు. జిల్లాలోని నలుగురు వైసీపీ ఎమ్మెల్యేల అనుచరులుగా కూడా ఉన్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు. కృష్ణసింగ్ తదితరులు ఇచ్చిన సమాచారం మేరకు ఎవరెవరికి ఎంతెంత సొమ్ము ముట్టిందన్న చిట్టా ఎస్పీ వద్ద ఉంది. ఈ చిట్టా ప్రకారం పరిశీలిస్తే కొందరు వైసీపీ ఎమ్మెల్యేలకు ఇందులో భాగస్వామ్యున్నట్లు ప్రచారం సాగుతోంది. ఆ దిశగా పోలీసులు దర్యాప్తు సాగిస్తూ పూర్తి ఆధారాలు సేకరించేందుకే నవరత్నాలను పోలీసు కస్టడీకి తీసుకుంటున్నట్లు సమాచారం. శుక్రవారం కస్టడీకి తీసుకుని తనదైన శైలిలో విచారించి వైసీపీ ఎమ్మెల్యేల పాత్రపై కూడా విచారణలు సాగనున్నాయి. ఇది ఓ రకంగా వైసీపీకి తీరని నష్టంగానే మారుతుందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. గతంలో నకిలీ మద్యం వ్యవహారంలో కూడా ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఉన్నట్లు సీఐడీ కేసులు పెట్టిన సంగతి తెలిసిందే.

● శ్రీకాంత్‌రెడ్డి నుంచి...

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ముఖ్య అనుచరుడు బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డిని నాలుగు రోజుల క్రితం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఆయన నుంచి రూ.2 లక్షలు, 8 సవర్ల బంగారు స్వాధీనం చేసుకుని, ఎన్నో విషయాలు రాబట్టగలిగారు. మొదటి నుంచి బిరదవోలు పోలీసులతో అత్యంత సన్నిహితంగా ఉంటూ వారి కష్టసుఖాల్లో నేనున్నాంటూ భరోసా ఇచ్చేవారు. ఎమ్మెల్యేలకన్నా బిరదవోలు పోలీసుస్టేషన్‌కు ఫోన్ చేస్తే పని అవుతుందన్న ప్రచారం కూడా సాగింది. పేకాట స్థావరం నుంచి తప్పించుకున్న కృష్ణసింగ్‌ను ఎట్టి పరిస్థితిలో పట్టుకోవాలని ఎస్పీ సీఐ రామకృష్ణారెడ్డిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో పోలీసులు శ్రీకాంత్‌రెడ్డి సహకారం తీసుకుని చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణసింగ్‌ను సీఐ రామకృష్ణారెడ్డి అదుపులోకి తీసుకుని ఎస్పీ ఎదుట హాజరుపరిచారు. ఈ సందర్భంగా కృష్ణసింగ్ వద్ద ఉన్న 8 సవర్ల బంగారం, రూ. 2 లక్షలు నగదు ఇంట్లో ఇవ్వాలంటూ కృష్ణసింగ్ శ్రీకాంత్‌రెడ్డి దగ్గర ఇచ్చినట్లు సమాచారం. పోలీసుల విచారణలో ఇదే విషయాన్ని శ్రీకాంత్‌రెడ్డి చెప్పడంతో ఆ సొమ్ము, బంగారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకుని ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. పోలీసుల విచారణలో శ్రీకాంత్‌రెడ్డి మరి కొన్ని విషయాలు వెల్లడించినట్లు సమాచారం. గతంలో ఎస్‌బీలో పని చేస్తున్న ఓ డీఎస్పీతో సన్నిహిత సంబంధం ఉండేదని, బెట్టింగ్‌లు, బుకీలతో పరిచయమే తప్ప వారి వ్యవహారాల్లో భాగస్వామ్యం కాలేదని శ్రీకాంత్‌రెడ్డి పోలీసులకు వెల్లడించినట్లు సమాచారం. ఇలా అన్ని రకాలుగా సమాచారం సేకరిస్తున్న పోలీసులు మరింతగా ఈ కేసుల్లో నేతలు, బుకీలపై మరింత ఉచ్చు బిగించేందుకు సిద్ధమవుతున్నారు. పరారీలో ఉన్న మరి కొందరిని కూడా అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. టీడీపీ నేతలతో సన్నిహితంగా ఉన్న కొండూరు అనిల్, బ్రహ్మంనాయుడు, శరత్‌చంద్రల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

వెంకయ్యను కలిసిన శ్యాప్ మాజీ డైరెక్టర్

నెల్లూరు, (క్యాంపస్) : ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడును గురువారం ఢిల్లీలో శ్యాప్ మాజీ డైరెక్టర్ ఎం రవీంద్రబాబు కలిశారు. ఉప రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయనున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్ర బాబు మాట్లాడుతూ వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చూసేందుకు ఢిల్లీకి వచ్చామన్నారు. నెల్లూరు జిల్లాలో క్రీడాభివృద్ధికి వెంకయ్య నాయుడు చేసిన కృషి మరువలేనిదన్నారు. రాబోయే రోజుల్లో ఆయన జిల్లాలో క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తునే ఉంటారన్నారు.

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

నెల్లూరు(కలెక్టరేట్): దళిత క్రైస్త వులను, దళిత ముస్లింలను ఎస్సీల జాబి తాలో చేర్చాలని కోరుతూ ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ నాయకులు ఎలీషాకుమార్ మాట్లాడుతూ 1950 ఆగస్టు 10న దళిత క్రైస్తవులను, దళిత ముస్లింలను ఎస్సీల జాబితాలో చేర్చాలని ఆనాటి రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు. పాలకులు ఆ ఆదే శాలను అమలు చేయటం లేదన్నారు. ఎస్సీ జాబితాలో చేర్చేవరకు ఆందోళన చేస్తామన్నారు. అనంతరం జేసీకి వినతి పత్రం అందజేశారు.

భార్య గొంతుకోసిన భర్త

కావలి(క్రైం): కావలిరూరల్ మండలం నడింపల్లి గ్రామంలో భార్య కప్పల అరుణ గొంతును భర్త శ్రీనివాసులు బ్లేడుతో కోసి పరారైనఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. నడింపల్లి గ్రామానికి చెందిన అరుణకు తాళ్లపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాసులుతో 12 ఏళ్ల కిందట వివాహమైంది. వారికి ఉజ్వల అనే ఏడేళ్ల కుమార్తె ఉంది. మద్యానికి బానిసైన శ్రీనివాసులు వివాహమైన కొంతకాలంగా భార్యను వేధించసాగాడు. రోజూ నిత్యం మద్యం సేవించి వచ్చి చేసే యాగికి తాళలేక అరుణ పుట్టింటికి చేరింది. నాలుగు రోజుల కిందట నడింపల్లిలోని అత్తగారింటికి వచ్చిన శ్రీనివాసులు భార్యను కాపురానికి రావలసిందిగా కోరాడు. ఆమెతోపాటు కుటుంబసభ్యులు అంగీకరించకపోవడంతో నడింపల్లిలోనే ఉన్నాడు. వివాహ బంధం విడాకుల వరకు వచ్చింది. గురువారం మధ్యాహ్నం మద్యం సేవించి వచ్చిన శ్రీనివాసులు భార్యతో అన్నం పెట్టించుకున్నాడు. భార్య వంటచేస్తుండగా వెనుకనుంచి జుట్టుపట్టుకొని బ్లేడుతో గొంతుకోశాడు. కుటుంబసభ్యులు రావడంతో పరారయ్యాడు. బాధితురాలిని కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో అరుణను స్తానిక ప్రవేటు వైద్యశాలలో చేర్పించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండటంతో తిరిగి ఏరియా వైద్యశాలకు తీసుకెళ్లారు. కావలి రూరల్ పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఏరియా వైద్యశాలలో అందని వైద్యం

ఏరియా వైద్యశాలలో సర్జన్ అందుబాటులో లేకపోవడంపై బాధితురాలి బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. గొంతుతెగిన మహిళను ప్రాణాపాయ స్థితిలో ఏరియా వైద్యశాలకు వస్తే సిబ్బంది, వైద్యులు సర్జన్ అందుబాటులో లేడని, అవసరమైన వైద్యం అందించలేమని ప్రైవేటు వైద్యశాలకు వెళ్లమని చెప్పారు. బాధితురాలి బంధువులు ఆసుపత్రి సిబ్బందితో వివాదానికి దిగారు. ఏరియా వైద్యశాలలో శస్త్రచికిత్స చేసేందుకు సర్జన్ అందుబాటులో ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

● ఇద్దరికి గాయాలు ● బంధువుల వివాహానికి వచ్చి పరలోకానికి...


మల్లె మహేష్ మృతదేహం


చికిత్స పొందుతున్న ఆంజనేయులు

కావలిరూరల్: బంధువు ఇంట్లో వివాహానికి వచ్చి రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందగా ఇద్దరు గాయపడిన ఘటన కావలి రూరల్ మండలం రాజువారిచింతలపాలెం సమీపంలోని మలుపువద్ద గురువారం జరిగింది. కొండాపురం మండలం సాయిపేటకు చెందిన మల్లె మహేష్ బంధువులైన మల్లె సురేష్, మహేష్, బండారు అంజనేయులతో కలిసి మోటార్‌సైకిల్‌పై కావలి నుంచి సాయిపేటకు బయలుదేరారు. మార్గ మధ్యంలోని రాజువారిచింతలపాలెం మలుపు వద్ద జామాయిల్ కర్ర లోడుతో వస్తున్న లారీ మోటార్‌సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మల్లె మహేష్(22) అక్కడికక్కడే మృతి చెందగా బండారు ఆంజనేయులు, మహేష్‌లకు గాయాలు కాగా 108 వాహనంలో కావలి ఏరియా వైద్యశాలకు వారిని తరలించి చికిత్స అందించారు. సమీప బంధువులైన వీరు వేర్వేరు ప్రదేశాల్లో బేల్దారి పనులు చేసుకుంటూ శుక్రవారం జరుగనున్న వివాహానికి స్వగ్రామమైన సాయిపేటకు వచ్చారు. సొంత పనుల నిమిత్తం కావలికి వచ్చి తిరిగి సాయిపేటకు వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.

సాయిపేటకు చెందిన మాలకొండరాయుడు, అంకమ్మలకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. పెద్దకుమారుడు మల్లె దత్తాత్రేయబాబు రెండేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. చిన్నకుమారుడు మల్లె మహేష్ ఈ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ సుబ్బారావు మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సూళ్లూరుపేట, పిడూరులో డెంగ్యూ

సూళ్లూరుపేట/మనుబోలు : సూళ్లూరుపేటలో ఓ విద్యార్థికి డెంగ్యూ సోకింది. 10 రోజుల క్రితం ఓ టైలర్ కుమారునికి డెంగ్యూ వ్యాధి సోకిన విషయం పాఠకులకు విదితమే. ఆ విద్యార్థిని చెన్నైకి తరలించి చికిత్సలు చేయించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. ప్రస్తుతం గవండ్లవీధిలో నివసించే మున్సిపల్ కాంట్రాక్టు ఉద్యోగి శంకర్ కుమారుడు జశ్వంత్ (16)కు డెంగ్యూ వ్యాధి సోకింది. హోలిక్రాస్ స్కూల్‌లో పదో తరగతి చదివే ఈ విద్యార్థికి సోమవారం జ్వరం సోకడంతో స్థానికంగా ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. చివరికి డెంగ్యూవ్యాధిగా గుర్తించి నెల్లూరులో తరలించి చికిత్సలు చేయిస్తున్నారు. అలాగే మనుబోలు మండలంలోని పిడూరు గ్రామంలో దాసరి రేష్మ అనే మహిళకు డెంగ్యూ జ్వరం వచ్చినట్లు కుటుంబ సభ్యులు గురువారం రాత్రి తెలిపారు. రేష్మ వారం రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా చికిత్స కోసం గూడూరు, నెల్లూరుకు తరలించగా అక్కడి వైద్యులు రేష్మకు డెంగ్యూ జ్వరంగా నిర్ధారించారు. ప్రస్తుతం రేష్మ నెల్లూరులో చికిత్స పొందుతోంది. పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెప్పారని తెలిసింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొత్త లైసెన్స్ విధానం అమలులోకి వచ్చింది.దీని ప్రకారం రాష్ట్ర, జాతీయ రహదారుల వెంబడి మద్యం షాపులు ఏర్పాటు చేయడానికి వీల్లేదు. అంటే మూడొంతుల షాపులు ఇప్పుడున్న ప్రాంతాల నుంచి కదలాల్సి వచ్చింది. దీంతో ఇక జిల్లాలో బెల్టు షాపుల హవా కొనసాగుతుందని అంతా భావించారు. అనుకున్న విధంగానే జూలై నుంచి ప్రతి చోటా పుట్టగొడుగుల్లా బెల్టు షాపులు వెలిశాయి. అయితే అనూహ్యంగా ఇవి ఒక్కనెలలో తగ్గాయి.

- నెల్లూరు, (ఆంధ్రజ్యోతి)

- మద్యం గొలుసు దుకాణాలపై దాడులు
- నెలలో 200కు పైగా కేసులు
- 80కు పైగా మద్యం షాపులపైనే..
- తగ్గిన బెల్టు షాపులు
- గ్రామ కమిటీల ఏర్పాటు
- తగ్గని ఆబ్కారీ ఆదాయం

'బెల్టు' తీయిస్తున్నారు!

● కొత్త ఎస్పీ వచ్చాక...

ఈ సమయంలోనే ఎస్పీగా పీహెచ్‌డీ రామకృష్ణ బాధ్యతలు తీసుకున్నారు. ఆయన తొలి సమావేశంలోనే గొలుసు దుకాణం అన్న మాట వినిపించకూడదని ఆదేశించారు. దీంతో పోలీసులు ఒక్కసారిగా బెల్టు షాపులపై యుద్ధం ప్రకటించారు. ఇలా జరుగుతుండగానే సీఎం చంద్రబాబునాయుడు కూడా ఎక్సైజ్‌శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. బెల్టు షాపులను రూపుమాపాలని సూచించారు. దీంతో పోలీసులకు తోడుగా ఎక్సైజ్ అధికారులు జతకలిశారు. అంతే బెల్టు షాపులపై విరుచుకుపడడం ప్రారంభించారు. ఒక్క జూలై నెలలోనే సుమారు 135 కేసులు నమోదు చేశారు.



వాకాడు మండలం సిద్ధిగుంటపాళెంలో బెల్టు దుకాణదారుడ్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

● తగ్గిన బెల్టు షాపులు

అంతకుముందు జిల్లాలో సుమారు రెండు వేల వరకు బెల్టు షాపులు ఉన్నట్లు అంచనా. ఎస్పీ ఆదేశాలతో పోలీసులు ఈ దుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. అయితే గతంలోగా జరిమానాలు కాకుండా ప్రస్తుతం నేరుగా కోర్టులకు తీసుకెళుతుండడంతో బెల్టు షాపులు భారీగా తగ్గినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అదే సమయంలో గతంలో ఎవరి దగ్గర మద్యం పట్టుకుంటే వారిపై మాత్రమే కేసులు పెట్టేవారు. ఇప్పుడు మాత్రం వారికి మద్యం విక్రయించే షాపుల యజమానులపై కూడా కేసులు నమోదు చేస్తున్నారు. గత నెలలో పోలీసు శాఖ నమోదు చేసిన 135 కేసుల్లో సుమారు 70 వరకు మద్యం షాపుల యజమానులపై నమోదు చేసినవే.

● గ్రామ కమిటీల నియామకం

బెల్టు షాపులను నివారించేందుకు గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయి కమిటీలను ఎక్సైజ్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో సర్పంచి, వీఆర్‌వో, ఎక్సైజ్ ఎస్‌ఐ, డ్వాక్రా సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తుండగా, మండలాల్లో ఎంపీపీ, ఎక్సైజ్ సీఐ, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్‌ఐ, ఎన్‌జీవోలతో ఏర్పాటు చేస్తున్నారు. అలానే డివిజన్ స్థాయిలో ఆర్‌డీవో, ఎక్సైజ్ సూపరింటెండెంట్, డీఎస్పీ, ఎన్‌జీవోలతో కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇక జిల్లా స్థాయిలో కలెక్టర్ నేతృత్వంలో ఎస్పీ, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్, మరికొంత మంది అధికారులతో కలిసి కమిటీ ఏర్పడుతోంది. ఈ కమిటీలు ప్రతి నెలా బెల్టు షాపుల నిర్మూలనపై సమీక్షిస్తూ అవసరమైన చర్యలు చేపడతాయి. కాగా ఎక్కడైనా బెల్టు షాపులు నిర్వహిస్తుంటే ఆ సమాచారాన్ని తమకు చేరవేయాలని అధికారులు సూచిస్తున్నారు.



డీపీసత్రంలో స్వాధీనం చేసుకున్న మద్యం కేసులు (ఫైల్)

● ఎక్సైజ్‌కు తగ్గని ఆదాయం

గత నెల నుంచి కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చింది. నిబంధనల ప్రకారం షాపులు పెట్టేందుకు స్థలం దొరక్క ప్రారంభం కాలేదు. జనావాసాల్లో ఏర్పాటుకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో షాపుల ఏర్పాటు ఆలస్యమవుతూ వచ్చింది. కాగా ఇప్పటికి నెలన్నర గడుస్తున్నా ఇంకా 65 షాపులు, 13 బార్లు ప్రారంభం కాలేదు. ఇవి ప్రారంభమవుతాయా, లేదా అన్నది కూడా అనుమానమేనని అధికారులు చెబుతున్నారు. అయితే ఇన్ని షాపులు, బార్లు ఓపెన్ కాకపోయినా ఆబ్కారీ ఆదాయం ఏమాత్రం తగ్గకపోవడం గమనార్హం. అయితే ఇంతకుముందు చాలా చోట్ల మద్యంలో నీళ్లు కలిపి అమ్మేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అంటున్నారు.

జగన్ ఉన్మాది

- ఆయన్ను ఎన్నికల నుంచి బహిష్కరించాలి
- నుడా చైర్మన్ కోటంరెడ్డి
- నెల్లూరులో వినూత్న నిరసన



తుపాకీతో జగన్ వేషధారి



నిరసన తెలుపుతున్న నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, తదితరులు

నెల్లూరు (ఆంధ్రజ్యోతి) : సాక్షాత్తు ముఖ్యమంత్రినే నడిరోడ్డుపై కాల్చి చంపాలని, ఉరి తీసినా తప్పులేదంటూ ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను చూస్తుంటే ఆయనలోని ఫాక్షనిజం, ఉన్మాదం బయటపడుతోందని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మండిపడ్డారు. రాజ్యాంగ విరుద్ధ వ్యాఖ్యలు చేస్తున్న జగన్‌ను 2019 ఎన్నికలకు అనర్హుడిగా ప్రకటించాలని ఎన్నికల కమిషన్‌ను కోరనున్నట్లు చెప్పారు. జగన్ వ్యాఖ్యలకు నిరసనగా గురువారం నెల్లూరులోని గాంధీబొమ్మ సెంటర్‌లో కోటంరెడ్డి ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమం జరిగింది. టీడీపీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుపాకీ చేతపట్టిన జగన్ వేషధారిపై టమోటాలతో దాడి చేశారు. ఆయన రాష్ట్రంలో ఉండేందుకు అనర్హుడని నినదించారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉండడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యమన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో జగన్, రోజా తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి సరైన బుద్ధి చెబుతారన్నారు. శ్రీధర్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కష్టపడుతున్న ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం సబబు కాదన్నారు. జగన్ నోరు అదుపులో పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ధర్మవరపు సుబ్బారావు, ఆర్కేటి శేషయ్య, పడవల కృష్ణమూర్తి, ఉచ్చి భువనేశ్వరీ ప్రసాద్, మామిడాల మధు, మొయినుద్దీన్, కువ్వారపు బాలాజీ, అంచూరు శ్రీనివాసులునాయుడు, సుధీర్‌నాయుడు, మల్లి తదితరులు పాల్గొన్నారు.

క్యాప్ చిన్నారులకు ఎన్‌ఆర్‌ఐల వితరణ



క్యాప్ చిన్నారులతో ఎన్‌ఆర్‌ఐలు

నెల్లూరు (క్రైం): చైల్డ్ అండ్ పోలీస్ ప్రాజెక్ట్(క్యాప్)లో చదివే 90 మంది చిన్నారులకు ఎన్‌ఆర్‌ఐలు యూనిఫాం వితరణ చేశారు. క్యాప్ వ్యవస్థాపకుడు, కర్నూలు రేంజ్ డీఐజీ రమణకుమార్ మిత్రులు కొప్పు రామారావు, సత్యనారాయణ (యూఎస్‌ఏ), అడ్డగిరి కృష్ణారావు(కాలిఫోర్నియా) మంగళవారం క్యాప్‌ను సందర్శించారు. 90మంది చిన్నారులకు ఒక్కొక్కరికి రెండు జతల వంతున యూనిఫాం పంపిణీ చేయడమేకాక క్యాప్ అభివృద్ధికి రూ.20వేల నగదు అందచేశారు. అలాగే ఈ ఏడాది పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.5వేల చొప్పున నగదు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గూడూరుకు చెందిన శ్రీకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో చిన్నారులకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రమోహన్, శ్రీనివాసరావు, కేర్ టేకర్స్ యుగంధర్, మధుసూదనరావు, గురునాథం, పెనుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు ఆర్డీవోగా ఎవరు?

- డ్వామా పీడీ హరితకు మంత్రి అభయం
- కావలి ఆర్డీవోకు మరో మంత్రి హామీ
- రెవెన్యూలో పెరుగుతున్న ఉత్కంఠ

నెల్లూరురూరల్ : నెల్లూరు ఆర్డీవో ఎవరనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. రెవెన్యూ శాఖలో ఇదే చర్చ సాగుతోంది. ప్రస్తుత ఆర్డీవో కే వెంకటేశ్వర్లు ఈ నెలాఖరుతో పదవీ విరమణ చేయనున్నారు. ఆ పోస్టు కోసం డ్వామా పీడీ హరిత కొంత కాలం నుంచి ఎదురుచూస్తున్నట్లు సమాచారం. కావలి ఆర్డీవోగా పనిచేస్తున్న ఇస్కా భక్తవత్సలరెడ్డి కూడా నెల్లూరు ఆర్డీవో పోస్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. హరితకు నెల్లూరుకు చెందిన ఓ మంత్రి గతంలోనే అభయం ఇచ్చినట్లు ప్రచారం జరుగుతున్నది. భక్తవత్సలరెడ్డి గతంలో నెల్లూరు తహసీల్దారుగా పనిచేసిన అనుభవం ఉంది. దీంతో ఆయననే ఆర్డీవోగా పెట్టాలని సీనియర్ మంత్రి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు భక్తవత్సలరెడ్డిని నియమించేందుకు ఇప్పటికే ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా గతంలోనే ఇచ్చిన అభయాన్ని కాపాడుకునేందుకు మరో మంత్రి డ్వామా పీడీ హరిత కోసం పట్టుబడుతున్నట్లు వినికిడి. ఇద్దరికీ ఇద్దరు మంత్రులు హామీనివ్వడతో నెల్లూరు ఆర్డీవో పోస్టింగ్‌పై ఉత్కంఠ నెలకొంది.

ట్రామాకేర్ తీసుకోరా!?

హైవే పక్కన నిర్మించాల్సిన ట్రామాకేర్ సెంటర్ అడ్రస్ లేకుండా పోయింది. 2007లో ట్రామాకేర్ సెంటర్‌కు నిధులు మంజూరయ్యాయి. అయినా ప్రజాప్రతినిధులు, అధికారుల నిర్లక్ష్యంతో సెంటర్‌కు అనువైన స్థలం చూపకపోవడంతో నేటికీ ఏర్పాటు కాలేదు. - దొరవారిసత్రం

- 2007లోనే సెంటర్ నిర్మాణానికి పునాది
- డీవీసత్రంలో స్థలమున్నా చొరవ చూపని యంత్రాంగం
- నిత్యం రక్తమోడుతున్న రహదారులు
- ఎందరో మృత్యువాత.. మరెందరో క్షతగాత్రులు
- జిల్లా మంత్రులైనా స్పందించాలి



డీవీసత్రంలో హైవే పక్కనే ప్రభుత్వ ఆసుపత్రి

హైవేపై నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలతో సరైన వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు పరుగులు తీయాల్సి వస్తున్నది. ప్రమాద సమయంలో సరైన వైద్యం అందించి ప్రాణాలు కాపాడే ఆసుపత్రులు లేని ప్రాంతం సూళ్లూరుపేట నియోజకవర్గం. గూడూరు నుంచి తడ వరకు 100 కి.మీ జాతీయరహదారితోపాటు నాయుడుపేట నుంచి తిరుపతి బెంగళూరు నగరాలకు వెళ్లే అత్యంత రద్దీ కలిగిన నాయుడుపేట - పూతలపట్టు రహదారి కలిగిన ప్రాంతం. అలాగే విశాలమైన ఆర్‌అండ్‌బీ రోడ్లు ఉన్న ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువే. ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక చికిత్స పొందడం, మెరుగైన వైద్యం కోసం తిరుపతి, నెల్లూరు, చెన్నై నగరాలకు పరుగులు తీస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి అరగంటలో, గంటలో సరైన వైద్యం చేయిస్తే, వారు ప్రాణాలతో బయటపడే అవకాశాలు ఉంటాయి. అయితే వైద్యం అందక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారు. రక్తమోడుతున్న రహదార్లుతో ప్రజల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది.



డీవీసత్రం : కాళికాడు వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం (ఫైల్)


● **ట్రామాకేర్ సెంటర్‌గా..**

రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న వారికి ప్రాణభిక్ష పెట్టే వైద్యశాల ట్రా మాకేర్. ఈ ఆసుపత్రి ఏర్పాటు హైవే పక్కనే పెట్టాలన్న స్థానికుల కోరిక అమలు కావడం లేదు. ట్రామాకేర్ సెంటర్ పై గతంలో పలు పర్యాయాలు ప్రజా ప్రతి నిధులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. 2007లో 4.80 కోట్లతో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. 75 మంది వైద్యబృందంతో కూడిన ఆసుపత్రి ఏర్పాటుకు ఆ నాటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఆసుపత్రిని హైవే పక్కనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అందులో మొదట భవనం నిర్మాణం కోసం 65 లక్షలు మంజూరు చేశారు. అయితే ఆసుపత్రి ఏర్పాటుకు నాయుడుపేట ప్రాంతంలో హైవే పక్కనే స్థలం చూపించలేకపోయారు. దాంతో నిధులు ఖర్చుకాకుండా దుర్వినియోగం అయ్యాయి.

● **డీవీసత్రంలో అనుకూల ప్రదేశం**

దీని ఏర్పాటకుకు దొరవారిసత్రం అనుకూలమైన ప్రదేశం. దొరవారిసత్రంలో హైవేకు ఆనుకోని అనుకూలమైన 5 ఎకరాల స్థలం ఉంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు సమయంలో వైద్యశాఖ కోసంమని 5 ఎకరాలు కేటాయించారు. ఆ స్థలం ఖాళీగానే ఉంది. ఈ ప్రదేశం అటు సూళ్లూరుపేట, ఇటు నాయుడుపేటకు మధ్య ఉంది. ఈ ప్రాంతంలో ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు అనుకూలత కలిగిన ప్రాంతంగా వైద్యశాఖ అధికారులు అబిప్రాయ పడుతున్నారు.

డీవీసత్రం అనుకూలమైన ప్రాంతం



ట్రామాకేర్ సెంటర్ ఏర్పాటుకు హైవేమీద ఉన్న దొరవారిసత్రం చాలా అనుకూలమైనది. ఈ ప్రాంతం కూడ కొంత వెనుకబడి ఉంది. ఇటువంటి ఆసుపత్రి పెడితే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

- దువ్వూరు గోపాల్‌రెడ్డి, సీనియర్ నాయకుడు, మైలాంగం

పాలకులు చొరవ చూపాలి



హైవే పక్కన ప్రభుత్వ స్థలం ట్రామాకేర్ సెంటర్‌ను అనుకూలం. జిల్లా పాలకులు దీని ఏర్పాటుకు చొరవచూపాలి.

- పామంజి శ్రీనివాసులు, ఆసుపత్రి కమిటీ చైర్మన్, దొరవారిసత్రం

ఈ ప్రాంతానికి అవసరం



రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని కాపాడాలంటే అందుకు తగిన వైద్యశాల, నిపుణులు ఉండాలి. ట్రామాకేర్ సెంటర్ ఈ ప్రాంతానికి చాలా అవసరం. అది హైవేలో విశాలమైన స్థలం కలిగిన దొరవారిసత్రం లాంటి ప్రదేశాల్లో పెడితే సెంటర్ పాయింట్‌గా అందుబాటులో ఉంటుంది.

- డాక్టర్ భాస్కర్‌రెడ్డి, దొరవారిసత్రం పీహెచ్‌సీ

మంత్రి దృష్టికి తీసుకువెళతా



ట్రామాకేర్ సెంటర్‌ను ఏర్పాటు చేసేలా మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళతా. ఈ ప్రాంతంలో ట్రామాకేర్ సెంటర్ చాలా అవసరం. దీనిపై జిల్లా నేతలు దృష్టి పెట్టాలి.

- ముప్పాళ్ల విజేత, జడ్పీటీసీ, దొరవారిసత్రం

గ్రామ దేవాలయ సందర్శన

రథయాత్రకు విశేష స్పందన

డక్కిలి: హిందూ వంత పరిరక్షణ కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ దేవాలయ సందర్శన రథయాత్రకు డక్కిలి పల్లెల్లో గురువారం విశేష స్పందన లభించింది. హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు, సమరసతా సేవా ఫౌండేషన్ సౌజన్యంతో జరుగుతున్న గ్రామ దేవాలయాల సందర్శన రథయాత్ర మండలంలోని మిట్టవడ్డిపల్లి, కమ్మపల్లి, ఎస్టీకాలనీ, వెంబులూరు, అంబేద్కర్‌నగర్, రామాపురం, ఎస్టీకాలనీ, డీ వడ్డిపల్లి బీసీ కాలనీ, దేవులపల్లి, దళితవాడ గ్రామాల గుండా సాగింది. హిందూదేవాలయ ప్రతిష్ఠ పీఠం అధిపతి కమలానందభారతి స్వామిజీ రథయాత్ర గ్రామంలోకి వెళ్లగానే జనం పెద్ద ఎత్తున స్వామీజీ వద్దకు చేరుకొని పాదాభివందనం చేశారు. అనంతరం భక్తులకు స్వామీజీ తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకు వచ్చిన ఒక్క రూపాయి ముడుపును భక్తులకు అందచేసి కంకణాలు కట్టారు. ముడుపులు స్వీకరించేందుకు భక్తులు పోటీపడ్డారు.

నాడు నిండి.. నేడు ఎండి...

శ్రీకృష్ణదేవరాయుల పాలనాకాలంలో ఉదయగిరి దుర్గంలో 365 దేవాలయాలు, వాటి ముందు కోనేర్లు నిర్మించారు. ఆయా ఏదో ఒక ఆలయంలో ఉత్సవాలు జరిగేవి. ఉత్సవాలకు అవసరమైన నీటిని ఈ కోనేర్లు సమకూర్చేవి. అప్పటి నుంచి కొన్నేళ్ల క్రితం వరకూ కళకళలాడిన కోనేర్లు ఐదేళ్లుగా ఏర్పడిన కరువు కాటకాలతో ఎండిపోయి కళా విహీనంగా మారాయి.

- ఉదయగిరి

నాడు జలకళతో ఉన్న కోనేరు





నేడు ఎండిన కోనేరు

రాష్ట్ర స్థాయి ఎడ్ల బండి పోటీలు



ఎడ్ల బండి నడుపుతున్న బీద మస్తాన్‌రావు

అల్లూరు: మండల పరిధిలోని ఇస్కపల్లి గ్రామంలో గురువారం రాష్ట్ర స్థాయి ఎడ్ల బండ్ల పోటీలు జరిగాయి. గంగమ్మ మహాకుంభాషేక మహోత్సవంలో భాగంగా ఈ పోటీలను సీఆర్‌డీఏ సభ్యుడు బీద మస్తాన్‌రావు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ ఇస్కపల్లిలో గ్రామీణ వాతావరణానికి దీటుగా ఈ పోటీలలో 22 జతల ఎడ్లు పాల్గొన్నాయన్నారు. మొదటి బహుమతి ప్రకాశం జిల్లా జే.పంగులూరుకు చెందిన పీ అవినాష్‌చౌదరి ఎడ్లు గెలుచుకున్నాయి. బీద రఘురామయ్య 25 వేల నగదు ఈ బహుమతికి సమకూర్చారు. తూర్పుగోదావరి నాయకంపల్లికి చెందిన సిద్ధివినాయక ఎడ్లు రెండో స్థానంలో నిలిచాయి. పాపనబోయిన రత్తయ్య రూ. 20 వేలు, బోగోలు మండలం కప్పరాళ్లతిప్పకు చెందిన పి. చంద్రబాబు ఎడ్లు మూడో స్థానంలో నిలవగా కీర్తిశేషులు చింతం రామలింగయ్య సోదరుడు రూ. 15వేలు, ప్రకాశం జిల్లా జే.పంగులూరు గ్రామానికి చెందిన పీ రాంబాబు ఎడ్లు నాల్గో స్థానంలో నిలవగా పులి శ్రీనివాసులు రూ. 10వేలు, విడవలూరు మండలం గోలుగొండతోపుకు చెందిన అత్తిపాటి రమణయ్య ఎడ్లు ఐదో స్థానంలో నిలవగా బీద మల్లికార్జున రూ. 7,116ల నగదు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న అన్ని జాతుల ఎడ్లకు బీఎంఆర్ ట్రస్టు ద్వారా రూ. 1000ల వంతున ప్రోత్సాహక బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రమణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



రిబ్బన్ కట్ చేస్తున్న బీద మస్తాన్‌రావు

What is 'BHARAT 22' ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?**
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. **Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?**
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. **Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).**
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. **Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).**
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. **Cash Management Bills will have the generic character of which of the following ?**
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. **The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?**
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. **It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?**
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. **Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?**
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. **Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?**
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. **Which categories come under 'priority sector' in banks?**
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. **What is 'BHARAT 22' ? Give details ?**
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. **What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?**
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. **During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?**
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. **Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?**
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. **Government had decided to open six new DRTs at which places ?**
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. **Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?**
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. **Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?**
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. **The term "all-inclusive interest" includes which of the following?**
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. **What is currency of South African?**
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. **Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'standby credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?**
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. **At present in RBI, how many Dy. Governors are working?**
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. **Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?**
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. **Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?**
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. **What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?**
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. **Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?**
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

26. **How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?**
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. **Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?**
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. **What is the current grading pattern of NAAC for accreditation?**
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. **As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?**
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. **Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?**
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. **1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?**
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
1) b	5) b	10) e	16) e	22) b	28) e
2) a	6) a	11) d	17) e	23) b	29) d
3) a	7) a	12) a	18) d	24) b	30) a
4) b	8) e	13) a	19) c	25) e	31) b
		14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 13**
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడెమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటీరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటీరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు

2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ

3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%

4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం

5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం

6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్

7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు

8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం

9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్

10. ఏ వస్త్రానికి ఎఫ్‌బీఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్

11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్

12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్

13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్ల మిశ్రమం
డి) ఏదీకాదు

14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ

15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టీఎన్‌టీ

16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్

17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం

18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు

19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్

20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్

21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు

22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్

23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్

24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్

25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం

27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) కాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్

28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్

29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు

30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్

31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్

32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్

33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు

34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs

35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి వైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్

36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్

37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎథైల్ ఆల్కహాల్

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్

39. సిల్వర్ హాలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది

40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్

41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్‌లో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.

42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్

43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ

44. ఆర్థిఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాప్
సి) సైక్లో హిక్సెన్ డి) సైక్లోనైట్

45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం పాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్

46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా

47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్

48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) క్యాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు

49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి

50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి	
		16) ఎ	25) సి	34) ఎ	43) డి	
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి	
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి	
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ	
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి	
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి	
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి	
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి	

JOBS ఉద్యోగాలు

ఎస్‌జీఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జీఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డీఎన్‌బీ గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్లకు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్లకు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్స్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పీహెచ్‌డీ(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పీడీఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డీసీ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబీబీఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా(మేనేజ్‌మెంట్) / ఎంబీఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

విపత్తులపై అవగాహన సదస్సు

కొడవలూరు: మండలంలోని శివపురం పాఠశాలలో విద్యార్థులకు సొసైటీ ఫర్ నేషనల్ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలెప్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తులపై గురువారం అవగాహన సదస్సు జరిగింది. ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కొవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు.విపత్తుల సంభవించినప్పుడు అంటు వ్యాధులు ప్రభలకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పాము, నిచ్చెన ఆట రూపంలో విపత్తులను ఎలా ఎదుర్కొవాలో విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీతారాములుకు 108 కలశాల అభిషేకం



సీతారాముల విగ్రహాలకు అభిషేకం చేస్తున్న అర్చకులు

కోవూరు: శ్రీ వీరాంజనేయస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని వైభవంగా గురువారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పూజలు చేశారు. 108 కలశాలల్లో నీరు నింపి అభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు జనార్ధనం నాగరాజాచార్యులు, శ్రీకాంతాచార్యులు, గిరి, జయప్రకాష్, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

గ్రామదేవతల విగ్రహాలు ఊరేగింపు



ఉత్సవమూర్తుల ఊరేగింపు

ఇందుకూరుపేట :ఇందుకూరుపేట గ్రామ దేవతలైన అక్కచెల్లెలు ఇందుకూరమ్మ, దేశమ్మ విగ్రహాలకు గురువారం ఊరేగింపు నిర్వహించారు. ఆలయంలో నూతన ఉత్సవ మూర్తులను తయారు చేయించి విశేష పూజలను నిర్వహించారు. శుక్రవారం చర ప్రతిష్ట కార్యక్రమాలు శుక్రవారం జరుగుతున్న నేపథ్యంలో ఈ ఉత్సవ మూర్తులను విశేష పూజలతో, అలంకారాలతో గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శుక్రవారం ప్రతిష్ట కార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఛైర్మన్ మూర్తి తెలిపారు.

వైభవంగా అఖండ దీపారాధన

ఇందుకూరుపేట : కొత్తూరు పంచాయతీ చట్టివారి కండ్రిగలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో విష్వక్సేన ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అఖండ దీపారాధన, నామ సంకీర్తన, ఆరాధనోత్సవాలను లలితా మహేశ్వరి ఆశ్రమ పీఠాధిపతులు రామాయణం మహేష్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సమరసత ఏర్పాటు చేయగా, అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

గృహనిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకోండి

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద అర్హులైన పేదలు గృహనిర్మాణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సుజాత గ్రామసభల్లో పేదలకు తెలియజేశారు. మండలంలోని పలు గ్రామాలలో గురువారం నిర్వహించిన గ్రామసభల్లో గృహనిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన పేదల వద్ద నిర్మాణాలకోసం దరఖాస్తులు స్వీకరించారు. కట్టుబడిపాళెం, చెల్లాయపాళెం, కాళయకాగొల్లు గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎంపీడీవో సుజాతకు పీఎంఏవై గృహనిర్మాణాలకు 250కిపైగా దరఖాస్తులు సమర్పించుకున్నారు. ఈసందర్భంగా ఆమె లబ్ధిదారులకు పీఎంఏవై కింద గృహాలు లబ్ధి అర్హతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ గ్రామ సభల్లో ఆరైలు, వ్యవసాయాధికారి నీరజ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడి నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న ఎంపీడీవో సుజాత

అధికారులే అన్యాయం చేస్తున్నారు..

● గిరిజనుల ఇళ్లను పరిశీలించిన నాయకులు

బుచ్చిరెడ్డిపాళెం : గిరిజనులకు మౌలిక వసతులు కల్పించాల్సిన అధికారులే అన్యాయం చేస్తున్నారని యానాదుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఆరోపించారు. బుచ్చిరెడ్డిపాళెంలోని మలిదేవి సమీపంలో అసౌకర్యాల నడుమ నివాసం ఉంటున్న గిరిజనుల ఇళ్లను గురువారం సాయంత్రం యానాదుల సంక్షేమ సంఘం నాయకులతోపాటు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ 30ఏళ్లుగా నివాసముంటున్న గిరిజనులకు అన్యాయం జరిగేలా పంచాయితీ అధికారులు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. పలువురు గిరిజనులకు చెందిన గుడిసెలను పంచాయితీ వారు తొలగించడం పట్ల వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్న అరాకొర ఇళ్లలో నివాసం ఉంటున్న గిరిజనులు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారన్నారు. పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్‌లో చెత్తను కాలుస్తుండడంతో పొగలు కమ్ముకుని గిరిజనులు అక్కడ నివాసముండలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. మలిదేవికి సమీపంలో ఉంటున్న గిరిజనులకు సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గుడిసెల వద్దనే మురుగునీరు ప్రవహిస్తున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని వారు ప్రశ్నించారు. ఇక్కడి గిరిజనులకు భద్రత కల్పిస్తూ వారికి వసతులు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యానాదుల సంక్షేమ సంఘం అధికారి జ్యోత్స్న, సంక్షేమ సంఘం నాయకులు దశరధరామయ్య, పెంచలయ్య, సుబ్బారావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్న అధికారిణి జ్యోత్స్న, నాయకులు

‘ఇంటింటికీ తెలుగుదేశం’ జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి



ఇందుకూరుపేట: మాట్లాడుతున్న టీడీపీ నేతలు

కోవూరు: సెప్టెంబరు 1 నుంచి నిర్వహించతలపెట్టిన ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆ పార్టీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి కోరారు. టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్ని ప్రచారం చేయాల్సిందిగా ఆయన కార్యకర్తల్ని కోరారు. క్షేత్రస్థాయి నుంచి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెనుమల్లి శ్రీహరిరెడ్డి అధ్యక్షత వహించిన సమావేశంలో నాయకులు ఏలూరుకృష్ణయ్య, సూరిశెట్టి శ్రీనివాసులు, దారా విజయబాబు, మురళీకృష్ణారెడ్డి, పాలూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట :ఇందుకూరుపేట మండలంలో తెలుగుదేశం పార్టీ విస్తృతంగా గ్రామ సభలు నిర్వహిస్తోంది. ఆ పార్టీ మండల అధ్యక్షుడు రావెళ్ల వీరేంద్రచౌదరి ఆధ్వర్యంలో గురువారం ప్రతి పంచాయతీలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో పార్టీ చేపట్టాల్సిన కార్యక్రమాలను, ఎన్నికల సమయం సమీపంలో ఉన్నందు వలన అభివృద్ధి పనులను ప్రజల దృష్టికి తీసుకుపోవటం, ప్రతిపక్ష నేతల విమర్శలను గ్రామ స్థాయిలో తిప్పికొట్టి ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పాలని ఆయన పిలుపునిచ్చారు. 20 పంచాయతీలలో ఆయా గ్రామ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కొమరికలో రుషేంద్ర ఆధ్వర్యంలో పార్టీ సమావేశాలు నిర్వహించారు.

లక్ష్మమ్మ సేవలు మరపురానివి

● సంతాప సభలో వ్యవసాయ కార్మిక సంఘం నేతలు

కొడవలూరు:మండలంలోని యల్లాయపాళెం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకురాలు నందిపోగు లక్ష్మమ్మకు గురువారం సంతాప సభ జరిగింది.ఈ సంతాప సభలో సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలా సంతాప సభలు జరుపుకోవడం కమ్యునిస్టులకు ఒక సంస్కృతని తెలిపారు. కమ్యునిస్టు ఉద్యమకారులకు నందిపోగు లక్ష్మమ్మ భోజన వసతి కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు.అంతేకాకుండా కార్యకర్తలు పలు ఇబ్బందులతో అర్ధరాత్రి ఇంటికి వచ్చినా వారి బాగోగులు చూసేవారని అన్నారు. ఆమె బిడ్డలు కమ్యునిస్టు పార్టీలో ఉండడం గర్వకారణమని అన్నారు. అంతేకాకుండా ఆమె అనేక కమ్యునిస్టు ఉద్యమాలలో పాల్గొన్నారని ఆమె లేని లోటు తీర్చలేనిదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రమణయ్య, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోలగట్ల రమేష్, సీపీఐ గ్రామ కార్యదర్శి నందిపోగు రమేష్, డీవైఎఫ్ఐ నాయకుడు వడ్లపూడి నరసయ్య పాల్గొన్నారు.



సంతాపసభలో మాట్లాడుతున్న కార్మిక సంఘం నేతలు

ట్రాక్టరు ఢీ కొని వృద్ధుడి మృతి

కోవూరు: ఇనమడుగు రోడ్డు కూడలిలో గురువారం రోడ్డు దాటుతుండగా ట్రాక్టరు ఢీ కొనడంతో ఓ వృద్ధుడు మృతిచెందాడు. విడవలూరు మండల పరిధిలోని ఊటుకూరు గ్రామానికి చెందిన పాలూరు రఘురామయ్య (65) యాచకుడిగా జీవిస్తున్నాడు. ఇనమడుగు రోడ్డు కూడలిలోనే ఇంటి నుంచి అలిగి వచ్చి కాలం గడుపుతున్నాడు. ఈ క్రమంలో గురువారం ఆయన రోడ్డు దాటుతుండగా ట్రాక్టరు ఢీ కొనడంతో మృతిచెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్సై వెంకటరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.



ట్రాక్టరు కింద పడి మృతి చెందిన రఘురామయ్య

లారీ టైర్లు మాయం

ఓజిలి: రాచపాళెంకు సమీపంలో నాయుడుపేటకు చెందిన లారీ టైర్లు చోరీకి గురైన సంఘటన గురువారం జరిగింది. నాయుడుపేటకు చెందిన సుధాకర్‌నాయుడు లారీ నాయుడుపేటలో బుధవారం రాత్రి చోరికి గురైంది. చోరీ చేసిన లారీని గుర్తుతెలియని వ్యక్తులు ఓజిలి మండలం రాచపాళెం రోడ్డు వద్దకు తీసుకెళ్లి టైర్లు చోరీ చేసి తీసుకెళ్లారు. మొత్తం టైర్లు, బ్యాటరీ, జాకీ, టేపు రికార్డు వంటి వస్తువులు తరలించుకెళ్లారు. వీటి విలువ 1.80 లక్షలు ఉంటుందని బాధితులు లబోదిబోమన్నారు. కాగా.. ఈ సంఘటనపై ఓజిలి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందలేదు. గతంలో ఇలాంటి సంఘటనలే 10 వరకు నమోదు కాగా వీటిపై ఎలాంటి పురోగతి లేకపోవడంతోపాటు సకాలంలో లారీలు కూడా అప్పగించని కారణంగానే ఫిర్యాదులు చేయలేదని బాధితులు అన్నారు.

కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలి

ఉదయగిరి: అంగన్‌వాడీ కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని సీడీపీవో ఈశ్వర్‌రాణి సూచించారు. గురువారం స్థానిక సీడీపీవో కార్యాలయంలో ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హాజరు నూరు శాతం పెంచాలని, రికార్డులు సక్రమంగా నిర్వహించాలని తెలియచేశారు. అనంతరం కార్యకర్తలు, ఆయాలకు రెండు చీరల చొప్పున యూనిఫాం, రికార్డులను పంపిణీ చేశారు. పెద్దిరెడ్డిపల్లి-2 సెక్టార్‌కు గురువర్ధని, రామానాయుడుపల్లి సెక్టార్‌కు భాగ్యలక్ష్మిలు ఇన్‌చార్జి సూపర్‌వైజర్లుగా నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కోటేశ్వరి, పద్మజ తదితరులున్నారు.

బంద్‌తో మూతపడిన పాఠశాలలు



విద్యార్థులను ఇళ్లకు పంపుతున్న ఎస్ఎఫ్ఐ నేతలు



ఆదర్శ పాఠశాల వద్ద నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఉదయగిరి: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని ఊసే ఎత్తడం లేదన్నారు. ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు 2012లో పెంచిన మెస్ చార్జీలను నేటికీ అందచేయలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచకపోవడం దారుణమని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కల్యాణ్, మౌలాలీ, వెంకటేశ్వర్లు, ప్రతాప్ పాల్గొన్నారు.

సీతారామపురం: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మండలంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యనందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందని, రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం విరమించుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు నాగరాజు, స్థానిక నాయకులు శ్రీను, ప్రభాకర్, నవీన్, వేణుగోపాల్, రామకృష్ణారెడ్డి, సికందర్, బాషా తదితరులున్నారు.

నేడు విద్యా సంస్థల బంద్

ఉదయగిరి రూరల్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌తో శుక్రవారం ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ జిల్లా ఉపాధ్యక్షుడు సిసింద్రీ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ బంద్‌లో అనుబంధ, విద్యార్థి సంఘాల నాయకులు జయప్రదం చేయాలని కోరారు.

పసుపు దోషులను అరెస్టు చేయాలి

ఉదయగిరి: పసుపు దందాలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం డివిజన్ నాయకుడు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం పసుపు దోపిడీకి దారితీసిందన్నారు. బాధ్యులను అరెస్టు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, లేకుంటే ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, బాలాజీ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం డివిజన్ నాయకుడు కాకు వెంకటయ్య

● ఇంటర్వ్యూ



ప్రతి పంచాయతీలో ఘన వ్యర్థాల నిర్వహణ

వీరాస్వామి, ఎంపీడీవో

?. పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నారా.

!. ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ప్రతి పంచాయతీలో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్ ఏర్పాటు చేస్తున్నాం.

?. వీటి నిర్వహణ బాధ్యత ఎవరిది

!. గ్రామ సర్పంచ్ వాటి నిర్వహణ బాధ్యత స్వీకరించి పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలి.

?. మరుగుదొడ్ల బిల్లులు చెల్లిస్తున్నారా.

!. మంజూరైన మరుగుదొడ్డి నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి బిల్లులు చెల్లిస్తున్నాం.

?. మండలంలో ఎన్ని మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయింది

!. ఆర్‌డబ్ల్యూఎస్ పథకం కింద 1,717, ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 1,231 మరుగుదొడ్లు పూర్తయ్యాయి.

- ఉదయగిరి

అంగన్‌వాడీ చిన్నారులకు ఎమ్మార్ టీకా

ఉదయగిరి: పట్టణంలోని ఎస్సీ, ఇందిరానగర్ బీసీ కాలనీలతోపాటు స్టేట్‌పేట, కోళ్లవీధి, యూనియన్‌రోడ్డు, గడ్డంవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ అక్బర్‌బాషా మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులకు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ టీకా వేయించడంతోపాటు తట్టు, దద్దుర్ల వ్యాధులకు గురికాకుండా చూడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులున్నారు.

పుడమి తల్లికి.. పసుపు తోరణం!



ఉదయగిరి సబ్ డివిజన్‌లో ఈ ఏడాది పొద్దుతిరుగుడు అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. ఏ పల్లె చూసినా పుడమితల్లికి పసుపుతోరణం కట్టినట్లు అందాలను కురిపిస్తుంది. రహదారుల వెంట పసుపుమయమైన పొలాలు చూసి పలువురు ఫొటోలు తీసుకుంటున్నారు.

- ఉదయగిరి రూరల్

పశువులకు టీకాలు వేయించండి

వింజమూరు: టీకాలు వేయించి పశువులను కాపాడుకోవాలని పశు వైద్యాధికారి కె.కోటేశ్వరరావు రైతులను కోరారు. గురువారం నల్లగొండ్ల గ్రామంలో నిర్వహించిన పశు వైద్యశిబిరంలో రైతులకు పలు సూచనలు అందచేశారు. పశువుల ఆరోగ్యాన్ని అనుక్షణం గమనిస్తూ ముందుజాగ్రత్తగా ప్రభుత్వం అందించిన అన్నిరకాల టీకాలను వేయించాలన్నారు. శిబిరంలో సుమారు 400 పశువులకు గొంతువాపు టీకాలు వేశారు. 20 పశువులకు సాధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్.సరస్వతి, పశు వైద్యసిబ్బంది రియాజ్, మాలకొండయ్య, పెంచలరావు, మహేంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సు కోసమే కమిటీలు



మాట్లాడుతున్న కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు

సీతారామపురం: రైతు శ్రేయస్సు కోసమే కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైతు సంఘం సేవా సమితి కమిటీ అధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారావు పేర్కొన్నారు. ఆయన గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వాలు ఆదినుంచి రైతు సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. ప్రభుత్వం, రైతుల మధ్య సంబంధాన్ని కొనసాగించేందుకు వీలుగా పార్టీలు, కులమతాలకతీతంగా అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా రైతు సంక్షేమం కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం మండల రైతు సంక్షేమ సేవా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎం.పెదరామయ్య(చిన్నాగంపల్లి), ఉపాధ్యక్షుడుగా వై.సుబ్బారావు(నాగరాజుపల్లి) ప్రధాన కార్యదర్శి భూమన నాగిరెడ్డి(సీతారామపురం) కార్యదర్శిగా ఎస్.వెంకటేశ్వర్‌రాజు(గుండుపల్లి), సింగాల వెంకటేశ్వర్లు(పండ్రంగి)తోపాటు మరో 11 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి



కార్యకర్తలకు సూచనలిస్తున్న సీడీపీవో విజయలక్ష్మి

వింజమూరు: స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా వుంచాలని సీడీపీవో కె.విజయలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు సమావేశంలో ఆమె మాట్లాడుతూ కార్యకర్తలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తప్పక కేంద్రాలను నిర్వహించాలన్నారు. సెల్‌ఫోన్‌లను తమ వద్దే ఉంచుకోవాలన్నారు. అనంతరం కార్యకర్తలకు యూనిఫాం, టవళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు వీరనారాయణమ్మ, పద్మజ, ప్రమీల, సుజమ్మ, నాగేశ్వరి, వింజమూరు, దుత్తలూరు, కలిగిరి, కొండాపురం మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరం

ఉదయగిరి రూరల్: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తే అంటువ్యాధులకు దూరంగా ఉండవచ్చని ఈవోపీఆర్డీ కళాధర్ తెలిపారు. ఆయన గురువారం మండల పరిధిలోని దాసరిపల్లి పంచాయతీలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని మురుగు కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించారు. తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించడంతోపాటు చేతిపంపుల వద్ద శుభ్రం చేశారు. మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమలుకుట్టకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత సీజన్‌లో సంభవించే వ్యాధులపై అవగాహన కల్పించారు. పంచాయతీ కార్యదర్శి శేఖర్, మాజీ సర్పంచ్ సయ్యద్ షాజాన్ పాల్గొన్నారు.

నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

ఉదయగిరి రూరల్: సిమెంట్ రోడ్ల నిర్మాణాల్లో నాణ్యతకు తిలోదకాలిస్తే చర్యలు తీసుకోవడంతోపాటు, బిల్లులు నిలిపివేస్తామని పంచాయతీరాజ్ డీఈ జాన్సన్ హెచ్చరించారు. ఆయన గురువారం గడినరవ, సున్నంవారి చింతల గ్రామాల్లో సిమెంట్‌రోడ్ల పనులను పరిశీలించారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి గాయాలు

ఉదయగిరి రూరల్: వెంగళరావు నగర్‌కు చెందిన సలీం గురువారం బైక్‌పై గండిపాళెం వెళుతుండగా వాహనం అదుపుతప్పింది. దీంతో తీవ్రంగా గాయపడిన అతనిని స్థానికులు ఉదయగిరిలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

పక్కా గృహాల కోసం గ్రామసభలు


ఉదయగిరి రూరల్: దాసరిపల్లి, గండిపాళెం, పుల్లాయపల్లి, గన్నేపల్లి పంచాయతీలో గురువారం ఎన్టీఆర్, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన పథకం కింద పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించారు. సర్వేలో రూపొందించిన జాబితా వివరాలను గ్రామసభలో అధికారులు చదివి వినిపించారు. ప్రభుత్వం నిర్దేశించిన 13 అంశాలు ఎవరికైనా వర్తిస్తే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరాస్వామి, తహసీల్దారు వెంకటసునీల్, వ్యవసాయాధికారి జహీర్, ఈవోపీఆర్డీ కళాధర్, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, కరీముల్లా, అమర్‌నాథ్‌రెడ్డి, నాగూర్‌బీ తదితరులున్నారు.

సీతారామపురం: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద పక్కాగృహాల లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్ సర్పంచ్ లక్ష్మీనారాయణమ్మ, కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

చెన్నకేశవాలయంలో పూజలు

వింజమూరు: స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త జి.వెంకటరమణారెడ్డి గురువారం తెలిపారు. ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు

దినఫలాలు



అదృష్టసంఖ్యలు: 2, 6



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పించన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

చుక్కల భూమి

ఇక పక్కాగా...

- 3.7 లక్షల ఎకరాలు క్రమబద్ధీకరణ
- మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి
- కలెక్టర్ రేవు ముత్యాలరాజు వెల్లడి



విలేఖరులతో మాట్లాడుతున్న కలెక్టర్ ముత్యాలరాజు, పక్కన జేసీ ఇంతియాజ్

నెల్లూరు (కలెక్టరేట్) : జిల్లాలో ఉన్న 3.70 లక్షల ఎకరాల చుక్కల భూములను క్రమబద్ధీకరిస్తున్నట్లు కలెక్టర్ రేవు ముత్యాలరాజు చెప్పారు. గురువారం కలెక్టర్ బంగ్లాలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలో అన్ని రకాల భూములు 31.98 లక్షల ఎకరాలు ఉన్నాయని చెప్పారు. చుక్కల భూమి అంటే రెవెన్యూ రికార్డులలో కొన్నేళ్లుగా ఆ భూమి ఎవరిదో తెలపకుండా చుక్కలు పెట్టడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ భూములను ఇటీవల వర్గీకరించి నిబంధనల ప్రకారం 2017, మే 1 నాటికి 12 సంవత్సరాలు, ఆ పైబడి స్వాధీనంలో ఉన్న లబ్ధిదారుడికి క్రమబద్ధీకరణ చేసేందుకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాలో తెలుగుగంగ, సోమశిల ప్రాజెక్టు కాలువల నిర్మాణాలు చుక్కల భూముల వల్ల పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న లెక్కల ప్రకారం 1 లక్షా 31వేల 603 ఎకరాలు క్రమబద్ధీకరణ చేసేందుకు అవకాశం ఉందన్నారు. గుర్తించిన చుక్కల భూములను రెండు ఫారంల లో నమోదు చేశామన్నారు. ఫారం ఒకటిలో ఎవరికీ చెందని చుక్కల భూమి 45,560 ఎకరాలు, రెండులో అసైన్డ్ చేసిన భూమి 10,208 ఎకరాలు ఉందన్నారు. ఈ భూములను ప్రభుత్వ భూములుగా గుర్తిస్తామని చెప్పారు. క్రమ బద్ధీకరణ కోసం ఆ భూమికి సంబంధించిన గుర్తింపు పత్రాలతో లబ్ధి దారు మీ-సేవ కేంద్రంలో దరఖాస్తు చేసు కోవాలన్నారు. ఈ దరఖాస్తులు సంబంధిత తహసీల్దారు లాగిన్‌లోకి వస్తుందన్నారు. సదరు దరఖాస్తులను పరిశీలించేందుకు తన (కలెక్టర్) అధ్యక్షతన ఏర్పాటైన కమిటీలో సభ్యులుగా జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు ఉంటారని తెలిపారు.

వంద గజాల వరకు క్రమబద్ధీకరణ

జేసీ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ వంద గజాల స్థలం కలిగిన లబ్ధిదారులు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు తెలిపారు. 2014, జనవరి ఒకటికి ముందు తమ ఆధీనంలో ఉండి స్థలం అనుభవిస్తున్న లబ్ధిదారులకు క్రమబద్ధీకరణకు తగిన ఆధారాలు జత చేయాలన్నారు. ఈ ప్రక్రియ 120 రోజులలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకొంటామన్నారు.

అడంగల్, ఈసీలను పరిశీలిస్తాం

చుక్కల భూమి క్రమబద్ధీకరణ అంశమై ఈసీ, 1బీ, అడంగల్, రిజిస్ట్రేషన్ ఆఫ్ హోల్డింగ్ తదితరాలన పరిశీలించడం జరుగుతుందన్నారు. చుక్కల భూమి ఎవరి ఆధీనంలో ఉందో ఆ వ్యక్తి, రైతు మీసేవ ద్వారా ఫారం-3లో క్లయిమ్ నమోదు చేయాలన్నారు.

డిసెంబరులోగా ప్యూరిఫికేషన్

డిసెంబరు 31లోగా భూ రికార్డుల ప్యూరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని కలెక్టర్ చెప్పా రు. తాము గుర్తించిన పది లక్ష ల తప్పులలో ఎక్కువగా పేర్లు, ఇతర అంశాలే ఉన్నాయన్నారు. 46 మండలాల్లో రెండేసి గ్రామాల వంతున తీసుకొని ప్యూరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.

పసుపు వ్యవహారంలో చర్యలు

పసుపు వ్యవహారంలో ప్రభుత్వ ఉద్యోగులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. స్థానిక నాయకులపైనా కేసులు పెట్టామన్న ఆయన పసుపు నాణ్యతపై పరిశీలనకు మార్కెఫెడ్‌కు సిఫార్సు చేశామన్నారు. 550 మంది రైతులకు చెల్లింపులు జరపాలని మార్కెఫెడ్ అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

న్యాయపాలనలో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (వేదాయపాళెం) : 2017-18 సంవత్సరానికి గాను జిల్లాలో ఉన్న బీసీ కులాలకు చెందిన న్యాయ పట్టభద్రులకు న్యాయ పరిపాలనలో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసారెడ్డి తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకో వచ్చని తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు ఈనెల 16వ తేదీ నుంచి 31వ తేదీల లోపు జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించి ఈ 31వ తేదీ లోపు కార్యాలయంలో సమర్పించాలని వెల్లడించారు. దీనితో పాటు డిగ్రీ, పీజీతో పాటు న్యాయ శాస్త్రంలో పట్టభద్రులు అయిన ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్న పత్రాలు, బ్యాంకు ఖాతా, ఫొటోలు అందజేయాలని తెలియజేశారు.

మొండి బకాయిల వసూళ్లకు

రికవరీ క్యాంపులు

నెల్లూరు(కలెక్టరేట్) : పొదుపు సంఘాల నుంచి బ్యాంకు లింకేజీ మొండి బకాయిలను రాబట్టడానికి రికవరీ క్యాంపులను డీఆర్ డీఏ ప్రారంభించింది. పదేళ్ల నుంచి రూ.96 కోట్ల బ్యాంకు లింకేజీ రుణ బకాయిలు ఉన్నాయి. గతంలో ఈ బకాయిలను రాబట్టడానికి ఎవరూ ప్రయత్రం చేయలేదు. డీఆర్‌డీఏ పీడీ గా బాధ్యతలు స్వీకరించిన లావణ్యవేణి బ్యాంకు లింకేజీ మొండిబకాయి రుణాల రికవరీకి ఏడాది క్రితం శ్రీకారం చుట్టారు. రూ.69 కోట్ల మొండి బకాయిలను రాబట్ట గలిగారు. ఇంకా రూ.27 కోట్ల బకాయిలు ఉన్నాయి. ఈ మొండి బకాయిలను రాబట్టడానికి మరో ప్రయత్నం తాజాగా ప్రారంభం కానుంది.

నేటి బకాయిల రికవరీ క్యాంపు

గురువారం నుంచి మొండి బకాయిలను రాబట్టడానికి బ్యాంకు అధికారులతో కలిసి డీఆర్‌డీఏ అధికారులు క్యాంపు నిర్వహిస్తారు. ఈ క్యాంపులో బ్యాంకు మేనేజర్లు, డీఆర్‌డీఏ సీసీలు, ఏపీఎంలు పాల్గొననున్నారు.

పాత బకాయిలు చెల్లిస్తే కొత్త రుణాలు

పాత బకాయిలు చెల్లిస్తే కొత్త రుణాలు మంజూరు చేయడానికి డీఆర్‌డీఏ అధికారులు చర్యలు తీసుకొంటున్నారు. గత సంవత్సరాల్లో బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకొన్న వారు రుణాలు సక్రమంగా చెల్లించి ఉంటే చెల్లించినంత మొత్తాన్ని తిరిగి రుణంగా ఇవ్వనున్నారు.

రికవరీకి ముమ్మర యత్నం

పదేళ్లనుంచి పొదుపు సంఘాల నుంచి రావాల్సిన మొండి బకాయిలను రాబట్టడానికి రికవరీ క్యాంపు నిర్వహిస్తాం. పొదుపు మహిళలలో అవగాహన కల్పించి మొండి బకాయిలను రాబడుతున్నాం. బకాయిలు చెల్లించిన వారికి కొత్త రుణాలను బ్యాంకు మేనేజర్లతో మాట్లాడి ఇప్పించే ఏర్పాట్లు చేస్తున్నాం.

-లావణ్యవేణి, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ

నేడు ఆవుల గోవర్ధన్ రాక

నెల్లూరు(స్టౌన్‌హౌస్‌పేట) : కేంద్ర కార్మికశాఖ కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ ఆవుల గోవర్ధన్ శుక్రవారం జిల్లాలో పర్యటిస్తారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సమాధి శ్రీనివాస యాదవ్ తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన ఉదయం సింహపురి ఎక్స్‌ప్రెస్‌లో నెల్లూరుకు చేరుకుని కృష్ణపట్నంపోర్టులోని పారిశ్రామిక ప్రాంతాల్లో పర్యటిస్తారని వివరించారు. అక్కడి కార్మికుల సమస్యలు తెలుసుకుంటారని వివరించారు. కార్మికులకు అందుతున్న సేవల గురించి తెలుసుకుని పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారని వివరించారు. ముఖ్యంగా వేతనాల విషయంపై కార్మికులతో చర్చిస్తారని తెలియజేశారు.

14 నుంచి జిల్లా యోగా పోటీలు

నెల్లూరు, (క్యాంపస్) : జిల్లా స్థాయి యోగా పోటీలు ఈ నెల 14 నుంచి నిర్వహిస్తున్నామని యోగా అసోసియేషన్ ఆఫ్ నెల్లూరు కార్యదర్శి వీఎస్ సెల్వమ్ తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఎనిమిది ఏళ్ల వయస్సు పైబడిన వారికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు వయస్సు ధ్రువీకరణ పత్రంతో హాజరుకావాలని కోరారు. ఈ పోటీలలో ప్రతిభ చాటిన వారు సెప్టెంబర్‌లో తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,773
సవర (8 గ్రాములు)	-	22,184
వెండి కిలో ధర	-	42,200
వెండి గ్రాము ధర	-	42.20

చికెన్ ధరలు



వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	83
లేయర్	77
స్కిన్ చికెన్	137
స్కిన్‌లెస్ చికెన్	162
లేయర్ మాంసం	130

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	88
లేయర్ లైవ్	79
స్కిన్ చికెన్	146
స్కిన్‌లెస్	170
లేయర్	134

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: 1200 రూపాయల నుంచి 2200 వరకు

పండ్లు: 800 రూపాయల నుంచి 1200 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	6.283 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	------------
అవుట్‌ఫ్లో :	200 క్యూసెక్కులు
ఆవిరి :	54 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువృత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి




మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్



యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST

నెల్లూరీయుల ప్రోత్సాహం మరువలేనిది

● ఎక్కడా ఇంత ఆదరణ లభించలేదు

● సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల మనోగతం

నెల్లూరు (క్యాంపస్): నెల్లూరు వీఆర్సీలో జరుగుతున్న జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు హాజరైన నాయకులను, కోచ్‌లను,క్రీడాకారులను ఆంధ్రజ్యోతి పలుకరించింది. వారేమన్నారో.. వారి మాటల్లోనే తెలుసు కుందాం.

ఇంతటి ఆదరణ ఎక్కడా చూడలేదు..



నెల్లూరులో జాతీయ స్థాయి క్రీడలు నిర్వహించాలంటే మొదట ఆలోచించాం. అయితే ఇప్పుడు ఈ క్రీడలు జరుగుతున్న తీరును చూస్తుంటే ఆశ్చర్యపోతున్నాం. ఎలాంటి లోపాలు లేకుండా అన్నివసతులతో జాతీయ క్రీడలను నిర్వహించడం అభినందనీయం.ఈ క్రీడ పట్ల నెల్లూరీయులు చూపుతున్న ఆదరణ మరెక్కడా చూడలేదు.

- వెంకటేశ్వర్లు, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి

చక్కగా ఏర్పాట్లు చేశారు



జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం సామాన్య విషయం కాదు. ఇతర రాష్ట్రాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులకు వసతి, భోజనం ఏర్పాట్లు చేయడం కష్టతరం. నెల్లూరులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చకకటి ఏర్పాట్లు చేసి, ఈ పోటీలను నిర్వహించడం అభినందనీయం.

- ప్రవీణ్ అనోకర్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సీఈవో

ఒలింపిక్‌లో భారత్ పతకాలు సాధిస్తుంది



ఈ పోటీల్లో క్రీడాకారులను చూస్తుంటే రాబోయే రోజుల్లో జరిగే ఒలింపిక్ క్రీడల్లో అధిక మెడల్స్ భారతదేశం క్రీడాకారులే సాధిస్తారనిపిస్తుంది. వందల మంది సాఫ్ట్ బాల్ క్రీడపై ఆసక్తి చూపడం ఆనందకరం. వీరికి మంచి శిక్షణ ఇస్తే ఖచ్చితంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించగలరు.

- సన్నీసుల్తానా, ఫోనీ ఫెడరేషన్ సింగపూర్ అడ్మినిస్ట్రేటర్

నూతనోత్సాహం కలుగుతోంది



జాతీయ స్థాయి నెల్లూరులో ఇంత కోలాహలంగా జరగడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది. సాఫ్ట్‌బాల్ క్రీడకు ఇంత ఆదరణ లభించడం చూస్తుంటే నూతనోత్సాహం కలుగుతోంది.

- రాధిక, అంతర్జాతీయ క్రీడాకారిణి

నెల్లూరులో పుట్టడం గర్వంగా ఉంది



మన జిల్లాలో జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలు జరగడం, ఇతర రాష్ట్రాల క్రీడాకారులు మన జిల్లాకు వచ్చి ఇక్కడ ఏర్పాట్లు, పోటీల నిర్వహణపై గొప్పగా చెప్పుకోవడం ఆనందంగా ఉంది. నెల్లూరులో జన్మించినందుకు ఎంతో గర్వపడుతున్నాను.

- భువి, అంతర్జాతీయ క్రీడాకారిణి

ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తున్నాం



జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలను ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నాం. ఈ పోటీల నిర్వాహణకు కార్పొరేటర్ రంగమయూర్ రెడ్డి పూర్తి సహకారం అందించారు. ఈ పోటీలను క్రీడాకారులు ఎప్పటికీ గుర్తు పెట్టుకోవాలన్నదే మా కోరిక.

- రవికుమార్, టోర్నమెంట్ నిర్వాహకుడు



సాఫ్ట్‌బాల్‌లో తలపడుతున్న జట్లు



క్రీడాకారుల కేరింత



పోటీలు తిలకిస్తున్న తోటి క్రీడాకారులు

● అండర్ -10, అండర్ - 12 విభాగాల్లో..

● నృత్యాలతో దుమ్మురేపిన క్రీడాకారులు

● నేడే సాఫ్ట్‌బాల్ పోటీల ముగింపు

ఫైనల్స్‌కు ఆంధ్రా జట్లు


నెల్లూరు (క్యాంపస్) : ఏడో జాతీయ మినీ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో అండర్ -10, అండర్ - 12 విభాగాల్లో ఆంధ్రా బాలుర, బాలికల జట్లు ఫైనల్స్‌కు చేరాయి. ఈ పోటీల్లో మొదట నుంచి ఆంధ్రా జట్లు ఓటమి ఎరగకుండా తుది సమరానికి చేరుకున్నాయి. శుక్రవారం జరిగే ఫైనల్ మ్యాచ్‌ల్లో ఆంధ్రా జట్లు తలపడనున్నాయి.

ఎక్కడా తప్పులు లేకుండా.. : క్వార్టర్ ఫైనల్స్ వరకు సత్తా చాటి సెమీ ఫైనల్స్‌కు చేరిన ఆంధ్రా జట్లు సెమీ ఫైనల్స్‌లో ఎక్కడా తప్పులు చేయకుండా ఫైనల్స్‌కు చేరుకున్నాయి. అండర్ - 12 బాలుర విభాగంలో రాజస్థాన్, తెలంగాణాల మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరగగా, రాజస్థాన్ జట్టు ఆరు పాయింట్లతో విజేతగా నిలిచింది. ఆంధ్ర ప్రదేశ్, ఢిల్లీ జట్ల మధ్య జరిగిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు ఢిల్లీకి అవకాశమే ఇవ్వకుండా 12 -0తో 12 పాయింట్ల విజయాన్ని నమోదు చేసింది. బాలికల విభాగంలో మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ జట్లు పోటీ పడగా, ఆంధ్రప్రదేశ్ జట్టు ఒక్క పాయింట్‌తో విజేతగా నిలిచింది. మరో వైపు మహారాష్ట్ర, రాజస్థాన్‌లు పోటీ పడగా, రాజస్థాన్ జట్టు ఆరు పాయింట్లతో విజయం సాధించింది. అండర్-12 బాలుర ఫైనల్స్‌లో రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్ జట్లు తలపడనుండగా, బాలికల్లో ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ జట్లు పోటీ పడనున్నాయి. అండర్ - 10 బాలుర విభాగంలో సెమీ ఫైనల్‌లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ జట్లు తలపడగా, రాజస్థాన్ జట్టు నాలుగు పాయింట్లతో విజేతగా నిలిచింది. కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య జరిగిన పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు నాలుగు పాయింట్లతో విజయం సాధించింది. దీంతో ఫైనల్ మ్యాచ్ రాజస్థాన్, ఏపీల మధ్య జరగనుంది. బాలికల విభాగంలో సెమీ ఫైనల్స్‌కు సంబంధించిన మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. మొత్తం మీద అండర్ - 10, 12 విభాగాల్లో ఆంధ్రప్రదేశ్ జట్లు ఫైనల్స్‌కు చేరాయి. శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి ఫైనల్ మ్యాచ్‌లు ప్రారంభమవుతాయి. మిగిలిఉన్న అండర్ -10 బాలికల సెమీ ఫైనల్ మ్యాచ్‌లు ఇదే సమయంలో జరిపి ఉదయం 10.30 గంటల కల్లా అండర్ - 10, 12 ఫైనల్ మ్యాచ్‌ను పూర్తి చేస్తారు. 11 గంటల ప్రాంతంలో గెలుపొందిన జట్లుకు బహుమతి ప్రదానం చేయనున్నారు.

దుమ్మురేపిన క్రీడాకారులు:

శాంతాబాయ్...శాంతాబాయ్...జీడిగింజలో...జిల్లాటలో...ఇలా పలు రాష్ట్రాలకు చెందిన ఫాస్ట్ బీట్ పాటలకు గురువారం రాత్రి క్రీడాకారులు నృత్యాలు చేశారు. వీరి నృత్యాలకి వీఆర్సీ మైదానంలో దుమ్ము లేసింది. నగర ప్రజలు భారీ సంఖ్యలో తరలి వచ్చి తిలకించారు.

జిల్లాలో 9.8 లక్షల భూ సమస్యలు



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు

పొదలకూరు: రెవెన్యూ శాఖలో భూమి రికార్డులను సరిచేయడంలో భాగంగా జిల్లాలోని 1201 రెవెన్యూ గ్రామాల్లో ఇప్పటి వరకు 9.8 లక్షల భూ సమస్యలు గుర్తించామని కలెక్టర్ రేవు ముత్యాల రాజు పేర్కొన్నారు. పొదలకూరు తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ల్యాండ్ రికార్డుల ప్యూరిఫికేషన్‌లో భాగంగా చేజర్ల, పొదలకూరు మండలాల్లో తహసీల్దార్లతో సమీక్షించానన్నారు. చేజర్ల మండలంలో 18 రెవెన్యూ గ్రామాలుండగా ఇప్పటి వరకు 15 గ్రామాల్లో భూ సమస్యలను గుర్తించామన్నారు. పొదలకూరు మండలంలో 36 రెవెన్యూ గ్రామాలకుగాను 19 పూర్తయ్యాయని, 17 గ్రామాల్లో సమస్యలు గుర్తించాల్సి ఉందని, మరో నెల రోజుల్లో క్షేత్రస్థాయిలో భూసమస్యలను గుర్తించే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ల్యాండ్ రికార్డుల ప్యూరిఫికేషన్‌పై సీసీఎల్ఏలో కూడా ప్రస్తావించారని, ప్రభుత్వ అనుమతి పొందిన వెంటనే రికార్డుల సవరణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో చేపట్టిన ఈ ల్యాండ్ ప్యూరిఫికేషన్ విధానాన్ని రాష్ట్రమంతటా ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. ఎక్కువగా పట్టాదారు పేర్లలో అచ్చుతప్పులు, అనుభవందారు, పట్టాదారుపేర్ల స్థానంలో శ్రీ అని రావడం, ఆధార్ నెంబరు తప్పుగా నమోదు కావడం తదితర సవరణలున్నాయన్నారు. డిసెంబరు 31 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల్లో తప్పులు సరిచేసుకోనేందుకు మీ-సేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఎవరికీ డబ్బులు ఇవ్వాల్సిన పనిలేదన్నారు. తప్పుల సవరణకు ఒక మాన్యువల్ తయారు చేశామని, దీని ప్రకారం తప్పులను సరిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అన్నదాత నిర్మలానందబాబా, స్థానిక రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన పోలేరమ్మ జాతర



తడ: కారూరుమిట్ట గ్రామంలో మూడు రోజులుగా జరుగుతున్న పోలేరమ్మ జాతర బుధవారం ముగిసింది. బుధవారం రాత్రి శ్రీ పోలేరమ్మ తల్లి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం చేశారు. బుధవారం రాత్రి మొదలైన ఈ గ్రామోత్సవం గురువారం మధ్యాహ్నం వరకు సాగింది. జాతర సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామోత్సవంలో పెద్ద ఎత్తున బాణాసంచ కాల్చారు. ప్రత్యేక డప్పుల వాయిద్యాలతో గ్రామోత్సవం ఆద్యంతం కోలాహలంగా సాగింది.

అయ్యవార్లూ బంద్ చేశారు!



సంగం: విద్యార్థి సంఘాల బంద్ పిలుపుతో విద్యార్థులు తరగతుల బహిష్కరించడంతో సంగంలోని జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు పాఠశాలకు తాళం వేసి వెళ్లిపోయారు. ఉదయం గం. 11-00 లకు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు తరగతులను అడ్డుకుని విద్యార్థులను బయటకు పంపారు. విద్యార్థులు బంద్‌లో పాల్గొన్నా పాఠశాలలోని ఉపాధ్యాయులు సాయంత్రం గం. 4- 45 వరకు విధులు నిర్వహించాలి. కానీ మధ్యాహ్నం గం. 3-00 లకే పాఠశాలకు తాళం వేసి వెళ్లారు. ఈ విషయంపై కావలి ఉపవిద్యాశాఖాధికారి రవీంద్రను వివరణ కోరగా విద్యార్థులు బంద్ చేసినా ఉపాధ్యాయులు సాయంత్రం పని వేళలు ముగిసేవరకు ఉండాల్సిందేనని తెలిపారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయుడిని వివరణ కోరతామన్నారు.

రామాలయంలో నేడు విగ్రహ ప్రతిష్ఠ

అనంతసాగరం: బొమ్మవరం పంచాయతీ వడ్డిపాళెం గ్రామంలో నిర్మించిన రామాలయంలో శుక్ర వారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు భక్తమండలి సభ్యులు తెలిపారు. గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేయనున్నట్లు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

శిథిల గృహాల్లో బతుకు దుర్భరం

- మంజూరుకాని పక్కాగృహాలు
- అవస్థల్లో చల్లాయానాదులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

పైకప్పు పెచ్చులూడి, శిథిలావస్థకు చేరుకుని, ఇప్పుడో.. అప్పుడో కూలేందుకు సిద్ధంగా ఉన్న గృహాల్లో తరుణవాయి గ్రామ గిరిజన కాలనీలోని చల్లా యానాదులు భయం భయంగా బతుకులు వెళ్లదీస్తున్నారు.

- సంగం

సంగం మండలంలోని తరుణవాయి పంచాయతీ వాటర్ ట్యాంకు వద్ద ఉన్న గిరిజన కాలనీలో సుమారు 50 కుటుంబాల చల్లాయానాదులు నివసిస్తున్నారు. ముప్పై ఏళ్ల కిందట ఈ కాలనీలోని కొందరు చల్లాయానాదులకు 20 పక్కా గృహాలు నిర్మించారు. అప్పట్లో ఈ కాలనీ ఇళ్ల గోడలకు సిమెంట్ పూతపని కూడా చేయలేదు. వీరికి సొంతంగా ఇళ్లు నిర్మించు కొనే స్థోమత లేకపోవడంతో ప్రభుత్వం కాంట్రాక్టర్ ద్వారా పక్కా ఇళ్లు కట్టించి ఇచ్చింది. ర్యాణంలో నాణ్యత పాటించకపోవడంతో ప్రస్తుతం గోడలన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. పైకప్పు పెచ్చులూడి పడి పోవడంతో, అందులో


తరుణవాయి గిరిజన కాలనీలో శిథిలమైన పక్కాగృహాలు


పెచ్చులూడిన శ్లాబు

వినియోగించిన కమ్మీలు బయటపడ్డాయి.

కొత్త ఇళ్ల కోసం ఎదురుచూపు

శిథిలమైన ఇళ్ల స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు చాలాకాలంగా అధికారులను, పాలకులను వేడుకుంటున్నా, కనికరించిన వారు లేరు. దీంతో గత్యంతరం లేక శిథిల గృహాల్లోనే కాలం వెళ్లదీస్తూ, వర్షాలు వచ్చినపుడు పాఠశాల వరండాలో తలదాచుకుంటున్నారు.

ఇల్లు పడిపోతోంది

ముప్పై ఏళ్ల కిందట కట్టిన పక్కా ఇల్లు శిథిలమై, శ్లాబు పెచ్చులూడి పడిపోతోంది. ఎప్పుడు కూలుతుందోనని భయంగా ఉంది.



- జయంపు మహాలక్ష్మమ్మ

కూలుతుందని భయంగా ఉంది

శ్లాబు కమ్మీలు బయట పడ్డాయి. వర్షం వస్తే కూలిపో తుందని భయంగా ఉంది. వర్షాకాలం పాఠశాల వరండాలో తలదాచుకుంటున్నాం.



- చెంచయ్య

ఇళ్లు మంజూరు చేయాలి

కొత్త ఇళ్లు మంజూరు చేయాలని కార్యాలయాల చుట్టూ తిరిగాం. గ్రామసభల్లో అర్జీలు ఇచ్చాం. కాని ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదు.



- చలంచర్ల పోలమ్మ

పల్స్‌సర్వే అడ్డు

గిరిజనులకు పక్కాగృహం ఉన్నట్లు పల్స్‌సర్వే రికార్డులు సూచిస్తుండడంతో పీఎంఏవై పథకానికి అనర్హులవుతున్నారు.



- రాజారావు, హౌసింగ్ ఏఈ



వంద శాతం రుణాల రికవరీకి కృషి

రవిశంకర్‌రెడ్డి, ఏపీఎం

?. మండలంలో ఎన్ని పొదుపు గ్రూపులు ఉన్నాయి, ఏ మేరకు రుణాలు ఇచ్చారు

!. మండలంలో 586 పొదుపు గ్రూపు లు ఉన్నాయి. 2017-18లో 433 గ్రూపులకు రూ.10.71 కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటి వరకు 72 గ్రూపులకు రూ. 3.9 కోట్ల రుణాలు ఇచ్చాం.

?. మొండి బకాయిలు ఎంతఉన్నాయి

!. మండలంలో 99శాతం రికవరీ చేస్తున్నాం. 18గ్రూపులకు రూ.30లక్ష లు మొండి బకాయిలు ఉన్నట్లు గుర్తించాం. ఈ రుణాలు వంద శాతం రికవరీకి కృషి చేస్తున్నాం.

?. స్త్రీనిధి రుణాలు ఇస్తున్నారా?

!. 2017-18లో రూ.1.25 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇవ్వాలని నిర్ణయించాం. ఒక్కో గ్రూపుకు రూ.25వేల నుంచి గరిష్ఠంగా రూ.2.50లక్షల వరకు రుణం ఇస్తున్నాం. ఇప్పటి వరకు 26 గ్రూపులకు రూ.32లక్షల రుణాలు ఇచ్చాం.

- ఏఎస్‌పేట

లక్ష కుంకుమార్చనకు ఏర్పాట్లు


లక్ష కుంకుమార్చన కోసం ఏర్పాటు చేసిన షామియానా

సంగం: సంగం పెన్నానది ఒడ్డున వెలసిన కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం పురస్క రించుకుని శుక్రవారం లక్ష కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఆలయం చుట్టూ షామియానాలు ఏర్పాటు చేశారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు అభిషేకాలతోపాటు పూలంగి సేవ నిర్వహిస్తారు. అనంతరం అన్నదానం నిర్వహిస్తారు.

వర్షంతో అన్నదాతకు ఉపశమనం

ఆత్మకూరు: నియోజకవర్గంలోని పలు మండలాల్లో బుధవారంరాత్రి, గురువారం తెల్లవారుజామున ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో ఖరీఫ్‌పై రైతుల్లో ఆశలు చిగురించాయి. ఆత్మకూరు మండలంలో ఉదయం గంట పాటు కుండపోత వర్షం కురిసింది. దీంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. ఆత్మకూరు మండలంలో 327 హెక్టార్లలో వరి, 514 హెక్టార్లలో పత్తి, 28.3 హెక్టార్లలో వేరుశెనగ, 4.15 హెక్టార్లలో రాగి, 8.63 హెక్టార్లలో మినుము, 2.17 హెక్టార్లలో సజ్జ పంట సాగులో ఉండగా, వాటికి ఈ వర్షం ఊపిరిపోసినట్లయింది.

బలవంతపు వసూళ్లపై కఠిన చర్యలు

మర్రిపాడు: వినాయకచవితి చందాలు బలవంతంగా వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మర్రిపాడు ఎస్‌ఐ అబ్దుల్‌రజాక్ గురువారం ప్రకటనలో తెలిపారు. నిబంధ నలకు విరుద్ధంగా ప్రవర్తించే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు

మర్రిపాడు: మరుగుదొడ్ల నిర్మాణ పనులు ముమ్మరం చేస్తున్నామని ఎంపీడీవో రమేష్‌మోహన్‌బాబు గురువారం ప్రకటనలో తెలిపారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటించి నిర్మాణాల స్థితిగతులను పర్యవేక్షిస్తున్నామన్నారు. మండల ప్రత్యేక అధికారి సుబ్రమణ్యంరెడ్డి కూడా వారంతపు రోజుల్లో పర్యవేక్షిస్తూ నివేదికలు తీసుకుంటున్నారని తెలిపారు. దాదాపుగా అన్ని గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తికావస్తున్నాయని తెలిపారు.

ముమ్మరంగా ఎంఆర్ వ్యాక్సినేషన్

మర్రిపాడు: మండలంలో వైద్య సిబ్బంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను ముమ్మరంగా వేస్తున్నారు. మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులకు, ఆరుబయట చిన్నారులకు సైతం టీకాలు అందచేస్తున్నారు. చిన్నారుల తల్లిదండ్రులు కూడా శ్రద్ధ వహించి టీకాలు వేయిస్తున్నారు. సెప్టెంబర్ 8వ తేదీ వరకు టీకాలు వేయనున్నట్లు వైద్యసిబ్బంది తెలిపారు.

నడిరోడ్డుపై స్తంభాలతో ప్రమాదాలు

అనంతసాగరం: నడిరోడ్డులో వున్న విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు కారణ మవుతున్నాయి. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా సోమశిల బస్టాండు సెంటర్‌లో రోడ్డుకు ఇరువైపులా ఆర్‌అండ్‌బీ అధికార లు కొంతమేర అడ్డంకులు తొలగించారు. అయితే, పనులు పూర్తి చేయకపోవడంతో విద్యుత్ స్తంభాలు నడిరోడ్డులో మిగిలి పోయాయి. రాత్రి వేళల్లో ఈ స్తంభాలు కనిపించక వాహనచోదకులు వాటిని ఢీకొని గాయాలపాలవుతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు తొలగించాలని పలువురు కోరుతున్నారు.


నడిరోడ్డులో విద్యుత్ స్తంభం

నీరు లేక చెరువులు వెలవెల

అనంతసాగరం: సోమశిల జలాశయానికి కొంతదూరంలో ఉన్న చెరువుల్లో నీరు లేక వెలవెల బోతున్నాయి. సోమశిల జలాశయానికి ఐదు కి.మీ దూరంలో ఉన్న పాతాళపల్లి చెరువులో నీటి జాడ లేదు. సోమశిల జలాశయం నుంచి ఉత్తర కాలువకు నీరు వదిలిన సమయంలో మాత్రమే ఈ చెరువు నిండుతుంది. ఈ ఏడాది మొదటి పంటకు నీరు సమృద్ధిగా అందజేశారు. అనంతరం చెరువు ఎండిపోయింది. ప్రస్తుతం వర్షాలపై రైతులు ఆశలు పెట్టుకున్నారు. బొమ్మవరం, ఏగువపల్లి చెరువుల్లో సైతం చుక్క నీరు లేదు. దీంతో బోర్లే వ్యవసాయానికి దిక్కయ్యాయి.

బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అందక అవస్థలు

ఏఎస్‌పేట: మూడు రోజులుగా ఏఎస్‌పేట మండలంతో పాటు పలు ప్రాంతాల్లో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ అందకపోవడంతో విని యోగదారులు అవస్థలు పడుతున్నారు. అన్ని ప్రభుత్వ కార్యాల యాల్లో మీ-సేవ, ఇంటర్నెట్ కేంద్రాలకు బీఎస్ఎన్ఎల్ సర్వర్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ నెట్‌వర్క్ అందకపోతే అన్ని కార్యాలయాల్లో కార్యకలాపాలు నిలిచిపోతున్నాయి. మూడు రోజులుగా బీఎస్ఎన్ ఎల్ నెట్‌వర్క్ సక్రమంగా అందకున్నా, అధికారులు స్పందించక పోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో ఇంటర్నెట్ అందకపోతే 24 గంటల్లో సరి చేయాల్సి ఉండగా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, వారి పని తీరును ప్రజలు విమర్శిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి నెట్‌వర్క్ సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కార్పొరేట్‌కు కొమ్ము కాస్తున్న ప్రభుత్వాలు

- డీసీసీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య


ఏఎస్‌పేట: కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు కొమ్ముకాస్తూ పేదలను నిరుపేదలుగా మారుస్తున్నాయని డీసీసీ ప్రెసిడెంట్ పనబాక కృష్ణయ్య తెలిపారు. గురువారం ఆయన మండలంలోని చిరమన గ్రామంలో రాజీవ్ సద్భావన యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నెముకలాంటి రైతుల రుణాలు మాఫీ చేయడానికి బడ్జెట్ లేదనే ప్రభుత్వాలు కార్పొరేట్ కంపెనీలకు మాత్రం రూ.2 లక్షల75 వేల కోట్ల రుణాలను మాఫీ చేశాయని, కేవలం రూ.80 వేల కోట్లు ఉన్న రైతుల రుణాలు మాఫీ చేయలేమని చేతులెత్తేశాయన్నారు. దీన్నిబట్టి ఈ ప్రభుత్వాలు ఎవరి కోసం పని చేస్తున్నాయో ఇట్టే అర్థమవుతుందన్నారు. జీఎస్‌టీతో నిరుపేదలు, కూలీలు సైతం పన్ను కట్టే పరిస్థితి ఏర్పడిందని, 56 శాతం జీఎస్‌టీ ఉన్న పెట్రోల్‌ను మాత్రం తగ్గించి, మిగిలిన వాటిపై 28 శాతం జీఎస్‌టీ విధించడంతో పెట్రోల్ ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయని, సామాన్యులు, చిరువ్యాపారులు


విలేఖరులతో మాట్లాడుతున్న పనబాక కృష్ణయ్య

వాహనాలు కొనే పరిస్థితుల్లో లేరన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక హోదాను పక్కన పెట్టారని, రూ.1600 కోట్ల లోటు బడ్జెట్‌ను కేంద్రం నుంచి రాబట్టలేకపోతున్నారన్నారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రెండూ సామాన్యుల కోసం కాకుండా కార్పొరేట్ సంస్థల కోసం పని చేస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ ఉపాధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అన్వర్‌బాషా, నాయకులు ఖాజారంతుల్లా, జమీర్, తదితరులు పాల్గొన్నారు.

రికార్డుల ప్యూరిఫికేషన్

డిసెంబర్‌కు పూర్తి



● కలెక్టర్ ముత్యాలరాజు

చేజర్ల: గ్రామాల్లో భూసమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రికార్డ్స్ ఆఫ్ ప్యూరిఫికేషన్ ప్రక్రియ డిసెంబర్ కల్లా పూర్తి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు పేర్కొన్నారు. గురువారం చేజర్లలోని తహసీల్దారు కార్యాలయాన్ని ఆయన తనిఖీ ఆకస్మికంగాచేశారు. అనంతరం వీఆర్‌వోలతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్‌లో సమస్యలు గుర్తించి ఐదు కేటగిరీలుగా విభజించి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఏ-కేటగిరిలో 18 రకాల సమస్యలు ఉంటాయని, వీటిని తహసీల్దారు సమక్షంలో పరిష్కరిస్తారన్నారు. బి-కేటగిరిలోని నాలుగు రకాల సమస్యలను జాయింట్‌కలెక్టర్ స్థాయిలో, సీ-కేటగిరిలోని సమస్యలను సంబంధిత సర్వే డిపార్ట్‌మెంట్ ద్వారా సర్వే చేయించి, ఉన్నతాధికారుల సమక్షంలో పరిష్కరిస్తామన్నారు. డి-కేటగిరిలో చట్ట పరిధిలో అధికారుల సమక్షంలో పరిష్కరించనున్నట్లు వివరించారు. ఇవికాకుండా ఇంకేమైనా సమస్యలు ఉంటే అదర్ కేటగిరీగా గుర్తించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. గురువారం ఉదయానికి 9.88 లక్షల సమస్యలు అధికారుల దృష్టికి వచ్చాయన్నారు. ఒక్కో సమస్యను 10 నుంచి 15 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. రానున్న నాలుగైదు నెలల్లో అన్ని సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెవెన్యూసమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించినట్లు తెలిపారు. వీఆర్‌వో స్థాయి నుంచి కలెక్టర్ స్థాయి వరకు రెవెన్యూ అధికారులందరినీ సమ న్వయం చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. రికార్డ్స్ ఆఫ్ ప్యూరిఫికేషన్‌పై బుధవారం సీసీఎల్ అధికారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా, అమలుకు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. ఇదే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామని సీసీఎల్ అధికారి తెలిపారన్నారు. రికార్డులు సరిచేస్తామంటూ ఎవరైనా డబ్బులు అడిగితే, చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పురాతన భవనంలో నిర్వహిస్తున్న బీసీ హాస్టల్‌లు ఎస్సీ వసతిగృహంలోనికి తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు కృష్ణమూర్తి, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

పరుగులు తీసిన అధికారులు

ఉదయం 10.45 గంటలకే కలెక్టర్ కార్యాలయానికి చేరుకోవడంతో అధికారులు ఉరుకులు పరుగులు తీశారు. ప్రస్తుతం ఉన్న తహసీల్దారు సెలవులో ఉండగా, డిప్యూటీ తహసీల్దారు కలెక్టర్‌ను స్వాగతించారు. అనంతరం వీఆర్‌వోలతో సమావేశమయ్యారు.

నిమ్మలో తెగుళ్ల నివారణపై అవగాహన సదస్సు

చేజర్ల: ఆదురుపల్లిలో గురువారం ఆత్మ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిమ్మపంటలో వేరుకుళ్ల తెగులు నివారణపై రైతులతో క్షేత్రస్థాయిలో అవగాహన సదస్సు నిర్వహించారు. పొదలకూరు ఆత్మ అధికారి జి.సత్యకుమార్ పాల్గొని నిమ్మపంటలో ఎరువుల యాజమాన్యం, సూక్ష్మధాతు లోపం నివారణ, సస్యరక్షణ, బిందు సేద్యం అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం చైతన్య, గంగన్న, గ్రామరైతులు పాల్గొన్నారు.

కలసిరాక పోతే.. కట్ చేయక తప్పదు

● టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనం



మాట్లాడుతున్న ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు: టీడీపీ పటిష్ఠతకు కలిసి రాని కొంత మందిని జన్మభూమి కమిటీల నుంచి తప్పించక తప్ప లేదని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నేతలు, కార్యకర్తలు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని మార్కెట్‌యార్డు ఆవరణలో నిర్వహించిన టీడీపీ మండల సమన్వయకమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మార్క్ రాజకీయం రాష్ట్రంలో ఉంటే... నియోజకవర్గాల్లో ఆ పార్టీ ఇన్‌చార్జిలు, ఎమ్మెల్యేల మార్క్ ఉండడం సహజమేనన్నారు. అందరినీ కలుపుకొని పోవాలనే లక్ష్యంతోనే మొన్నటి వరకు కమిటీల్లో మార్పు చేయలేదన్నారు. కొన్ని గ్రామాల్లో పార్టీ పటిష్ఠతకు కలిసిరాని కొంతమందిని జన్మభూమి కమిటీల నుంచి తప్పించక తప్పలేదన్నారు. ఇకపై అన్ని మండలాల సమావేశానికి హాజరై క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. గ్రామ, మండల కమిటీ సమావేశాలు తప్పని సరిగా నిర్వహించాలన్నారు. ఆత్మకూరు పట్టణంలో ఆక్రమణ తొలగింపు పనులు ప్రారంభమవుతాయన్నారు. ఆత్మకూరు మండలంలో నీరు-చెట్టు పథకం కింద సాగునీటి పనులకు రూ.4.79 కోట్లు, సోమశిల ఉత్తరకాలువ పరిధిలో మరో రూ.5 కోట నిధులు మంజూరయ్యాయన్నారు. కరటంపాడు నుంచి వెన్నవాడ రోడ్డు పనులకురూ.1.8 కోట్లు, బొటికర్లపాడు నుంచి ఎర్రబలి రోడ్డుకు రూ.3 కోట్లు, దూబగుంట నుంచి గండ్లవీడు, పడకండ్ల రోడ్డుకు రూ.4.7 కోట్లు మంజూరు కానున్నాయన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆగస్టు 15 లోపు బేస్‌మెంట్ వేసుకున్న 1500 మందికి పక్కాగృహాలు మంజూరు చేస్తామన్నారు. ఈ నెల 19 లోపు ప్రతి గ్రామంలో బూత్‌లెవల్ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు, టీడీపీ పట్టణాధ్యక్షుడు డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, రూరల్ అధ్యక్షుడు సుంకర పెంచలనాయుడు, ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాగి వనమ్మ, వైస్ చైర్మన్ తుమ్మల చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ చంద్రా వెంకటసుబ్బానాయుడు, సిండికేట్ ఫార్మర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, పులిమి శైలజారెడ్డి, పలు గ్రామాల టీడీపీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు మెగా వైద్య శిబిరం

సంగం: స్థానిక సంగమేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నెల్లూరుకు చెందిన అపోలో సూపర్ స్పెషాలిటీ హస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యశాల పీఆర్‌వో ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి హజరైనవారిని ఉచితంగా పరీక్షించి మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. సంగం మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వృద్ధుడికి తప్పిన ప్రమాదం

సంగం: నిద్ర మత్తులో ప్లాట్‌పాం పైనుంచి ఓ వృద్ధుడు కాలువలో పడ్డాడు. మతిస్థిమితంలేని ఓ వృద్ధుడు కొంత కాలంగా సంగంలో సంచరించేవాడు. బుధవారం రాత్రి దువ్వూరు కాలువ బ్రిడ్జి ప్లాట్‌పాం మీద నిద్రపోయాడు. నిద్రమత్తులో కాలువలో పడిపోయాడు. అందులో నీళ్లలేకపోవడంతో తలకు గాయమై అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గురవారం ఉదయం విషయం గుర్తించిన దళిత నాయకుడు టి కృష్ణ అతనిని వైద్యశాలకు తరలించారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి



మరుగుదొడ్డు ప్రారంభిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి

సంగం: ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలని బాలభవన్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సుభద్రాదేవి సూచించారు. గురువారం ఆమె మండలంలోని జెండాదిబ్బ ప్రాథమికోన్నత పాఠశాలలో బైన మల్లయ్య ఎడ్యుకేషన్ సంస్థ సౌజన్యతో నిర్మించిన ఆధునిక మరుగుదొడ్డను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో మరుగుదొడ్డి నిర్మించి, బల్లలు వితరణ చేసిన బైన మల్లయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బంద్‌తో మూతపడిన పాఠశాలలు



సంగంలో ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం



అనంతసాగరంలో తరగతులు బహిష్కరించిన విద్యార్థులు

సంగం: సంగంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. వామపక్ష విద్యార్థి అనుబంధ సంఘాల పిలుపు మేరకు ఎఐఎస్ఎఫ్ విద్యార్థులు సంగంలో కళాశాలల, పాఠశాలల తరగతులను జరగనీయకుండా అడ్డుకుని విద్యార్థులను ఇంటికి పంపించారు. అనంతరం ర్యాలీగా సంగం బస్టాండు వరకు వచ్చి రాస్తారోకో చేశారు. ప్రభుత్వం విద్యను ప్రైవేటు పరం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు వెంటనే రీయింబర్స్ చేయాలని, అనుమతిలేని పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతసాగరం: అనంతసాగరంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. మెస్‌చార్జీలు పెంచాలని, మెనూ ప్రకారం పాఠశాలలో భోజనం అందించాలని, ప్రభుత్వ వసతిగృహాలు మూత వేయకుండా చూడాలని డిమాండ్ చేశారు. తరగతులను బహిష్కరించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు వెంకటరమణ, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు శ్రేయస్సు కోసమే కమిటీల ఏర్పాటు



మాట్లాడుతున్న కమిటీ అధ్యక్షుడు సుబ్బారావు

సీతారామపురం: రైతు శ్రేయస్సు కోసమే కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు రైతు సంఘం సేవా సమితి కమిటీ అధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారావు పేర్కొన్నారు. ఆయన గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వాలు ఆదినుంచి రైతు సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. ప్రభుత్వం, రైతుల మధ్య సంబంధాన్ని కొనసాగించేందుకు వీలుగా పార్టీలు, కులమతాలకతీతంగా అన్ని జిల్లాల్లో కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా రైతు సంక్షేమం కోసం పోరాటం చేస్తామన్నారు. అనంతరం మండల రైతు సంక్షేమ సేవా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా ఎం.పెదరామయ్య(చిన్నాగంపల్లి), ఉపాధ్యక్షుడుగా వై.సుబ్బారావు(నాగరాజుపల్లి) ప్రధాన కార్యదర్శి భూమన నాగిరెడ్డి(సీతారామపురం) కార్యదర్శిగా ఎస్.వెంకటేశ్వరరాజు(గుండుపల్లి), సింగాల వెంకటేశ్వర్లు(పండ్రంగి)తోపాటు మరో 11 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బట్టేపాడులో కృష్ణాష్టమి వేడుకలు

ఆత్మకూరు: మండలంలోని బట్టేపాడు గ్రామంలో ఈ నెల 14వ తేదీ నుంచి మూడు రోజుల పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు హిందూజ్ఞానవేదిక, ప్రబోధ సేవాసమితి సభ్యులు తెలిపారు. 14వ తేదీ ఉదయం పూజా కార్యక్రమాలతో మొదలయ్యే కృష్ణాష్టమి వేడుకలు 19, 20 తేదీల్లో సైతం ఘనంగా నిర్వహిస్తామన్నారు.

పసుపు దోషులను అరెస్టు చేయాలి

ఉదయగిరి: పసుపు దందాలో నిందితులను వెంటనే అరెస్టు చేయాలని సీపీఎం డివిజన్ నాయకుడు కాకు వెంకటయ్య డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం పసుపు దోపిడీకి దారితీసిందన్నారు. బాధ్యులను అరెస్టు చేయడంలో పోలీసులు విఫలమయ్యారన్నారు. నిజమైన రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, లేకుంటే ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, బాలాజీ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవాలయంలో పూజలు

వింజమూరు: స్థానిక చెన్నకేశవస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త జీ.వెంకటరమణారెడ్డి గురువారం తెలిపారు. ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు

ప్రతిష్ఠాత్మకంగా పంద్రాగస్టు

● ఆర్డీవో అరుణ్‌బాబు



స్టేడియాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో అరుణ్‌బాబు

గూడూరు: పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఈ నెల 15న ప్రతిష్ఠాత్మకంగా స్వాతంత్ర దిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో అరుణ్‌బాబు తెలిపారు. గురువారం స్థానిక స్టేడియంను ఆయన పరిశీలించారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సఆన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అతిథుల ఆహ్వాన పత్రికల నుంచి చివరి వరకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖల మధ్య సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ప్రధానంగా పాఠశాలల విద్యార్థులు వేచి ఉండేందుకు ఎండను దృష్టిలో ఉంచుకుని పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు.. ప్రగతికి మెట్లు



మొక్కలు నాటుతున్న రజనమ్మ, ఉపాధ్యాయులు

కోట: పచ్చని చెట్లవల్ల కాలుష్యం నివారణే కాకుండా ప్రతి చెట్టు ప్రగతికి మెట్టులాంటిదని సీనియర్ టీడీపీ నాయకురాలు, తిన్నెలపూడి ఎంపీటీసీ గండవరం రజనమ్మ అన్నారు. మండలంలోని తిన్నెలపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణం, వీధుల్లో హెచ్‌ఎం విజయ భాస్కర్, ఎంపీటీసీ రజనమ్మ మొక్కలు నాటి నీరు పోశారు.

ముగిసిన బ్యూటీషియన్ శిక్షణ

గూడూరు(టౌన్): స్థానిక సునీతా సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత బ్యూటిషియన్ శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా సంస్థ ప్రధాన కార్యదర్శి సారంగం సులక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ తరగతులలో శిక్షణ పొందిన మహిళలు వివిధ అలంకరణలు చేపట్టి ప్రదర్శించారన్నారు. అదేవిధంగా శుక్రవారం తమ సంస్థ కార్యాలయంలో మహిళలకు మెహందీ పోటీలు నిర్వహించనున్నామన్నారు.

యూటీఎఫ్ జెండా ఆవిష్కరణ

గూడూరు(రూరల్): స్థానిక ఎన్‌జీవో భవనం వద్ద గురువారం యూటీఎఫ్ 44వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కేశవులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంతో పాటు పాఠశాలల అభివృద్ధికి యూటీఎఫ్ ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణయ్య, నాగేశ్వరరావు, రత్నం, వాసుదేవరావు, మోహనరెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



జెండా అవిష్కరిస్తున్న కేశవులు

వర్షంతో 'మల్లె'కి ఊరట

● రైతుల్లో ఆనందం



చిట్టేడులో ఏపుగా పెరిగిన మల్లె తోట

కోట: తీవ్ర వర్షాభావ పరిస్థితుల్లో ఎండిముఖం పట్టిన మల్లె సాగుకు ప్రస్తుత అడపాదడపా కురుస్తున్న వర్షం ఊరటనిచ్చింది. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన మల్లె తోటలు రెండేళ్లుగా వర్షాలు లేకపోవడంతో మలమల మాడిపోయాయి. అరకొరగా నెలబావుల్లో నీటి వసతి ఉన్న రైతులు తోటలను కాపాడుకుంటూ వచ్చారు. ఈ దశలో రెండు రోజులుగా ఈ ప్రాంతంలో ఓ మోస్తారు వర్షం కురవడంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. మండలంలోని కొండుగుంట, కేశవరం, రాఘవపురం, మద్దాలి,



వర్షంతో పట్టిన పూత

మద్దాలి కండ్రిగ, చిట్టేడు తదితర గ్రామాల్లో సుమారు 700 ఎకరాలకు పైగా రైతులు మల్లె సాగు చేపట్టారు. ఏళ్ల తరబడి మెట్ట భూముల్లో నేలబావుల కింద మల్లె సాగు చేపడుతున్న రైతులు మూడేళ్ల క్రితం వరకు లాభాలు గడించారు. ఆ తరువాత వరుస కరువులతో మల్లె తోటలు కళ్లదుటే సాగునీరు లేక మలమల మాడిపోయాయి. విధిలేని పరిస్థితులలో ఆయా తోటలను రైతులు తగులబెట్టేశారు. అరకొరగా పెట్టుకున్న మల్లె తోటలను వదిలేసే పరిస్థితికి వచ్చారు. సాధరణంగా జనవరి నుంచి సెప్టెంబర్ మాసం వరకు మల్లె దిగుబడి ఎక్కువగా వస్తోంది. ఈ సమయంలో చినుకు జాడలేక అల్లాడుతున్న రైతాంగానికి ఆశలు కల్పిస్తూ రెండు రోజులుగా తేలికపాటి వర్షం పడుతుంది.

● విస్తారంగా పూత

ఒక మోస్తారు వర్షం పడటంతో రెండు రోజులకే మల్లె చెట్టు విస్తారంగా పూత పట్టాయి. దీంతో మల్లె రైతుల ఆనందాని అవధులు లేకుండా పోయాయి. ఎండ ముఖంపట్టి వాడిపోయే దశలో ఉన్న తోటలన్నీ వర్షంతో చిగురించి కళకళలాడుతున్నాయి.

ఆశలు చిగురిస్తున్నాయి



నిన్న మొన్నటి వరకు తోటలన్నీ ఎండుముఖం పట్టాయి. నేలబావులు ఎండిపోయాయి. అరకొరగా ఉన్న మల్లె సాగును వదిలివేసే పరిస్థితికి వచ్చాం. ప్రస్తుతం కురిసి వర్షం ఊపిరిపోసింది. దీంతో మళ్లీ అశలు చిగురించాయి.

- శ్రీనివాసులు, కేశవరం

ఇంకా వర్షం పడాలి



రెండు రోజులుగా పడుతున్న వర్షం ఆగకుండా మళ్లీ పడితే మల్లె తోటలకు డోకా ఉండదు. ఈ వర్షం వల్ల మల్లె చెట్లకు పట్టిన చీడపీడలు కూడా తొలగిపోతాయి. ఈ ఏడాది అత్యధిక దిగుబడులు వస్తాయని ఆశిస్తున్నాం.

- వెంకటకృష్ణయ్య, రైతు

రైతులు అధైర్య పడవద్దు



మల్లె రైతులకు మళ్లీ మంచి రోజులు వచ్చే అవకాశం ఉంది. రైతులు ఎలాంటి అధైర్యానికి లోను కావద్దు. వర్షాలు పుష్కలంగా కురుస్తాయన్న ప్రచారం ఉంది. మల్లె తోటల పెంపకానికి ఎలాంటి డోకా లేదు.

- నిర్మల, వ్యవసాయాధికారిణి

నీచ సంస్కృతికి వైఎస్ కుటుంబం పునాది

కోట: హత్యా రాజకీయాలతో పాటు నీచ సంస్కృతికి పునాది వేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికే దక్కిందని, అలాంటి కుటుంబంలో జన్మించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మచ్చలేని సీఎం చంద్రబాబునాయుడుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని డీసీసీబీ వైస్ చైర్మన్ నల్లప్పరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. కోటలోని ఆయన నివాసంలో గురువారం విలేఖర్లతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడుపై వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా మండిపడ్డారు. రాయలసీమలో ఎంతోమందిని హత్యచేసి వారి ఉసురుపోసుకున్న ఘనత జగన్, ఆయన తండ్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డికే దక్కిందన్నారు. అంతే



కాకుండా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వీరి స్వార్థ రాజకీయాలు, అక్రమ వ్యాపారాల కోసం బలిచేశారన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ మద్దాలి సర్వోత్తమరెడ్డి, నెల్లూరు మోహన్‌రెడ్డి, మధుయాదవ్, దారా సురేష్, శ్రీనివాసులు, జలీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువత

గూడూరు(టౌన్): స్థానిక రోటరీ భవన్‌లో గురువారం చిరంజీవి యువత ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెగా స్టార్ చిరంజీవి పుట్టిన రోజును పురస్కరించుకుని 40 రోజుల కార్యక్రమాల్లో భాగంగా గూడూరులో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. సేకరించిన రక్తాన్ని రక్తనిధికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిగిరీష్, ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

'ఆదిశంకర'లో ఘనంగా ఫ్రెషర్స్ డే

గూడూరు: విద్యార్థులు తమ భవిష్యత్తు ప్రణాళికను ముందుగానే నిర్ణయించుకుని దానికి అనుగుణంగా చదవాలని మానసిక నిపుణులు సాండ్ర సుధీర్ అన్నారు. గురువారం స్థానిక ఆదిశంకర కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఆదిశంకర కళాశాలలో చదివి ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నెరవేర్చేలన్నారు. డాక్టర్ చంద్రహాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే మంచి నడవడిక అలవర్చుకోవాలన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ కృష్ణకుమార్, ఏవో జే.రామయ్య, ప్రిన్సిపాల్ రమణ పాల్గొన్నారు.



సుధీర్‌ను సన్మానిస్తున్న కళాశాల యాజమాన్యం

శ్మశాన వాటిక సమస్య పరిష్కారం

వాకాడు: మండలంలోని మొలగనూరు పంచాయతీలో దీర్ఘకాలికంగా ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి శ్మశాన వాటిక స్థల సమస్య నెలకొంది. గురువారం ఆర్డీవో అరుణ్‌బాబు ఈ ప్రాంతంలో పర్యటించి శ్మశాన వాటిక సమస్యను పరిష్కరించారు. ఆయన వెంట తహసీల్దారు లావణ్య, ఎస్ఐ వెంకటరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

పేదలకు భూములు అప్పగించాలి

చిల్లకూరు: మండలంలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను వారికే ఇవ్వాలని సబ్‌డివిజన్ అట్రాసిటీ కమిటీ సభ్యుడు అరవ పార్వతయ్య అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉన్నతాధికారులు స్పందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నిరసన వ్యక్తం చేశానన్నారు. కార్యక్రమంలో తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	నేనే రాజు నేనే మంత్రి
సుందరమహల్:	జయ జానకి నాయక
సీవీ :	ఫిదా
సంగం:	లై

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	జయ జానకి నాయక
అరుణ:	నేనే రాజు నేనే మంత్రి

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయడం ఏమనగా ఈ క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని న్యాయపరమైనదిగా గుర్తించి అమ్మినవారి యొక్క అన్ని హక్కులను అనుభవమున పరిశీలించిన తదుపరి సూళ్ళూరుపేట సబ్-రిజిష్టర్ ఆఫీసు నందు **Sri Bathina Sumanth Kumar Reddy S/o. Bathina Kumara Swamy Reddy, Shanthi Nagar, Nellore** అనువారు మార్కెట్ రేటు విలువ ప్రకారం కొనుగోలు చేసుకొని సంబంధిత హక్కుదారుల వద్ద నుండి రిజిష్టర్ విక్రయపత్రం ద్వారా పొందియున్నారు. ఈ విషయమై ప్రజానోటీసుకి తెలియజేయడం అయినది.

SPSR Nellore District - Gudur Registration District - Sullurpet Sub-Registration-Tada Revenue Mandal - Ramapuram Grama Panchayath

S.No.	Owner Of the property	Sl.No.	I.B.No. Patta No.	Survey No.	Classification	Extent
1.	Rajapalem Munuswamy, Ramapuram Post	1.		269-9	Wet Land	Ac.0.12 cents
		2.		269-7	Wet Land	Ac.0.06 cents
		3.		271-3	Wet Land	Ac.0.30 cents
		4.		271-20P	Wet Land	Ac.0.18 cents
		5.		270-7	Wet Land	Ac.0.43 cents
					Total Extent	**Ac.1.09 Cents**
2.	Rajapalem Lokanadham Ramapuram Post	1.		286-3	Wet Land	Ac.0.13 cents
		2.		286-6	Wet Land	Ac.0.05 cents
					Total Extent	**Ac.0.18 Cents**
3.	Chengini Penchaksharam Ramapuram Post	1.		282-9	Wet Land	Ac.0.08 cents
					Total Extent	**Ac.0.08 Cents**
4.	Chengini Dhana Lakshmi Ramapuram Post	1.		282-16/1	Wet Land	Ac.0.08 cents
		2.		283-3	Wet Land	Ac.0.10 cents
					Total Extent	**Ac.0.18 Cents**
5.	Chengini Shavanya Ramapuram Post	1.		219-12	Wet Land	Ac.0.08 cents
		2.		272-2	Wet Land	Ac.0.24 cents
		3.		271-10A	Wet Land	Ac.0.10 1/2 cents
		4.		271-20	Wet Land	Ac.0.02 cents
					Total Extent	**Ac.0.441/2 Cents**
6.	M.Alliyankuppam J.Armugam Ramapuram Post	1.		282-1	Wet Land	Ac.0.09 cents
		2.		282-10B	Wet Land	Ac.0.06 1/2 cents
		3.		282-11	Wet Land	Ac.0.20 cents
		4.		283-1	Wet Land	Ac.0.24 cents
		5.		283-12	Wet Land	Ac.0.12 cents
		6.		283-19	Wet Land	Ac.0.08 cents
		7.		283-17	Wet Land	Ac.0.11 cents
					Total Extent	**Ac.0.901/2 Cents**
7.	Chengini Mari Reddy Ramapuram Post	1.		283-22	Wet Land	Ac.0.24 cents
		2.		282-17	Wet Land	Ac.0.08 cents
		3.		282-12	Wet Land	Ac.0.06 cents
					Total Extent	**Ac.0.38 Cents**
8.	Velapakam Jayabalan R/o. Venkatadripalem Villlage	1.		220-12	Wet Land	Ac.0.07 cents
		2.		223-5	Wet Land	Ac.0.05 cents
		3.		223-6	Wet Land	Ac.0.13 cents
		4.		223-7	Wet Land	Ac.0.07 cents
		5.		223-8	Wet Land	Ac.0.16 cents
		6.		271-12	Wet Land	Ac.0.06 cents
					Total Extent	**Ac.0.47 Cents**
9.	V.Lakshmi R/o. Venkatadripalem Villlage	1.		223-11	Wet Land	Ac.0.28 cents
					Total Extent	**Ac.0.28 Cents**
10.	Rajapalem Mohan R/o. Venkatadripalem Villlage	1.		219-7	Wet Land	Ac.0.15 cents
		2.		271-3	Wet Land	Ac.0.08 cents
		3.		273-3	Wet Land	Ac.0.10 cents
					Total Extent	**Ac.0.33 Cents**
		Sl. No.	**I.B.No. Patta No.**	**Survey No.**	**Classification**	**Extent**
11.	1.Enjurumetta Mohanamma Ramapuram Post 2.M.Lakshmi Pitchaturu Village Chittoor District 3.M.Devi Chinnapannamgadu Village 4.M.Nagavalli Chinnapannamgadu Village	1.	171	15-9	Wet Land	Ac.0.49 cents
		1.	171	13-2	Wet Land	Ac.0.19 cents
					Total Extent	**Ac.0.68 Cents**
12.	1.R.Rajamma, Venkatadripalem Village 2.R.Eswaran Venkatadripalem Village 3.R.Ravi Venkatadripalem	1.	138	286-9	Wet Land	Ac.0.79 cents
					Total Extent	**Ac.0.79 Cents**
13.	1.M.Dorai 2.Chengini Mala 3.Latha Saravanan 1,2&3 are residing at Kumbuli Village Thiruvallur District Tamilnadu State 4. M.Mari 5. D.Parimala 4,5 are the residing at 601/2, Ellai ammamKoli Street, Aranbakam Village Gummidipooni Talk. Tamilnadu State.	1.	02	275-6	Wet Land	Ac.0.09 cents
		2.	02	276-4	Wet Land	Ac.0.11 cents
		3.	02	276-7	Wet Land	Ac.0.04 cents
					Total Extent	**Ac.0.24 Cents**
14 .	1.R.Sambasivam 2.S.Dass 3.S.Dinesh 4.B.Nandhini all are residing at Venkatadripalem Village	1.	266	287-4	Wet Land	Ac.0.20 cents
		2.	266	287-5	Wet Land	Ac.0.15 cents
					Total Extent	**Ac.0.35 Cents**
15 .	1.Rajapalem Dayalan 2.Rajapalem Koteeswaran 3.Rajapalem Baskaran all are residing at Venkatadripalem Village	1.	341	221-16	Wet Land	Ac.0.20 cents
		2.	341	221-17	Wet Land	Ac.0.08 cents
					Total Extent	**Ac.0.28 Cents**
	4.R.C.Munuswamy 5.Kamatchi Suresh 6.Rajapalayam Suresh all are residing at VenkatadripalemVillage	1.	286	223-15	Wet Land	Ac.0.18 cents
		2.	286	223-16	Wet Land	Ac.0.29 cents
					Total Extent	**Ac.0.47 Cents**
16 .	1.Rajapalem Lokanadham @Rajupalem Logappa Reddy 2.Rajapalem Prabhu 3.Rajapalem Murugan all are residing at Venkatadripalem Village	1.	451	287-2F2	Wet Land	Ac.0.30 cents
					Total Extent	**Ac.0.30 Cents**
17 .	1.Bhusi Logappa Reddy 2.Manjula 3.Chengini Bhaskar 4.Malliga all are residing at Venkatadripalem Village	1.	300051	283-20	Dry Land	Ac.0.10 cents
		2.	300051	283-14	Dry Land	Ac.0.19 cents
		3.	300051	282-15	Dry Land	Ac.0.18 cents
					Total Extent	**Ac.0.47 Cents**
18 .	1.I.Chengini Mohan 2.S.Lavanya Arambakam Village, Tharuvallur District, Tamilnadu 3.Chengini Manoj Kumar residing at Venkatadripalem Village.	1.	283	264-25B	Dry Land	Ac.0.15 cents
		2.	283	280-2A	Dry Land	Ac.0.20 cents
					Total Extent	**Ac.0.35 Cents**
19 .	1.Chengini Jayasankar 2.Chengini Naveen 3.Chengini Roshini 2&3 are the minors here in represented by their by their father all are residing at Venkatadripalem Village	1.	285	280-2A	Dry Land	Ac.0.15 cents
		2.	283	264-25C	Dry Land	Ac.0.14cents
					Total Extent	**Ac.0.29 Cents**
		3.	285	264-26	Dry Land	Ac.0.12 cents
					Total Extent	**Ac.0.12 Cents**
20 .	1.Chengini Rajini 2.Chengini Kavitha 3.Chengini Nivetha Represented by their Father.	1.	284	280-1A	Dry Land	Ac.0.17 cents
					Total Extent	**Ac.0.17 Cents**
21 .	2.Bhusi Babu residing at Venkatadri palem, Village	1.	280	273-1A1	Wet Land	Ac.0.100 1/2 cents
		2.	280	273-23B	Wet Land	Ac.0.08 1/2 cents
					Total Extent	**Ac.1.09 Cents**
22 .	1.Dimmandi Dorai 2.Dimmandi Kumar 3.Dimmandi Mari All are residing at Venkatadripalem Village	1.	274	218-27	Wet Land	Ac.0.10 cents
		2.	274	215-9	Wet Land	Ac.0.11 cents
					Total Extent	**Ac.0.21 Cents**
23 .	1.Smt.Medipalem Sarojanamma 2.sri.Medipalem Venkatesan Alias Medipalem Venkatesh	1.	432	220-4	Wet Land	Ac.0.25 cents
					Total Extent	**Ac.0.25 Cents**
	3.sri.Medipalem Saravanan Alias Medipalayam Saravanan all are residing at Venkatadripalem Village 4.Medipalem Sarojanamma@Saroja 5. Medipalem Saravanan all residing at Venkatadripalem Village 6.Medipalem Venkatesan	1.	03	270-14	Wet Land	Ac.0.08 cents
		2.	03	270-15	Wet Land	Ac.0.07 cents
		3.	03	270/17	Wet Land	Ac.0.08 cents
		4.	03	271-15	Wet Land	Ac.0.12 cents
		5.	03	220-7	Wet Land	Ac.0.14 cents
					Total Extent	**Ac.0.49ents**
24 .	1.Chengini Arumugam 2.Chengini Balu all are residing at Venkatadripalem Village	1.	396	223-17	Dry Land	Ac.0.35 cents
					Total Extent	**Ac.0.35 Cents**
25 .	1.Chengini Swamy Reddy all are residing at Venkatadripalem Village 4.Dammandi Mallika R/o Venkatadripalem Village	1.	284	265-25D	Dry Land	Ac.0.15 cents
		2.	284	280-1A	Dry Land	Ac.0.37 cents
					Total Extent	**Ac.0.52 Cents**
	5.R.Latha R/o Pudukuppam Village, Dasukuppam Post, Sathyavedu Mandal, Chittoor District.	1.	434	215-2	Dry Land	Ac.0.19 cents
		2.	434	217-1	Dry Land	Ac.0.22 cents
		3.	434	217-2	Dry Land	Ac.0.14 cents
		4.	434	217-3	Dry Land	Ac.0.15 cents
					Total Extent	**Ac.0.70 Cents**
	6.Chengini Raja Velu R/o Venkatadripalem (Vi) 7.Divya R/o Maliam Kuppam (Vi), Arani Post, Ponneri Taluk, Tiruvallur District, Taminadu State. 8.Chengini Sriramulu R/o. Venkatadripalem (Vi)	1.	300309	275-17	Dry Land	Ac.1.15 cents
					Total Extent	**Ac.1.15 Cents**
	9. Arasu R/o. Thorapallem Village, Elavur Post, Gummidipundi Taluk, Tiruvallur District, Tamilnadu State. 10. Megala R/o. Malliiakuppam Village, Arani Post, Ponneri Taluk, Tiruvallur District, Taminadu State. 11. Nandini residing at Puduvelluru Village, Sriperumbedur Taluk, Kanehipurm District. Tamilnadu State.	1.	526	272-15	Dry Land	Ac.0.16 cents
		2.	526	264-14A	Dry Land	Ac.0.20 cents
		3.	526	264-15	Dry Land	Ac.0.21 cents
		4.	526	219-9	Dry Land	Ac.0.92 cents
		5.	526	221-2	Dry Land	Ac.0.15 cents
		6.	526	272-11	Dry Land	Ac.0.14 cents
		7.	526	272-7	Dry Land	Ac.0.18 cents
		8.	526	272-5	Dry Land	Ac.0.07 cents
		9.	526	272-4	Dry Land	Ac.0.45 cents
		10.	526	269-5	Dry Land	Ac.0.17 cents
		11.	526	269-6	Dry Land	Ac.0.06 cents
		12.	526	221-5	Dry Land	Ac.0.08 cents
		13.	526	221-22	Dry Land	Ac.0.10 cents
		14.	526	221-21	Dry Land	Ac.0.25 cents
		15.	526	274-3	Dry Land	Ac.0.15 cents
		16.	526	272-16	Dry Land	Ac.0.18 cents
		17.	526	272-19	Dry Land	Ac.0.10 cents
		18.	526	272-21	Dry Land	Ac.0.08 cents
		19.	526	272-9	Dry Land	Ac.0.09 cents
					Total Extent	**Ac.4.06 1/2 Cents**
	12. Chengini Kullan alias Kullappa Reddy 13. T.S.Rasu 14.K.Valli 12,13&14 are residing Venkatadripalem (Vi)	1.	3011069	280-3A	Dry Land	Ac.0.25 cents
		2.	301169	264-27	Dry Land	Ac.0.65 cents
					Total Extent	**Ac.0.90 Cents**
	15.Dimmndi Thulukanam 16. Dimmnidi Kumar 17.Dimmandi Saravanan 15,16&17 all are residing at Venkatadripalem Village 18.Mudipili V.Santhi 19.Mudipili V.Venkatesan 20.Mudipili V.Govindan 21.Mudipili V.Tirumalai 18,19,20&21 all are residing at Venkatadripalem Village.	1.	465	218-11	Dry Land	Ac.0.11 cents
		2.	465	218-17	Dry Land	Ac.0.10 cents
		3.	465	218-18	Dry Land	Ac.0.12 cents
		4.	465	219-5	Dry Land	Ac.0.10 cents
					Total Extent	**Ac.0.43 Cents**
26 .	1.Rajapalem Vasu 2.Rajapaem Marimuthu both are residing at Venkatadripalem (Vi)	1.	381	286-4	Dry Land	Ac.0.12 cents
		2.	381	286-8C1	Dry Land	Ac.0.26 cents
		3.	381	286-8C2	Dry Land	Ac.0.02 cents
		4.	381	287-2C	Dry Land	Ac.0.32 cents
					Total Extent	**Ac.0.72 Cents**
27 .	Sri Mallukuppam Vijayan @Mallimkuppam Vijayan R/o Venkatadripalem (Vi)	1.	346	212-8	Dry Land	Ac.0.12 cents
					Total Extent	**Ac.0.12 Cents**
28 .	1.Rajapalem Munuswamy alias Dorai R/o Venkatadripalem (Vi) 2.Rajapalem Venkatesan R/o Venkatadripalem (Vi)	1.	170	286-1A	Dry Land	Ac.0.50 cents
		2.	206	270-9	Dry Land	Ac.0.10 cents
		3.	206	270/16	Dry Land	Ac.0.16 cents
		4.	206	270/13	Dry Land	Ac.0.08 cents
					Total Extent	**Ac.0.84 Cents**
29 .	Utchuru Kamasalamma Alias Smt. Kamsala, Old Gummidipudi Taluk, Tiruvallur District,	1.	380	275-13	Wet Land	Ac.0.11cents
		2.	389	275-14	Wet Land	Ac.0.13cents
		3.	389	276-11	Wet Land	Ac.0.07cents
		4.	369	276-14	Dry Land	Ac.0.67cents
					Total Extent	**Ac.0.98 Cents**
30 .	1.Velapakam Elumalan 2.Velpakam Jayabalan 3.U.Ankamma R/o. Venkatadripalem (Vi), Ramapuram Post, Tada Mandal.	1.	272	216-6	Wet Land	Ac.0.10 cents
		2.	272	216-7	Wet Land	Ac.0.08 cents
		3.	272	216-8	Wet Land	Ac.0.13 cents
		4.	272	220-6	Dry Land	Ac.0.14 cents
		5.	272	220-9	Wet Land	Ac.0.21 cents
		6.	272	220-11	Wet Land	Ac.0.04 cents
		7.	272	220-20	Wet Land	Ac.0.18 cents
		8.	272	221-5	Dry Land	Ac.0.31 cents
		9.	272	221-10	Wet Land	Ac.0.15 cents
		10.	272	221-12	Wet Land	Ac.0.12 cents
		11.	272	221-14	Wet Land	Ac.0.20 cents
		12.	272	223-4	Wet Land	Ac.0.10 cents
					Total Extent	**Ac.1.76 Cents**
31 .	1.Kollathu Indrani@ Indiramma 2.Kollathu Kuppuswamy 3.Kollathu Tirumalai 4.Kollathu Venkatesan 5.Kollathu Selvam 6.Kollathu Devi All are residing at Pannamgadu Village	1.	06	6-3	Wet Land	Ac.0.33 cents
					Total Extent	**Ac.0.33 Cents**
32 .	1.Chengini Mari Reddy 2.Chengini Ganapathi 3.Chengini Ganga 4.Allitha All are residing at R/o Venkatadripalem (Vi)	1.	433	219-13	Wet Land	Ac.0.15 cents
		2.	433	219-15A	Wet Land	Ac.0.061/2 cents
		3.	433	267/10	Dry Land	Ac.0.26 cents
		4.	433	271/10B	Wet Land	Ac.0.081/2 cents
		5.	433	272/20A	Wet Land	Ac.0.081/2 cents
					Total Extent	**Ac.064 1/2 Cents**
33 .	1.Midipili Vinayagam 2.Midipili Brindha Both are residing at Venkatadripalem (Vi)	1.	217	216-9	Dry Land	Ac.0.23 cents
		2.	217	216-1	Dry Land	Ac.0.15 cents
					Total Extent	**Ac.0.38 Cents**
34 .	1.Rajapalem V Nagamma 2.Rajapalem V Haresh 3.Rajapalem V Harini 2&3 are the legal hairs. All are residing at Venkatadripalem (Vi)	1.	5	271-1	Dry Land	Ac.0.06 cents
		2.	5	270-18	Dry Land	Ac.0.06 cents
		3.	5	220-22	Dry Land	Ac.0.06 cents
		4.	5	220-19	Dry Land	Ac.0.22 cents
		5.	5	220-16	Dry Land	Ac.0.12 cents
		6.	5	218-5	Dry Land	Ac.0.09 cents
					Total Extent	**Ac.0.71 Cents**
35 .	1.Rajapalem Sambandham residing at Venkatadripalem (Vi) 2.Smt. Kumari residing at Perumal Koil Street, Amur Village, Ponneri Taluk. 3.S.Vanitha residing at Venkatadri palem Village.	1.	8	287-7	Dry Land	Ac.0.22 cents
		2.	8	287-5	Dry Land	Ac.0.10 cents
		3.	8	287-3B	Dry Land	Ac.0.40 cents
		4.	8	219-1	Dry Land	Ac.0.18 cents
					Total Extent	**Ac.0.90 Cents**
35 .	1.Dimmandi Kista Reddy @Krishna Reddy 2.Dimmandi VijiKumar@ Vijaya Kumar Both are residing at Venkatadripalem Village	1.	55	218-8	Wet Land	Ac.0.05 cents
		2.	03	218-6	Wet Land	Ac.0.06cents
					Total Extent	**Ac.0.11 Cents**
36 .	1.Rajapalem Eswaran 2.Rajapalem Babu 3.Rajapalem Gandhi 1,2&3 are residing at Venkatadripalem (Vi), 4. Malar Ganapathi residing at Thervazhi Post, Vazhuthelambedu, Terali, Tiruvallur District, Tamilnadu State	1.	54	287-8	Wet Land	Ac.0.12 cents
		2.	03	287-7	Wet Land	Ac.0.05 cents
		3.	03	286-9	Wet Land	Ac.0.11 cents
					Total Extent	**Ac.0.28 Cents**
37 .	1.Dimmandi Kuppu Reddy 2.Dimmandi Panchaksharam 3.Dimmandi Venkatesan 2&3 are the legal Hairs of Kuppu Reddy	1.	931	261-10B	Dry Land	Ac.0.10 cents
					Total Extent	**Ac.0.10 Cents**
	4.Dimmandi Umavathi all are residing at Venkatadripalem Village 5.Dimmandi Umavathi 6.Dimmandi Srinu Both are residing at Venkatadripalem (Vi)	1.	463	261-8B	Dry Land	Ac.0.11 cents
					Total Extent	**Ac.0.11 Cents**
38 .	1.Kollathu Kuppuswamy 2.Kollathu Indrani 3.Kollathu Tirmula 4.Kolluthu Venkatesan 5.K.Selvam, GNT Road East, Gummidipudi Taluk. 6.Kollathu Devi, 1-4&6 are residing at Pannamgudu (Vi)	1.	121	13-3	Dry Land	Ac.0.94 cents
		2.	121	13-7	Dry Land	Ac.0.13 cents
		3.	121	6-2F	Dry Land	Ac.0.33 cents
					Total Extent	**Ac.1.40 Cents**
39 .	1.Rajapalem Armugam 2.Udaya 3.Priya 3.Mageswari All are residing at Venkatadripalem (Vi)	1.	382	286-2	Dry Land	Ac.0.24 cents
		2.	382	286-5-2	Dry Land	Ac.0.12 cents
		3.	382	286-8-2	Dry Land	Ac.0.11 1/2 cents
		4.	382	286-2-2	Dry Land	Ac.0.21 1/2 cents
					Total Extent	**Ac.0.69 Cents**
40 .	1.Rajapalem Sambandam 2.Smt. M. Kumari 3.Kum. Rajapalem Vinodini 4.Sri Rajapalem Sathiah 5.Kum. Rajapalem Vinitha All residing at Venkatadiri palem Village	1.	336	286/2A	Dry Land	Ac.0.13 cents
		2.	336	286/5A	Dry Land	Ac.0.10 cents
		3.	336	287/2D	Dry Land	Ac.0.17 cents
					Total Extent	**Ac.0.40 Cents**
41 .	1.Bhusi Vadivelu R/o. Venkatadripalem (Vi) 2.D.Achutha Rallapadi, Tiruvalluru (Dt) Taminadu State.	1.	258	273-1	Dry Land	Ac.0.48 1/2 cents
		2.	258	215-5A	Dry Land	Ac.0.05 1/2 cents
		3.	258	215-23A	Dry Land	Ac.0.08 1/2 cents
					Total Extent	**Ac.0.62 1/2 Cents**
	3.Bhusi Hari Krishna R/o. Venkatadripalem (Vi) 4.S.Anitha, Reddypalem Post, Gummidipooni Taluk, Tiruvallur District, Tamilnadu State. 5.Bhusi Vadivelu 6.Bhusi Hari Krishna R/o. Venkatadripalem (Vi).	1.	258	215-5B	Dry Land	Ac.0.05 1/2 cents
					Total Extent	**Ac.0.05 1/2 Cents**
42 .	1.Donthi Gopal 2.Jayalakshmi 3.G.V.Asanth Kumar	1.	184	61-7	Dry Land	Ac.0.53 cents
		2.	184	62-10	Dry Land	Ac.0.08 cents
					Total Extent	**Ac.0.61 Cents**
43 .	1.Sri Rajapalem Masilamani All residing at Venkatadri palem Village.	1.	50	286-3C	Dry Land	Ac.0.35 cents
		2.	50	287-3	Dry Land	Ac.0.28 cents
					Total Extent	**Ac.0.63 Cents**
44 .	1.Rajapalem Sowbhagayam 2.Rajapalem Sambanadham 3.Rajapalem Vasu 4.Rajapalem Sambasivam 5.Rajapalem Arumugan 6.Rajapalem Elumalai 7. Rajapalem Masilamani All residing at R/o. Venkatadripalem Village.	1.	383	286/5-1	Dry Land	Ac.0.24cents
		2.	383	286/8-1	Dry Land	Ac.0.04 1/2 cents
		3.	383	287/2-1	Dry Land	Ac.0.27 1/2 cents
					Total Extent	**Ac.0.56 Cents**
45 .	1.Mudipilli M.Veera Raghavan 2.M.Pavithra 3.M.V.Priyanka 4.M.Roja All are residing at R/o. Venkatadripalem Village.	1.	02	272-1	Wet Land	Ac.0.11 cents
		2.	02	271-20	Wet Land	Ac.0.10 cents
		3.	02	222-3	Wet Land	Ac.0.20 cents
		4.	02	221-9	Wet Land	Ac.0.11 cents
		5.	02	220-8	Wet Land	Ac.0.19 cents
		6.	02	220-23	Wet Land	Ac.0.07 cents
		7.	02	220-17	Wet Land	Ac.0.09 cents
		8.	02	286-7	Wet Land	Ac.0.39 cents
		9.	02	220-14	Wet Land	Ac.0.15 cents
					Total Extent	**Ac.1.41 Cents**
46 .	1.Chegini Selvarani R/o.Venkatadripalem (Vi)	1.	557	215-28	Wet Land	Ac.0.07 1/2 cents
		2.	346	217-10	Wet Land	Ac.0.08 cents
		3.	557	218-22	Wet Land	Ac.0.13 cents
		4.	557	218-23	Wet Land	Ac.0.07 cents
		5.	557	218-24	Wet Land	Ac.0.08 cents
					Total Extent	**Ac.0.43 1/2 Cents**
47 .	1.Bhusi MAlar R/o.Venkatadripalem (Vi) 2.D.Hari Shanti Perumal Street, Arikkambattu, Tiruvallur District, Taminadu State. 3.D.Saranya Perumai Street, Gummidipoodi Taluk, Tiruvallur District, Tamilnadu State.	1.	83	221-4	Wet Land	Ac.0.13 cents
		2.	83	270-3	Wet Land	Ac.0.33 cents
		3.	83	270-4	Wet Land	Ac.0.13 cents
					Total Extent	**Ac.0.59 Cents**
48 .	1.R.Venila 2.R.Ravi 3.R.Silambarsan 4.R.Nalini All are R/o. Venkatadri palem Village	1.	143	270-9	Wet Land	Ac.0.26 cents
					Total Extent	**Ac.0.26 Cents**
49 .	1.Bodilingalapadu Umapathy 2.Bodilingala Vijai 2.Bodilingala Sanshiya All are residing at Karuru maitta Village.	1.	71	287-2	Dry Land	Ac.0.72 cents
		2.	71	287-3	Dry Land	Ac.0.35 cents
					Total Extent	**Ac.1.07 Cents**
50 .	Sri Busi Kasi Reddy Sri Busi Kubendran Smt. Sudha All are residing at R/o.Venkatadripalem (Vi)	1.	214	273-1 (old) 273-1A2	Dry Land	Ac.0.82 cents
		2.	214	264-22	Dry Land	Ac.0.22 cents
		3.	214	215-22	Dry Land	Ac.0.17 cents
					Total Extent	**Ac.1.21 Cents**
51 .	Chengini Palani R/o. Venkatadripalem (Vi)	1.	314	272-14	Wet Land	Ac.0.56 cents
		2.	314	221-1	Wet Land	Ac.0.16 cents
		3.	314	272-3	Wet Land	Ac.0.66 cents
					Total Extent	**Ac.1.38 Cents**
52 .	Chengini Jayavelu R/o. Venkatadripalem (Vi)	1.	365	264-24	Wet Land	Ac.0.35 cents
		2.	365	269-3	Wet Land	Ac.0.20cents
					Total Extent	**Ac.0.55 Cents**
53 .	1.Rajapalem Subramni 2. Terapalem Santhi 3.D.Dharani 1,2,3 are R/o. Venkatadripalem (Vi) 4.K.Tamil Selvi Periya Obulapuram Village and Post, Gummidipooni Taluk, Tiravallur District, Tamilnadu State.	1.	372	269-2	Wet Land	Ac.0.19 cents
					Total Extent	**Ac.0.19 Cents**
54 .	1.Chengini Ramesh 2. Chengini Yamini 3. Chengini Vishal all are residing at Venkatadripalem Village.	1.	282	262-24A	Dry Land	Ac.0.17 1/2 cents
		2.	282	280-1	Dry Land	Ac.0.20 cents
		3.	282	280-2B	Dry Land	Ac.0.30 cents
					Total Extent	**Ac.0.671/2 Cents**

M.Sudarsan Rao, B.A., BL.,
Advocate, Sullurpet

యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నాయుడుపేటరూరల్ : యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ శాఖ ప్రాంతీయ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. యూటీఎఫ్ జెండా ఆవిష్కరించిన అనంతరం ఆ శాఖ జిల్లా కార్యదర్శి రామమూర్తి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అనేక సమస్యలను పరిష్కరించిన పెద్ద సంఘంగా రాష్ట్రంలో ఎదిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, ప్రసాద్, నాయుడుపేట, పెళ్లకూరు శాఖల నాయకులు సాయిమోహన్‌రెడ్డి, చిరంజీవి, శశిధర్, సుబ్బారావు, శివప్రసాద్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ఖర్చు తగ్గించి దిగుబడులు పెంచుతున్న

చంద్రన్న క్షేత్రాలు

● రాష్ట్ర వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు రవికుమార్

సూళ్లూరుపేట : రాష్ట్రంలో చంద్రన్న క్షేత్రాలలో సాగుచేస్తున్న పంటలకు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతున్నాయని రాష్ట్ర వ్యవసాయశాఖ అదనపు సంచాలకులు జె రవికుమార్ తెలిపారు. సూళ్లూరుపేట ఏడీఏ కార్యాలయాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. చంద్రన్న క్షేత్రాలలో సాగుచేస్తున్న విధానాలను రైతులకు తెలిపి రైతుల సాగుపద్ధతుల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. మట్టి నమూనాల పరీక్షల ఫలితాలను అనుసరించి ఎరువుల మోతాదును రైతులకు సూచించాలని చెప్పారు. రాష్ట్రంలో పంటదిగుబడులు భారీగా పెరిగేలా వ్యవసాయాధికారులు రైతులచే సాగు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రాజ్‌కుమార్, ఏవోలు కాంచన, అనురాధ, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

నాయుడుపేటరూరల్ : సాగులో లోపాలను గుర్తించి రైతులకు మెలకువలు తెలియజేయాలని వ్యవసాయశాఖ అదనపు సంచాలకుడు రవికుమార్ ఆ శాఖ సిబ్బందితో అన్నారు. నాయుడుపేట వ్యవసాయశాఖ కార్యాలయంలో గురువారం జరిగిన వ్యవసాయశాఖ సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రన్న రైతు క్షేత్రాల నిర్వహణపై వ్యవసాయశాఖ సిబ్బందికి సమీక్ష నిర్వహించారు. సాగులోని లోపాలను గుర్తించి వాటిని సవరించుటకు వంద శాతం రాయితీపై ఎరువులు, పురుగుమందులు, జీవన ఎరువులు అందించి సాగులో మెలకువలను తెలియజేస్తూ ప్రతి వారం గ్రామాలలో సదస్సు నిర్వహించాలని ఆయన తెలిపారు. చంద్రన్న రైతు క్షేత్రంలో పెరిగిన దిగుబడులను పంటకోత ప్రయోగాల ద్వారా చూపించి సాగు ఖర్చు తగ్గిన వివరాలను క్షేత్ర దినోత్సవం సందర్భంగా రైతులందర్నీ సమావేశ పరచి సాధారణంగా పండించిన పంటకు చంద్రన్న రైతు క్షేత్రాల నుంచి వచ్చిన దిగుబడులకు వ్యత్యాసాన్ని వారికి తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీడీఏ శివనారాయణ, ఏడీఏ నర్సోజీరావు, ఐదు మండలాల ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలు, పాల్గొన్నారు.



నాయుడుపేట రూరల్: మాట్లాడుతున్న రవికుమార్

దుకాణం పైకప్పు పగులగొట్టి చోరీ

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట రైల్వేస్టేషన్ సమీపంలోని టైర్ల దుకాణంపై కప్పులను పగులగొట్టి చోరీ చేసినట్లు దుకాణ యజమాని ఫిరోజ్‌ఉద్దీన్ గురువారం ఉదయం గుర్తించారు. ఆమేర స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుని కథనం మేర దుకాణం పైకప్పు రేకులు కావడంతో రేకులను ఓ వైపు పగలగొట్టి దుకాణంలో ప్రవేశించి చోరీ చేసినట్లు పేర్కొన్నాడు, దుకాణంలోని నగదు 20వేలు, సీసీ కెమెరా, టైర్లు అపహరించినట్లు ఫిర్యాదులో తెలిపాడు.

సెల్‌ఫోన్ దుకాణంలో..

తడ : నడిచివెళ్తున్న వ్యక్తి చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు లాక్కొని పారిపోయారు. వివరాలు ఇలా ఉన్నాయి. సూళ్లూరుపేటకు చెందిన దినేష్ కుమార్‌రెడ్డి బుధవారం తిరుపతికి సొంతపనిపై వెళ్లాడు. తిరిగి అర్ధరాత్రి సమయంలో సూళ్లూరుపేటకు వస్తూ మార్గ మధ్యలో తడలో బస్సు దిగాడు. సూళ్లూరుపేటకు వెళ్లే బస్సు ఎక్కేందుకు నడిచి వెళ్తూ ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. ఇంతలో బైక్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆ సెల్‌ఫోన్‌ను లాక్కొని పరారయ్యారు. దీంతో ఖంగుతిన్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

లారీ టైర్లు మాయం



టైర్లు తీసివేసిన లారీ ఇదే

ఓజిలి: ఓజిలి మండలం రాచపాళెంకు సమీపంలో నాయుడుపేటకు చెందిన లారీ టైర్లు చోరీకి గురైన సంఘటన గురువారం జరిగింది. నాయుడుపేటకు చెందిన సుధాకర్‌నాయుడు లారీ నాయుడుపేటలో బుధవారం రాత్రి చోరీకి గురైంది. చోరీ చేసిన లారీని గుర్తుతెలియని వ్యక్తులు ఓజిలి మండలం రాచపాళెం రోడ్డు వద్దకు తీసుకెళ్లి టైర్లు చోరీ చేసి తీసుకెళ్లారు. మొత్తం టైర్లు, బ్యాటరీ, జాకీ, టేపు రికార్డు వంటి వస్తువులు తరలించుకెళ్లారు. వీటి విలువ 1.80 లక్షలు ఉంటుందని బాధితులు లబోదిబోమన్నారు. కాగా ఈ సంఘటనపై ఓజిలి పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు అందలేదు. గతంలో ఇలాంటి సంఘటనలే 10 వరకు నమోదు కాగా వీటిపై ఎలాంటి పురోగతి లేకపోవడంతో పాటు సకాలంలో లారీలు కూడా అప్పగించని కారణంగానే ఫిర్యాదులు చేయలేదని బాధితులు అన్నారు.

కోడిపందెం స్థావరంపై పోలీసుల దాడి

సూళ్లూరుపేట : మండల పరిధిలోని మంగళంపాడు చెరువు వద్ద కోడిపందెల స్థావరంపై గురువారం సాయంత్రం ఎస్సై ఇంద్రసేనారెడ్డి సిబ్బందితో దాడి చేశారు. 6 మంది పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద 6వేల రూపాయల పందెం సొమ్మును స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేశారు.

కొనసాగుతున్న విద్యార్థి సంఘాల ఆటల పోటీలు



విజేతలైన విద్యార్థులకు ట్రోఫీ అందజేస్తున్న నిర్వాహకులు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలో బుధవారం నుంచి విద్యార్థి సంఘాలు, ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ నిర్వహిస్తున్న ఆటలపోటీలలో రెండో రోజు గురువారం సూళ్లూరుపేట గురుకులం, షార్ జడ్పీ విద్యార్థుల హవా చూపారు. గురుకుల పాఠశాల విద్యార్థినులు కబడ్డీ, వాలీబాల్ పోటీలలో విజేతలుగా నిలిచారు. అలాగే 100 మీటర్ల పరుగు పందెంలోనూ ఒకటి, రెండుస్థానాలను సైతం ఈ గురుకులం విద్యార్థులే కైవసం చేసుకున్నారు. దీంతో ఈ విద్యార్థినులను గురుకుల ప్రిన్సిపాల్ పెంచలలక్ష్మీ అభినందించారు. అలాగే షార్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించారు. 100 మీటర్ల పరుగుపందెంలో సైతం మొదటి రెండు స్థానాలు కైవసం చేసుకున్నారు. షాట్‌పుట్‌లోనూ విజేతలుగా నిలిచారు. వీరిని పీఈటీలు హరికృష్ణ, భాస్కర్ అభినందించారు.

ఎరువుల లక్కీడీప్ విజేతకు మోటారు సైకిల్



మోటారు సైకిల్ పత్రాలను అందజేస్తున్న రాజారెడ్డి, తదితరులు

నాయుడుపేట : అన్నమేడు సొసైటీ పరిధిలో ఎరువుల అమ్మకాలు సాగించిన గ్రోమోర్ సంస్థ ప్రతినిధులు లక్కీడీప్ ద్వారా విజేతను ప్రకటించారు. మండలంలోని నరసారెడ్డికండ్రిగ గ్రామానికి చెందిన కామిరెడ్డి రమేష్‌బాబురెడ్డి అనే రైతు మోటారు సైకిల్ గెలుపొందినట్లు ప్రకటించారు. ఈ రైతులకు గురువారం టీడీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి చేతుల మీదుగా ఆయనకు మోటారు సైకిల్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏరియా మేనేజర్ సంతోష్, మోహన్‌విష్ణు, రైతులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు : ఎంపీడీవో

నాయుడుపేటరూరల్ : మండలంలోని గొట్టిప్రోలు గ్రామంలో ప్రధానమంత్రి అవాస్ యోజన కింద ఇళ్ల లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన గ్రామసభను గురువారం నిర్వహించారు. గొట్టిప్రోలు సర్పంచ్ పల్లమాల రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో పల్స్ సర్వే ఆధారంగా గ్రామంలో పక్కాఇల్లు లేని లబ్ధిదారుల వివరాలు సేకరించి వాటిని మంజూరు చేయాలని తీర్మానించారు. పక్కాగృహాల కోసం అధికసంఖ్యలో అర్జీలు ఇచ్చారు. వీటి అన్నింటిని పరిశీలించి అర్హులైన నిరుపేదలకు, పక్కాగృహాలు లేనివారికి మంజూరు చేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పరసా వెంటకరమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎంపీడీవో శివయ్య

ప్రతి నీటిబొట్టును జాగ్రత్త చేయాలి

నాయుడుపేట : ప్రతి నీటి బొట్టును వృథా చేయకుండా ఇంకుడుగుంతల ద్వారా జాగ్రత్త చేసుకుంటే భవిష్యత్తులో జలసమస్యలు ఉత్పన్నం కావని కమిషనర్ ఆవినేని ప్రసాద్ అన్నారు. నాయుడుపేట రాజగోపాలపురంలో గురువారం డీఈ కోటేశ్వరరావు, కౌన్సిలర్ శేషం మునిగోపీలతో కలసి ఇంకుడుగుంతలను పరిశీలించారు. పట్టణంలో 600 ఇంకుడుగుంతల లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఇప్పటికే బహిరంగ ప్రదేశాలలో 23, గృహాల నడుమ దాదాపు 60 పూర్తి చేశామని, మిగిలినవి త్వరలో పూర్తి చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఇంకుడుగుంటలపై అవగాహన ఏర్పరుచుకొని ఇంకుడుగుంటలను ఏర్పాటు చేయాలన్నారు.

316 డబుల్ ఎంట్రీ గ్యాస్ కనెక్షన్ల గుర్తింపు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మండలంలో డబుల్ ఎంట్రీపై 316 మంది గ్యాస్ కనెక్షన్లు పొందినట్లు అధికారులు గుర్తించారు. రెండు నెలల క్రితం కేంద్ర ప్రభుత్వ ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ లేనివారికి కొత్త కనెక్షన్లు మంజూరయ్యాయి. అలా మండలంలో 3వేల మందికి గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. అయితే సివిల్ సప్లయ్ జిల్లా అధికారుల వెరిఫికేషన్‌లో ఈ మండలంలో 316 మంది గతంలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నా లేవంటూ తిరిగి పొందినట్లు గుర్తించారు. దీంతో వారి జాబితాను మండల అధికారులకు పంపి పరిశీలింపచేస్తున్నారు. వీఆర్వోలు, రేషన్‌షాపు డీలర్ల సహకారంతో తనిఖీలు చేస్తున్నారు. ఇప్పటికి 110 మందిని తనిఖీ చేయగా వీరికి డబుల్ ఎంట్రీ కనెక్షన్లు ఉన్నట్లు రుజువు అయిందని తెలిసింది. మిగిలిన వారి గ్యాస్ కనెక్షన్లను తనిఖీ చేస్తున్నారు. కాగా.. ఇలా గ్యాస్ కనెక్షన్ ఉన్నా లేదంటూ మరో గ్యాస్ కనెక్షన్ పొందినవారికి రెండు గ్యాస్ కనెక్షన్లు రద్దు చేయనున్నారు. అలాగే ప్రభుత్వ పథకాలసైతం వీరికి వర్తించకుండా చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం.

వర్షం...హర్షం

ఎప్పుడెప్పుడు జల్లులు పడతాయోనని ఎదురుచూసిన రైతాంగానికి గురువారం కురిసిన వర్షం ఆనందాన్ని ఇచ్చింది. రుతుపవనాల పలకరింపుతో తొలకరి వర్షం కురియడంతో సర్వత్ర హర్షం వ్యక్తపరుస్తున్నారు. తీవ్ర వర్షాభావంతో చెరువులు, వాగులు, వంకలు, నదులు నీరు లేక వెలవెలబోతున్నాయి. ఈ క్రమంలో గురువారం వర్షం పడడంతో నీటి ఇబ్బందులు కొంత వరకు తీరవచ్చునని ఆశపడుతున్నారు.

- నాయుడుపేట



జలమయమైన దర్గావీధి

బీసీల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న జడ్పీటీసీ ఉప్పల ప్రసాద్‌గౌడ్

కోట : బడుగు, బలహీన వర్గాల అభివృద్దే ధ్యేయంగా సీఎం చంద్రబాబునాయుడుతో పాటు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పనిచేస్తున్నారని జడ్పీటీసీ ప్రసాద్‌గౌడ్ అన్నారు. కోటలో గురువారం నిర్వహించిన బీసీల సంక్షేమ సభలో ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి మొదట పెద్దపీఠ వేసింది స్వర్గీయ ఎన్టీఆర్ అన్నారు. ఆయన తర్వాత చంద్రబాబునాయుడు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు ఊపిరి పోస్తున్నారన్నారు. అందులో భాగంగానే 1984లో అప్పటి సీఎం ఎన్టీ రామారావు కోట బీసీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారన్నారు. గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ కృషితో బీసీ సంక్షేమ మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో ఇక్కడి బీసీ గురుకుల పాఠశాలను ఈ ఏడాది కళాశాలగా మార్చారన్నారు. ఈ సమావేశంలో నాయకులు మధుయాదవ్, తూపిలి రాధకృష్ణారెడ్డి, మద్దాలి సర్వోత్తమరెడ్డి, పురిణి శ్రీనివాసులు, నాగూర్‌యాదవ్, సుభాన్‌యాదవ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం



ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

గూడూరు: విద్యార్థి సంఘాల పిలుపు మేరకు గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. ముందుగానే పలు విద్యాసంస్థల యాజమాన్యాలు మూసివేశారు. తెరచి ఉన్న విద్యాసంస్థలను మూయించివేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సునీల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న విద్యా వ్యతిరేక చర్యల వలన పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితి నెలకొందన్నారు. కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులు ఉన్నత విద్యకు వేరే కళాశాలల్లో చేరేందుకు ముందు చదివిన యాజమాన్యాలు టీసీలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలను తక్షణం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరిముల్లా, పవన్‌కుమార్, శ్రీకాంత్, కోటేశ్వరరావు, లోకేష్ పాల్గొన్నారు.

డిజిటల్ విధానాలపై అవగాహన అవసరం

గూడూరు(రూరల్): గ్రామంలోని ప్రతి ఒక్కరూ డిజిటల్ విధానాలపై అవగాహన పెంచుకోవాలని సర్పంచు బుజ్జా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలోని సచిన్ దత్తత గ్రామమైన పుట్టంరాజుకండ్రిగ గ్రామంలో ప్రధాన మంత్రి గ్రామీణ డిజటల్ సాక్షరత అభియాన్‌లో భాగంగా కామన్ సర్వీస్ సెంటర్ ఆధ్వర్యంలో డిజిటల్ సేవల కేంద్రాన్ని సర్పంచు నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రం ద్వారా ఏటీఎంల నిర్వహణ, ఆన్‌లైన్ సేవలు తదితర డిజిటల్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో శ్రీహరి, దాసరి రాజేష్ పాల్గొన్నారు.



సీఎస్‌సీ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు

ఇలా ఉంటే డెంగ్యూ రాదా ?

- గవండ్లవీధి, వనంతోపు, గణపతినగర్‌లలో అధ్వాన పరిస్థితులు

నివాసాల మధ్య మురుగునీరు







గవండ్లవీధికి సమీపంలో మురుగుకాలువ

సూళ్లూరుపేట : దుర్గంధం వచ్చే మురుగుకాలువలు.. ఖాళీ స్థలాల్లో మురిగేనీటితో అపరిశుభ్రత సూళ్లూరుపేట గవండ్లవీధి, వనంతోపు, గణపతినగర్ ప్రాంతాలను అనారోగ్యాలకు గురిచేస్తోంది. పది రోజుల క్రితం వనంతోపు విద్యార్థికి డెంగ్యూ సోకగా ప్రస్తుతం గవండ్లవీధికి చెందిన మరో విద్యార్థి డెంగ్యూ వ్యాధితో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇలా ఒకే ప్రాంతంలో డెంగ్యూ వ్యాధి సోకుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాలలో సైతం అపరిశుభ్ర వాతావరణం నెలకొని ఉంది. ముఖ్యంగా బాపూజీకాలనీ, ఆత్రేయవీధి, తదితర ప్రాంతాలు మురుగునీరు దుర్గంధంతో విలవిలలాడుతున్నాయి. ఈ ప్రాంతాల ప్రజలకు అనారోగ్యాలు సోకే ప్రమాదం పొంచి ఉంది. మున్సిపల్ అధికారులు తక్షణం అపరిశుభ్ర పరిస్థితులను నివారించి రోగాలు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పాడిపరిశ్రమ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



పుల్లూరులో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డీడీ కోటేశ్వరరావు

పెళ్లకూరు : జిల్లాలో రైతుల సంక్షేమం దృష్టా ప్రభుత్వం పాడిపరిశ్రమను అభివృద్ధి చేసే క్రమంలో ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పథకాన్ని ప్రవేశపెట్టినట్లు పశుసంవర్ధకశాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కోటేశ్వరరావు తెలిపారు. మండల పరిధిలోని పుల్లూరు గ్రామ పంచాయతీలో గురువారం గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధకశాఖల సమన్వయంతో చేపట్టిన ఊరూర పశుగ్రాస క్షేత్రాలు పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ పథకం ద్వారా పశుగ్రాస కొరతను అధిగమించి డ్వాక్రా మహిళల్లో ఆర్థిక పరిపుష్టి సాధించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం నెలకు 10వేల రూపాయల ఆదాయం కలిగి ఉండే విధంగా చేస్తూ తద్వారా పాడిపరిశ్రమను అభివృద్ధికి చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. జిల్లాలో ఈ పథకం కింద 4వేల ఎకరాలలో పశుగ్రాసాన్ని పెంచే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలో ఈ పథకాన్ని మొదటిసారిగా పెళ్లకూరు మండలంలోని పుల్లూరు గ్రామంలో చేపట్టినట్లు తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళ శ్యామలాదేవి పొలంలో అధికారులు పశుగ్రాస విత్తనాలను నాటించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీలు డాక్టర్ ప్రభాకర్‌గుప్తా, డాక్టర్ జయచంద్ర, డాక్టర్ రసూల్, పునబాక పశువైద్యాధికారి లక్ష్మీప్రసాద్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వసుంధరాదేవి, ఏపీఎం పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న ఎంపీ సతీమణి



కన్యకాపరమేశ్వరిని దర్శించుకుంటున్న ఎంపీ సతీమణి లక్ష్మి

సూళ్లూరుపేట : తిరుపతి ఎంపీ వరప్రసాద్ సతీమణి లక్ష్మీ గురువారం సూళ్లూరుపేట చిత్రకూటమిలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శించి అమ్మణ్ణికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సమాజం సభ్యులు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు ఆమెను సన్మానించారు. వర్షం వస్తే ఆలయ ప్రాంతంలో భారీగా నీరు నిలిచి భక్తులకు ఇబ్బంది కలుగుతుందని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను ఎంపీ వరప్రసాద్‌కు తెలిపి పరిష్కరిస్తానని ఆమె హామి ఇచ్చారు. ఈ సందర్భంగా బియ్యపుగింజలపై శ్రీరామనామాలు రాసి రికార్డు సాధించిన ఆర్యవైశ్య మహిళా చలువాది మల్లి విష్ణువందనను ఎంపీ సతీమణి అభినందించి సత్కరించారు.

చెంగాళమ్మను దర్శించుకున్న ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఐజీ



ఐజీ కాంతారావుతో ఆలయ పాలకవర్గ సభ్యులు

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట చెంగాళమ్మ తల్లిని ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ ఐజీ డాక్టర్ కాంతారావు గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనను చైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఈవో ఆళ్ల శ్రీనివాసులురెడ్డి స్వాగతించి దర్శనానంతరం శాలువాతో సత్కరించి అమ్మణ్ణి ప్రసాదాలు అందజేశారు. పాలకవర్గం సభ్యులు ఆకుతోట రమేష్, వేనాటి గోపాల్‌రెడ్డి, పులుగు శ్రీనివాసులురెడ్డిలతోపాటు రామకృష్ణ పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలోకి ఎలా వెళ్లాలబ్బా..?

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట ఎంపీడీవో కార్యాలయం ఇదీ... కార్యాలయంలోకి వెళ్లే మార్గం ఎంత రొచ్చురొచ్చుగా ఉందో చూడండి.. ఇటీవల ఈ కార్యాలయం ముందు ఓ టవర్ నిర్మాణమంటూ భారీ గోతులు తీశారు. ఆ మట్టిని ఈ ఆవరణంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయం ముందు గుట్టలుగా పోశారు. టవర్‌కు పునాది వేసి ఈ మట్టితో టవర్‌గుంతలు పూడ్చారు. ఈ నేపథ్యంలో రెండు రోజులుగా చిరుజల్లులు పడుతుండటంతో ఎంపీడీవో కార్యాలయం ముందు రొచ్చురొచ్చుగా తయారైంది. ఈ కార్యాలయంలోకి వెళ్లాలంటే అడుసుతొక్కాల్సిందే.



ఎంపీడీవో కార్యాలయం ముందు బురద

నేడు బాలాంజనేయస్వామి ఆలయంలో మహాలక్ష్మి మూలమంత్రహోమం

సూళ్లూరుపేట : పట్టణంలోని బాలాంజనేయస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి మూలమంత్ర హోమం నిర్వహిస్తున్నట్లు ప్రధానార్చకులు దివీ లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో మహాలక్ష్మిదేవికి 108 కమలములు, 108 విశేష హోమద్రవ్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నిమ్మ ఊపిరిపోసుకుంది

● ఆదుకున్న ఎత్తిపోతల పథకం ● తెప్పరిల్లిన తోటలు ● రైతుల హర్షం


ఎడమగట్టు కాలువలో చేరుతున్న కండలేరు నీరు


నిమ్మతోటలో పారుతున్న నీరు

పొదలకూరు: ఎడమగట్టు కాలువ ద్వారా ఎత్తిపోతల పథకం నుంచి ట్రయిల్ రన్‌లో భాగంగా విడుదలైన కండలేరు నీరు పొదలకూరు మండలంలో ఎండిపోతున్న నిమ్మచెట్లకు ప్రాణం పోసింది. మెట్ట ప్రాంతమైన పొదలకూరు మండలంలో రైతులకు నిమ్మ పంటనే జీవనాధారం. అయితే ఈ ఏడాది తీవ్ర వర్షాభావం కారణంగా బావులు ఎండిపోగా,, బోర్లు ఒట్టిపోయాయి. ఈ నేపథ్యంలో నిమ్మ చెట్లను కాపాకునేందుకు రైతులు అధిక సంఖ్యలో బోర్లు లోతుచేశారు. ఒక్కో బోరు 300 నుంచి 400 అడుగుల లోతు చేసినా చుక్కనీరు రాలేదు. నిమ్మతోటలు ఎండుముఖం పట్టాయి. రైతుల పరిస్థితిని గమనించిన రాష్ట్ర వ్యవసాయాశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కండలేరు ఎడమగట్టు కాలువ శాశ్వత ఎత్తిపోతల పథకం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేయించారు. రెండు పంప్‌సెట్లు ఏర్పాటు చేయగా ఒక పంప్‌ను అత్యవసరంగా పూర్తిచేసి ఈ నెల 15వ తేదీన అధికారులు ట్రయిల్ రన్ నిర్వహించారు. 16వ తేదీ ఉదయం నుంచి నిరంతరాయంగా మంత్రి ఆదేశాల మేరకు ఎడమగట్టు కాలువకు నీరు పారుతోంది. పొదలకూరు మండలంలోని పులికల్లు, పర్వతాపురం, వెంకటాపురం, ఆర్‌వై పాళెం. మొగళ్ళూరు, కనుపర్తి, నరసింహకండ్రిక, చిట్టేపల్లి, తోడేరు, చాటగొట్ల, పొదలకూరు, కల్యాణపురం, పార్లపల్లి గ్రామాలకు ఎత్తిపోతల నీరు మళ్లించారు. ఆయా గ్రామాల్లోని రైతులు నిమ్మ, మామిడి, సవక, జామాయిల్ తోటలు తడులు ఇచ్చారు. కండలేరు ఎడమగట్టు కాలువ వెంబడి ఉండే ఉపకాలువలు, వాగులు, వంకలు, వరవ కాలువలకు జలకళలాడుతున్నాయి. తీవ్ర వర్షాభావం పరిస్థితుల్లో కండలేరు నీరు విడుదల చేయించి నిమ్మ చెట్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాణం పోసిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిమ్మ ఊపిరి పోసుకుంది



ఎత్తి పోతల పథకం ద్వారా నీరు విడుదల చేయడంతో నిమ్మతోటలు ఊపిరి పోసుకున్నాయి, కాయలు ఎండినా చెట్లు బతికి ఉంటే వచ్చే ఏడాదైనా కాపు వస్తుంది. చెట్లే ఎండిపోతే బతుకు భారమైపోతుంది. సరైన సమయంలో ఎత్తిపోతల పథకం ద్వారా ఇచ్చిన నీరు మళ్లించి తోటలను బతికించుకున్నాం.

\- ఓబుల్‌రెడ్డి

గండం గడిచింది



ఎత్తి పోతల పథకంతో ఈ ఏడాది గండం గడిచింది. నిమ్మపంటను కాపాడుకున్నాం. వివిధ రకాల పండ్ల తోటలతోపాటు పశువులు, జీవాల దాహార్తికి పుష్కలంగా నీరు లభించింది. ఈ పథకాన్ని మరింత విస్తృత పరచి ఏటా తాగు, సాగు నీటి ఎద్దడి లేకుండా మంత్రి సోమిరెడ్డి ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలి.

\- కోడూరు పెంచలభాస్కర్‌రెడ్డి

మండలం సస్యశ్యామలం



ఎత్తిపోతల ఏర్పాటుతో పొదలకూరు మండలం సస్యశ్యామలం కానుంది. ప్రస్తుతం ఈ పథకంలో ఒక పంప్ మాత్రమే పనిచేస్తోంది, రెండో పంపు కూడా ఉపయోగంలోకి వస్తే ఎడమకాలువకు 260 క్యూసెక్కుల నీరు చేరుతుంది. 20,700 ఎకరాల మెట్ట, 33 చెరువులకు సాగునీరు అందుతుంది.

\- మోపూరు శ్రీనివాసులురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్

● ఇంటర్వ్యూ



చోరీలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు

ఎస్ఐ సాంబశివరావు

? : చోరీలు అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలేంటి.

! : ప్రతిరోజు రాత్రిళ్లు గస్తీ పెంచాం. ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు సమీప పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇస్తే ఆ ప్రాంతాల్లో పోలీసులు గస్తీ ఏర్పాటు చేస్తాం. గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానితుల సమాచారాన్ని పోలీసులకు ప్రజలు తెలపాలి.

? : నింబంధనలు పాటించని ఆటోలపై స్పందనేంటి.

! : ఆటోలు నడిపేవారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలి. ఎక్కువ మంది ప్రయాణికులను ఎక్కించి ప్రయాణిస్తే కేసు నమోదు చేస్తాం. రోడ్డుపై అడ్డంగా ఆటోలు నిలిపితే చర్యలు తీసుకుంటాం.

? : ట్రాఫిక్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు.

! : ముత్తుకూరు ప్రధాన రహదారుల్లో వాహనాలు నిలుపకుండా చర్యలు చేపట్టాం. దుకాణాల ముందు వాహనాలు నిలపకుండా నోపార్కింగ్ సూచికలు ఏర్పాటు చేయాలని యజమానులకు తెలిపాం. ప్రతిరోజూ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నాం.

? : ప్రమాదాల నివారణకు తీసుకున్న జాగ్రత్తలు.

! : పోర్టు రహదారిలో ప్రమాదాలు నియంత్రించేందుకు ప్రత్యే చర్యలు చేపట్టాం. లారీలు, భారీ వాహనాల చోదకులకు అవగాహన కల్పిస్తున్నాం. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసు నమోదు చేస్తున్నాం. వాహనాల అతివేగాన్ని నియంత్రిస్తున్నాం.

\- ముత్తుకూరు

పాఠశాలలకు బల్లల వితరణ

మనుబోలు : స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు గురువారం అందరికోసం ట్రస్టు నిర్వాహకులు బల్లలు వితరణ చేశారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల 1985 బ్యాచ్ విద్యార్థులంతా కలిసి ఈ ట్రస్టు ఏర్పాటు చేశారు. జిల్లాలో అభివృద్ధి చెందని పాఠశాలలకు అవసరమయిన సామగ్రిని ట్రస్టు తరఫున అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మనుబోలు ఉన్నత పాఠశాలకు 70 వేల విలువ చేసే 21 బల్లలు ట్రస్టు సభ్యుడు బీ సురేంద్రరెడ్డి ఇచ్చామన్నారు. జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ద్వారా ఈ బల్లలు అందజేశారు. పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉందని ప్రధానోపాధ్యాయుడు ఇన్‌చార్జి ఎంఈవో రమేష్‌కుమార్ విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యుడు కృష్ణ మోహన్, దర్మేంద్ర, గూడూరు రోటరీక్లబ్ సభ్యులు కొణిదల మునిగిరీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే భూరికార్డుల శుద్ధి


ముత్తుకూరులో రికార్డులు పరిశీలిస్తున్న కమలకుమారి

ముత్తుకూరు: భూమికి సంబంధించిన సమస్యల సత్వర పరిష్కారానికి రికార్డుల శుద్ధి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కమలకుమారి పేర్కొన్నారు. ముత్తుకూరు తహసీల్దారు కార్యాలయంలో గురువారం భూరికార్డుల శుద్ధి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ భూ రికార్డులను సరిచేసి, కంప్యూటరీకరించేందుకే ఈ కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. తొలిదశలో అండగల్, ఇతర రికార్డుల్లోని దోషాలు గుర్తించి నివేదిక తయారుచేస్తారన్నారు. అనంతరం లోపాలు సరిచేస్తారన్నారు. ఇందుకు సంబంధించిన పని తీరుతెన్నులను తనిఖీ చేశారు. తహసీల్దారు చెన్నయ్యతో కలసి వీఆర్‌వోలతో సమావేశమయ్యారు. భూరికార్డుల శుద్ధికి సంబంధించి ఇప్పటివరకు చేసిన పనిని అడిగి తెలుసుకున్నారు. భూరికార్డుల శుద్ధి కార్యక్రమాన్ని సక్రమంగా పూర్తి చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని వీఆర్‌వోలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు లీలారాణి, నాగవాసు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు : మండలానికి సంబంధించి గ్రామాలలో పరిష్కారం కాని భూ సమస్యల రికార్డుల పరిశీలనకుగానూ ఈనెల 16లోగా రెవెన్యూ రికార్డులు భూ సమస్యల పరిష్కరణ పూర్తి చేయాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కమలకుమారి ఆదేశాలు జారీ చేశారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో వీఆర్వోలతో కలిసి సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క భూ సమస్య పరిష్కారం, సవరణ తూచా తప్పకుండా పొందుపరచటంతోపాటు రాబోయే తరాలకు అవగాహన ఉండే విధంగా రికార్డులను తయారు చేయాలన్నారు. ఈ రికార్డుల ఆధారంగానే రాబోయే తరంలో ప్రతి ఒక్కరూ ఎటువంటి సమస్య లేకుండా అడంగళ్, పట్టాదారు పాసుపుస్తకాలు పొందే అవకాశం ఉందన్నారు. ఈ నెల 16 తేదీ నుంచి 20లోపు ప్రతి ఒక్కరూ ఆయా రెవెన్యూ పంచాయతీలకు సంబంధించి భూ సమస్యల రికార్డులు తప్పని సరిగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పుల్లయ్య, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయండి

మనుబోలు : పంచాయతీల్లో ఇంటింటా సర్వేను సిబ్బంది వేగవంతం చేయాలని గూడూరు డీఎల్‌పీవో వీరయ్యచౌదరి అన్నారు. మండలంలోని కాగితాలపూరు, లక్ష్మీనరసింహపురం గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించారు. పీఆర్‌ఐఎస్ సర్వే ఎలా చేస్తున్నారు? ఏమైనా సమస్యలున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో మురుగు కాలువల శుభ్రతపై గ్రామస్థులతో మాట్లాడారు. సర్పంచులు పంచాయతీల్లో పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శేఖర్, కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

భార్యపై దాడి కేసులో భర్త అరెస్టు

మనుబోలు : భార్యపై కత్తితో దాడి చేసిన కేసులో నిందితుడు గుండుబోయిన హరికృష్ణను గురువారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ నెల 3వ తేదీన అనుపల్లిపాడు గ్రామంలో గుండుబోయిన హరికృష్ణకు, ఆయన భార్య లావణ్య మధ్య కుటుంబ కలహాలతో వివాదం ఏర్పడింది. హరికృష్ణ కత్తి తీసుకుని లావణ్య తలపై నరికి గాయపరిచాడు. పోలీసులకు ఫిర్యాదు చేసి లావణ్య ఆసుపత్రిలో చేరింది. ఈ కేసులో నిందుతుడు హరికృష్ణను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు పోలీసులు తెలిపారు.

ఐదువేల మందికి ఎమ్మార్ వాక్సిన్

రాపూరు: మండలంలో ఐదువేల మంది పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ వేసినట్లు వేపినాపి వైద్యులు సునీల్‌బాబు, నర్మదాదేవి తెలిపారు. పట్టణంలోని అగర్తకట్ట పాఠశాలలో గురువారం పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. మండలంలో 9 నెలల నుంచి 15 ఏళ్ల లోపు 9,500 మంది పిల్లలు ఉన్నారని, తట్టు, రూబెల్లా రాకుండా ముందుజాగ్రత్తగా ఈ వ్యాక్సిన్ పిల్లలకు వేస్తున్నామన్నారు.

నేడు శుద్ధి జల ప్లాంటు ప్రారంభం

డక్కిలి: మండలంలోని ఆల్తూరుపాడు గ్రామంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు కాసారం చైతన్యరెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేసిన శుద్ధి జల ప్లాంటును శుక్రవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ప్రారంభిస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి తెలిపారు. ఆల్తూరుపాడులో తాగునీటి ఎద్దడిపై చైతన్య రెడ్డి స్పందన అభినందనీయమన్నారు.

అర్హులందరికీ పక్కా ఇళ్లు : ఏవో జోత్స్న

తోటపల్లిగూడూరు : గ్రామాల్లో ఉండే అర్హులందరికీ పక్కా ఇళ్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యంతోనే ప్రభుత్వం పని చేస్తోందని మండల వ్యవసాయ శాఖాధికారి జోత్స్న తెలిపారు. గురువారం మండలంలోని చిన్నచెరుకూరు గ్రామ సభలో ఆమె మాట్లాడారు. గ్రామ సభలో ఇచ్చిన అర్జీలను స్వీకరించడంతోపాటు గతంలో తీసుకున్న అర్జీలు ఆన్‌లైన్‌లో పొందుపరచి అర్హత కలిగిన లబ్ధిదారులకు పక్కా ఇళ్లు మంజూరు చేస్తారన్నారు. 2019 నాటికి ప్రతి ఒక్కరూ పక్కా ఇల్లు కలిగి ఉండాలన్న తలంపుతో ప్రభుత్వ యంత్రాంగం ముందుకు సాగుతోందన్నారు. ఈ సందర్భంగా ఇంతకు ముందు అర్జీలు ఇచ్చిన వారిలో ఇళ్లు మంజూరైన అబ్ధిదారులు పేర్లు చదివారు. ఈ కార్యక్రమంలో చిన్నచెరుకూరు గ్రామ సర్పం చు సన్నపురెడ్డి సురేంద్రరెడ్డి, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగరాజు, గ్రామ కార్యదర్శి రేణుక, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖాధికారి జోత్స్న



రోడ్డు శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

పాలిటెక్నిక్ విద్యార్థుల 'స్వచ్ఛభారత్'

రాపూరు: వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్, పశువుల ఆసుపత్రి, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాలలో చెత్తాచె దారాలు, బూజు, పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

సాగు భూములు బీడు!

● ఎండిన చెరువులు ● అడవిని తలపిస్తున్న పొలాలు ● ఆందోళనలో రైతులు



బీడుగా సాగు భూములు

బాలాయపల్లి: తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువు విలయతాండవం చేస్తోంది. గత ఏడాది అతి తక్కువ వర్షపాతం నమోదు కావడంతో రైతులు నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. సిరులు పండే సాగు భూములు బీడు భూములుగా మారాయి. మండలంలో ఏ చెరువులోనూ చుక్క నీరు లేదు. పంటలు పండాల్సి భూముల్లో పిచ్చి చెట్లు మొలిసి అడవిని తలపిస్తున్నాయి. ఈ ఏడాది రబీ సాగు ఇంకా మొదలు కాలేదు. దీంతో ఈ ఏడాది కూడా సాగులేక కరువు నెల కొనే పరిస్థితి. ప్రభుత్వం గతంలో కరువు మండలాలుగా ప్రకటించి ఇస్తామన్న ఇన్‌పుట్ సబ్సిడీ సైతం అందకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంత రైతులకు చెరువులపై ఆధార పడి ఎక్కువ శాతం పంటలు పండి స్తారు. చినుకు రాలక పోవడంతో నీటి కోసం ఆకాశం వైపు ఎదురు చూస్తున్నారు. కనీసం తెలుగుగంగ నీరు వస్తోం దని ఆశించిన రైతులకు తెలుగుగంగ నీటిని రైతులు వాడుకోకూడదని అధికారులు చెప్పడంతో రైతులు ప్రత్యా మ్నాయం లేక నిరాశగా ఉన్నారు. అదేవిధంగా బోర్లల్లో కూడా నీరు అడుగంటడంతో బోర్ల కింద పంటలు సాగు చేసే రైతులు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. నిమ్మ తోట్లను కాపాడుకునేందుకు ప్రభుత్వం ట్యాంకర్ల ద్వారా నీటిని తరలించేందుకు నగదు పరిహారం ఇస్తామని హామీ ఇచ్చింది. అయితే ఇప్పటి వరకు పరిహారం అందకపోవ డంతో రైతులు నిరాశ్రయులయ్యారు. దీంతో వ్యవసాయం భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంక్‌లో క్రాప్ రుణాలు ఇస్తామని ప్రభుత్వం చెపుతున్నా బ్యాంక్ అధికారులు మాత్రం ఖరాఖండిగా ఇవ్వమని చెబుతున్నారు. దీంతో రైతులు వడ్డీ వ్యాపారస్థులను ఆశ్ర యించాల్సిన పరిస్థితి వస్తోంది. రైతులు వడ్డీకి నగదు అడి గితే రూ.4నుంచి రూ.5 వరకు వడ్డీ అడుగుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇంటి అవసరాల ఖర్చులు పెరగ డంతో పాటు పంటలకు సాగుకు నీరు లేకపోవడంతో రైతులు అవస్థలు అన్నీ ఇన్నీ కావు.



ఎండిన చెరువు

బోర్లు అడుగంటాయి

బోర్ల ద్వారా నిమ్మ చెట్లను ఇప్పటి వరకు కాపాడుకున్నాం. బోర్లల్లో నీరు అడుగంటడంతో వాటిని కాపాడుకునేందుకు అవస్థలు తప్పడం లేదు.

- కోటేశ్వరరావు



భారమైన వడ్డీలు

పంటల సాగు చేసుకునేం దుకు అప్పులు చేయాల్సిన పరి స్థితి నెలకొంది. వడ్డీ వ్యాపార స్థుల దగ్గరకు వెళితే భరించ లేని అధిక వడ్డీలు వేస్తున్నారు.

- బాబురెడ్డి



భక్తిశ్రద్ధలతో వెంకయ్యస్వామి ఆరాధన

సైదాపురం: స్థానిక బీసీ కాలనీలో వెలసియున్న అవ ధూత భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజాలం కరణలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం, రాత్రి పండరి భజన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

టీడీపీ నేతకు ఎమ్మెల్యే రామకృష్ణ పరామర్శ



సురేంద్రను పరామర్శించుస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

సైదాపురం: టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వరిగొండ సురేంద్రను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గురువారం పరా మర్శించారు. సైదాపురంకు చెందిన సురేంద్ర భార్య మమత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన పరామ ర్శించి మమత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీకి మండల మహిళా నాయకురాలు మమత చిన్న వయస్సులోనే మృతి చెందడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గుంటమడుగు కృష్ణంరాజు, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు కొండూరు సుబ్రహ్మణ్యంరాజు, పెంచలకోన ట్రస్టుబోర్డు కమిటీ సభ్యుడు వర్ధబండి హరనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

ఎర్రచందనంపై అవగాహన సదస్సు



అవగాహన కల్పింస్తున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

వెంకటగిరి(టౌన్): మండలంలోని సీసీ కండ్రిగ గ్రామం లోని ఎర్రచందనంపై గురువారం ప్రజలకు అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రచందనం స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ డీఆర్వో శ్రీరామకృష్ణ మాట్లాడుతూ ఐజీపీ(ఇన్‌స్పె క్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) మాగంటి కాంతారావు ఆదేశాల మేరకు ఎస్ఐ జీ. అశోక్‌కుమార్ పర్యవేక్షణలో ఈ అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో మస్తాన్‌రావు, సిబ్బంది సీహెచ్ సుబ్రహ్మణ్యం, పీసీఎస్ శ్రీనివా సరావు, పాపారావు, రమేష్, సర్పంచు శివారెడ్డి పాల్గొన్నారు.

జీవో 279 రద్దు చేయాలి



ధర్నా చేస్తున్న కార్మికులు

వెంకటగిరి(టౌన్): మున్సిపల్ కార్మికుల పొట్టగొట్టే జీవో నెం 279ని రద్దు చేయాలని కోరుతూ సామాజిక హక్కుల వేదిక వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ వడ్డిపల్లి చెంగయ్య అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవులు, అంకయ్య, ప్రసాద్, సుబ్రహ్మణ్యం, ఆదిశేషయ్య, సుబ్బరత్నమ్మ, వెంకటేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కురుగొండ్లకు చేనేతల సన్మానం

వెంకటగిరి(టౌన్): కేంద్ర ప్రభుత్వ నిర్ణయించిన జీఎస్‌టీని చేనేతలకు రద్దు చేయాలని కోరుతూ ఇటీవల కేంద్ర మంత్రికి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ వినతిపత్రం అందజేశారు. దీంతో చేనేతలు గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుడికి కూడా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్, పోలంరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఏపీటీఎఫ్ కాలనీకి చెందిన గంజి లక్ష్మికి రూ.5వేలు చంద్ర బీమా నగదు అందించారు.

లక్ష్మీఆశాజ్యోతి కుటుంబ సభ్యులకు..

పట్టణంలోని ఎన్‌టీఆర్ కాలనీలో బుధవారం దారుణ హత్యకు గురైన గుత్తికొండ లక్ష్మీఆశాజ్యోతి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరామర్శించారు. హత్య ఎలా జరిగిందన్న విషయంపై పోలీసులను అడిగి తెలు సుకున్నారు. నిందితులను త్వరలో పట్టుకోవాలని పోలీసులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, కేవీకే ప్రసాద్ నాయుడు, శ్రీరాం గంగా ధర్, బాల పాల్గొన్నారు



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

నేడు కోదండరాముడి విగ్రహ ప్రతిష్ఠ

రాపూరు: టీటీడీ, హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్టు, సమరసతసేవా ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో చుట్టుపోళెం దళితవాడలో నూత నంగా నిర్మించిన కోదండరామస్వామి ఆలయం ప్రారంభం, నూతన విగ్రహ ప్రతి ష్ఠాపన కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించ నున్నారు. ఆలయ ముందు భాగంలో ప్రత్యేక హోమాలు, పూజలు గురువారం ప్రారంభిం చారు. గురువారం రాత్రి నూతన విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించనున్నారు. ప్రారంభో త్సవం, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను దయానంద స్వామి చేతులమీదుగా జరుగుతోంది. నూతన విగ్రహాలను రాపూరు ఏఎంసీ మాజీ చైర్మన్ చెన్నుబాలకృష్ణారెడ్డి అందజేశారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది.



ప్రతిష్ఠించనున్న విగ్రహాలు

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

వెంకటగిరి(టౌన్): విద్యా సమస్యల పరిష్కారం కోసం పీడీఎస్‌వో, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని అన్ని ప్రైవేటు పాఠ శాలలు స్వచ్ఛందంగా మూసేశారు. ప్రభుత్వ పాఠశాలలు కొన్ని తెరిచి ఉండటంతో విద్యార్థులను బయటికి పంపించారు.

డక్కిలి: రేషనలైజేషన్ పేరుతో ప్రభుత్వ పాఠశాలలు, హాస్ట ళ్లను ఎత్తివేతకు నిరసనగా గురువారం పీడీఎస్‌వో ఆధ్వర్యంలో విద్యార్థులు బంద్ పాటించారు. స్థానిక డీకేఎం కళాశాల విద్యా ర్థులు తరగతులు బహిష్కరించి కళాశాల నుంచి ర్యాలీగా వచ్చి కమ్మపల్లి సెంటరులో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌వో మండల కన్వీనర్ నాగరాజు, సాయిరాం, సునీల్, నవీన్, మోహన్‌కృష్ణ పాల్గొన్నారు.



వెంకటగిరి(టౌన్): నిరసన తెలుపుతున్న విద్యార్థులు



డక్కిలి: రహదారిపై నిరసన తెలుపుతున్న నాయకులు